ఈనాడు శ్రీకాకుళం

బుధవారం 3 జనవరి 2018 | 16 పేజీలు



స్వర్ణకాంతి... అంతా భ్రాంతేనా?!

- బంగారు ఆభరణాల అలంకరణ కలేనా?
- దాతలు, భక్తుల ఆశలు నెరవేరవా?
- సూర్యనారాయణ స్వామి ఆలయ నిర్వహణలో డొల్లతనం
- భద్రత కల్పించలేమని చేతులెత్తేస్తున్న వైనం

న్యూస్‌టుడే, అరసవల్లి

రాష్ట్రంలో ఎన్నో ప్రముఖ దేవాలయాలున్నాయి. వాటన్నింటి సరసన నిలిచే విశిష్టత అరసవల్లి సూర్యనారాయణ స్వామి కోవెలకు ఉంది. దేశంలో పూజలందుకొనే ఏకైక సూర్యనారాయణ స్వామి ఆలయంగా పేరుంది. నిత్యం పలు ప్రాంతాల నుంచి భక్తులు, ప్రముఖులు ఇక్కడికి వస్తుంటారు. ఆరోగ్య ప్రదాతగా కొలుస్తారు. ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ప్రస్తుతం అభివృద్ధి పథంలో 'బృహత్ ప్రణాళిక' అమలు దిశగా అడుగులు పడుతున్నాయి. ఏటా 'రథసప్తమి' అంగరంగ వైభంగా నిర్వహిస్తారు. అంతా బాగానే ఉన్నా...బంగారు ఆభరణాల అలంకరణ విషయంలో మాత్రం తాత్సార ధోరణి కనిపిస్తోంది. ఇదే (మిగతా 15వ పేజీలో)

ప్రశ్నిస్తూ...నిలదీస్తూ

- పింఛన్లు, రేషన్‌కార్డుల వివక్షపై ఆగ్రహం
- పలు చోట్ల బహిష్కరణ
- 'జన్మభూమి'కి దూరంగా 'నిర్వాసిత గ్రామాలు'
- హాజరుకాని విపక్ష ఎమ్మెల్యేలు
- సొంతూరులోనూ పాల్గొనబోనన్న ఎమ్మెల్యే కళావతి
- ఈసారి ప్రత్యేక అధికారుల నిశిత పరిశీలన
- 'జన్మభూమి-మా ఊరు' తొలిరోజు ఇలా

ఈనాడు - శ్రీకాకుళం

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో తొలిరోజు అక్కడక్కడ బహిష్కరణలు, నిలదీతలు చోటుచేసుకున్నాయి. మొత్తంగా ప్రశాంతంగా ముగిసింది. అర్హులైన అందరికీ పింఛన్లు, రేషన్ కార్డుల మంజూరులో వివక్ష చూపుతున్నారంటూ పలు చోట్ల ప్రజలు నిలదీశారు. జిల్లాలో మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లోనే ఈ వివాదాలు అధికంగా చోటు చేసుకోవడం విశేషం. కలెక్టర్ ధనంజయరెడ్డి, ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవిలతో కలిసి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శ్రీకాకుళం గ్రామీణ మండలం భైరిలో లాంఛనంగా జన్మభూమి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మంత్రి కిమిడి కళా వెంకటరావు తన నియోజకవర్గం జరదాం, లోపెంట, లక్ష్మీపురంలలో నిర్వహించిన జన్మభూమి సభల్లో సంయుక్త కలెక్టర్ కేవీఎన్ చక్రధరబాబుతో కలిసి పాలు పంచుకున్నారు. ప్రభుత్వ విప్ కూన రవికుమార్ మునగవలస, లయిదాం సభల్లో పాల్గొన్నారు.

వైకాపా ఎమ్మెల్యేల బహిష్కరణ: పలాస శాసన సభ్యులు శ్యాంసుందర శివాజీ గతంలోనే వేరే ప్రారంభోత్సవ కార్యక్రమాలకు ప్రణాళిక రూపొందించుకోవడంతో తన నియోజకవర్గంలోని జన్మభూమి సభల్లో హాజరుకాలేకపోయినట్లు ఆయన అనుచర వర్గాలు తెలిపాయి. నరసన్నపేట (మిగతా 15వ పేజీలో)




సంతకవిటి: తలతంపరలో స్థానిక సమస్యల పరిష్కార జాప్యంపై ఇరు వర్గాల వాగ్వాదం

'జన్మభూమి-మాఊరు' ప్రత్యేక అధికారులు

నియోజకవర్గాలు	నియమితులైనవారు	హోదా
ఇచ్ఛాపురం, పలాస	కూన సూర్యనారాయణ (ఐఎఫ్ఎస్)	ముఖ్య సంరక్షణ అధికారి అటవీశాఖ, గుంటూరు.
టెక్కలి, పాతపట్నం	ఎం.టి.రాజు	సీఈ, ఉత్తరకోస్తా, విశాఖ
శ్రీకాకుళం, ఆమదాలవలస	విక్రాంత్ పాటిల్ (ఐపీఎస్)	ఓఎస్డి, పార్వతీపురం
ఎచ్చెర్ల, సరసన్నపేట	సూరా బాలకృష్ణ (ఐడీఈఎస్)	ఎం.డి, ఏపీ విత్తనాభివృద్ధిసంస్థ
రాజాం, పాలకొండ	సుబ్బారావు	ఇంజినీరు ఇన్ చీఫ్ (ఐఎన్‌సీ) గిరిజనాభివృద్ధిశాఖ, అమరావతి

ముఖ్యమంత్రి పర్యటనకు ఇచ్ఛాపురం ముస్తాబు



హెలీప్యాడ్‌ను పరిశీలిస్తున్న భద్రతా అధికారులు





అతివలకు ఆర్థిక ఊతం!

ఎల్.ఎన్.పేట రహదారిలో ఇరుపక్కలా మొక్కలను సంరక్షిస్తున్న మహిళలు

రెండు పథకాలతో లబ్ధి పొందుతున్న డ్వాక్రా సంఘాల సభ్యులు

న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం, జి.సిగడాం

మహిళలను ఆర్థికంగా అభివృద్ధిపరిచేందుకు ప్రభుత్వం వివిధ పథకాలను ప్రవేశపెడుతోంది. ఇప్పటికే బ్యాంకుల ద్వారా రుణాలు, స్త్రీనిధి రుణాలు అందించడంతో పాటు ఇతర ప్రభుత్వ పథకాలతో డ్వాక్రా సంఘాల సభ్యులకు ప్రభుత్వం సహకారం అందిస్తోంది. మహిళలు నెలకు రూ.10 వేలు సంపాదించాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయం. ఈ నేపథ్యంలో ప్రభుత్వం డ్వామా ద్వారా నడుస్తున్న రెండు పథకాలను డ్వాక్రా సంఘాల సభ్యులకు మేలు చేయాలనే ఉద్దేశంతో డీఆర్‌డీఏకు అప్పగించింది. ఈ రెండు పథకాల్లో లబ్ధిదారులుగా డ్వాక్రా సభ్యులు మాత్రమే ఉంటారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ రెండు పథకాల్లో వెలుగు, ఉపాధిహామీ పథకం, అటవీ, ఉద్యాన శాఖ అధికారులు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ రెండు పథకాలను జిల్లాలోని పలు మండలాల్లో చురుగ్గా అధికారులు అమలు చేస్తున్నారు.

పండ్ల తోటను పెంచే రైతులకు ఇవి ఉపయోగాలు

● ప్రభుత్వ భూముల్లో మొక్కలు పెంచుకునే వెసులుబాటును కల్పిస్తారు. ● భవిష్యత్తులో ఫలసాయం ద్వారా వచ్చిన ఆదాయాన్ని వారే పొందవచ్చు. ● సంఘాల్లోని సభ్యురాళ్లు స్వచ్ఛందంగా ముందుకు వస్తే వారికి అవకాశాన్ని కల్పిస్తారు. ● సన్న, చిన్నకారు రైతులకు అయిదెకరాలలోపు మెట్ట, 2.5 ఎకరాల లోపు మాగాణి ఉంటే పండ్ల మొక్కలు, ఎరువులు ఉచితంగా అందిస్తారు. ● మూడేళ్ల పాటు సంరక్షణకు ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు ఇస్తారు. ఆ పైన ఫలసాయాన్ని అందిపుచ్చుకోవచ్చు. ● జిల్లాలో సుమారు 3,500 ఎకరాల్లో పండ్ల తోటలు నాటాలనేది లక్ష్యంగా అధికారులు నిర్ణయించారు. అందులో భాగంగా 1104 పంచాయతీలలో 3,497 మంది లబ్ధిదారులతో సుమారు 3,600 ఎకరాల్లో పండ్ల తోటలను ఏర్పాటు చేశారు.

రహదారుల వెంబడి మొక్కల పెంపకం

జిల్లాలో చాలా చోట్ల రహదారుల విస్తరణ పేరుతో చెట్లను నరికివేయగా మరికొన్ని చోట్ల చెట్లను స్వార్థపరులు నరికివేశారు. ఫల పుష్పాలు, నీడను ఇచ్చే చెట్లతో ఆహ్లాదాన్ని అందించిన రహదారులు బీడుగా మారకుండా ఫల సాయాన్ని అందించే పచ్చటి చెట్లతో తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావించింది. ఉపాధిహామీ పథకం నిధులతో మొక్కలను పెంచే బాధ్యతను డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం అప్పగించింది. ప్రతి గ్రామంలో మొక్కలను నాటడం, సంరక్షించడం, భవిష్యత్తులో వాటిపై వచ్చే ఫలసాయాన్ని వారే అనుభవించేలా పథకం అమలు చేస్తున్నారు.

● జిల్లాలో 650 కిలోమీటర్ల రహదారుల వెంబడి మొక్కలను నాటాలని అధికారులు లక్ష్యంగా నిర్ణయించారు. ఎలాంటి రహదారుల వెంటనైనా మొక్కలు నాటవచ్చు. ఇప్పటివరకు జిల్లాలో 1,161 పనులకు గాను సుమారు 765 కిలోమీటర్ల పొడవున సుమారు 3.06 లక్షల మొక్కలను నాటారు.

స్వయంశక్తి సంఘాల మహిళలకు ఉపయోగాలు

● డ్వాక్రా సంఘ సభ్యురాళ్లు మొక్కల పెంపకం చేపట్టడం ద్వారా ఆదాయం వారే పొందే వెసులుబాటును ప్రభుత్వం కల్పిస్తోంది. ● రహదారుల వెంట నాటేందుకు అవసరమైన మొక్కలను అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్సరీల నుంచి పంపిణీ చేస్తారు. తారు రోడ్ల పక్కన వేప, మామిడి, కొబ్బరితో పాటు పలు ఇతర జాతుల మొక్కలను ఒక్కో సభ్యురాలు 200 మొక్కల వరకు పెంచాలి. ఈ విధంగా కిలోమీటరుకు 400 మొక్కల వరకు పెంచే అవకాశం కల్పిస్తారు. వీటిపై లభించే ఆదాయాన్ని వారే తీసుకోవచ్చు. ● ఈ విధంగా పెంచడం ద్వారా ఏడాదికి సుమారు రూ.25వేల వరకు ఆదాయం సమకూరుతుందని అధికారుల అంచనా.



జి.సిగడాంలో నాటిన మొక్కలు

పండ్ల తోటల పెంపకం: ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల సభ్యులకు అమలు చేస్తున్న రెండు పథకాల్లో పండ్ల తోటల పెంపకం ఒకటి. ఈ తోటల విస్తీర్ణం క్రమేణా తగ్గుతోంది. పెట్టుబడులు, నిర్వహణ, ధరలు, తదితర కారణాలతో రైతులు పండ్ల తోటల స్థానంలో వాణిజ్య పంటలను సాగు చేస్తున్నారు. అందుకే పండ్ల తోటల విస్తీర్ణం పెంచాలనేది ప్రభుత్వ లక్ష్యం. లబ్ధిదారులకు ఉపాధి హామీ పథకం నుంచి నిధులను అందించి ఉద్యానశాఖ ద్వారా పండ్ల మొక్కలను సరఫరా చేస్తుంది. ఉద్యానశాఖ ద్వారా మామిడి, జీడిమామిడి, కొబ్బరి, తదితర వాటిని పెంచుకోవడానికి డ్వాక్రా మహిళలకు అందిస్తున్నారు.

రూ.5 వేలు వరకు సంపాదిస్తున్నా..



రహదారి పక్కన మొక్కల సంరక్షణతో పాటు నీళ్లు పోయడం ద్వారా నెలకు రూ.5 వేల వరకు సంపాదిస్తున్నాను. ఇది ఇంటి ఖర్చులకు ఉపయోగపడుతుంది. ఈ పథకం ద్వారా ఆర్థికంగా ప్రయోజనం పొందుతున్నాను.

– ముద్దాడ రమణమ్మ, స్వయంశక్తి సంఘ సభ్యురాలు, జి.సిగడాం

ఆర్థికంగా ప్రయోజనం పొందుతున్నా..



గ్రామంలో రహదారి పక్కన మొక్కల సంరక్షణతో పాటు నీరు పోయడం వంటివి చేస్తున్నాను. ప్రభుత్వం అందిస్తున్న డబ్బులు కుటుంబ పోషణకు ఉపయోగపడుతున్నాయి. ఈ పథకం ద్వారా ఆర్థికంగా ప్రయోజనం పొందుతున్నాను.

– బోనెల దుర్గమ్మ, స్వయంశక్తి సంఘ సభ్యురాలు, చంద్రయ్యపేట

నిరుపేద మహిళలకు జీవనోపాధి కల్పన..

స్వయం సహాయక సంఘాల్లోని నిరుపేద మహిళలకు జీవనోపాధి కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలను చేపడుతుంది. ప్రతి మహిళ కనీసం నెలకు రూ.10 వేలు సంపాదించాలనేది ప్రభుత్వ ఆశయం. అందులో భాగంగా రహదారుల వెంబడి మొక్కలు నాటడం, పండ్ల తోటలను పెంచడం వంటి వాటి ద్వారా మహిళలకు ఆదాయం కల్పిస్తుంది. ప్రతి డ్వాక్రా మహిళ ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలి.

–డా.జి.కిశోర్‌కుమార్, డీఆర్‌డీఏ పీడీ, శ్రీకాకుళం

ఆదిత్యుని ఆలయానికి రూ.లక్ష విరాళం అందజేత



ఈఓకు చెక్‌ను అందిస్తున్న మండవిల్లి రవి

అరసవల్లి, న్యూస్‌టుడే: అరసవల్లి సూర్యనారాయణస్వామి వారి ఆలయ అభివృద్ధికి శ్రీకాకుళం నగరానికి చెందిన మండవిల్లి రవి దంపతులు రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. మంగళవారం ఆలయ అనివెట్టి మండపంలో ఈఓ, ఆలయ ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మలకు ఈ విరాళాన్ని అందించారు. ఆలయంలో స్టీల్ క్యూలైన్ల ఏర్పాటుకు విరాళాన్ని అందించినట్లు రవి చెప్పారు. ఈ కార్యక్రమంలో మండవిల్లి మంగతాయారు, మీనా, మౌక్తిక, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

● నేటికే పనులు పూర్తవ్వాలన్న మంత్రి అచ్చెన్నాయుడు
● అధికారులు బాధ్యతగా వ్యవహరిస్తే జిల్లాకు పేరు
● 4న ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్ఛాపురం రాక

ఇచ్ఛాపురం, కలెక్టరేట్(శ్రీకాకుళం),న్యూస్‌టుడే: జన్మభూమి-మావూరు కార్యక్రమంలో పాల్గొనేందుకు గురువారం ఇచ్ఛాపురం రానున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన విజయవంతమయ్యేలా పార్టీనాయకులు, ప్రజలు, అధికారులు సహకరించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం ఇచ్ఛాపురం వచ్చిన ఆయన ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించి సూచనలు చేశారు. గురువారం విశాఖపట్నం నుంచి హెలీకాప్టర్‌లో బయలుదేరి మధ్యాహ్నం 1.50 గంటలకు ఇచ్ఛాపురం పట్టణంలోని జ్ఞానభారతి విద్యాలయ ప్రాంగణంలో ఉన్న హెలీప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడ ఐదు నిమిషాలు నాయకులతో కలుసుకొని, అక్కడినుంచి బస్సులో అమ్మవారి గుడివీధి మీదుగా పాత జాతీయరహదారిలో దాసన్నపేట, బజారుకూడలి, బస్టాండుకూడలి, ఆర్టీసీకాంప్లెక్స్ మీదుగా రాజావారిమైదానానికి చేరుకుంటారు. అక్కడ వివిధశాఖలు ఏర్పాటుచేసిన పది స్టాల్స్‌ను పరిశీలించిన అనంతరం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. సాయంత్రం 4.30 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని, తరువాత మళ్లీ హెలీక్యాప్టర్‌లో తిరిగి విశాఖకు వెళ్తారని కలెక్టరు కె.ధనుంజయరెడ్డి తెలిపారు. ఈమేరకు అన్ని శాఖల అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు, కలెక్టరు ధనుంజయరెడ్డి, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డా.బెందాళం అశోక్‌లు దిశానిర్దేశం చేశారు. రోడ్లు-భవనాల శాఖ ఈఈ సత్యనారాయణతో మాట్లాడి, గ్రామసభ ఏర్పాట్లను తెలుసుకున్నారు. మహిళా సంఘాల సభ్యులు పెద్దసంఖ్యలో చేరుకొనేలా సమాయత్తపరచాలని మెప్మా పీడీ రోజారాణికి సూచించారు. ఇక జ్ఞానభారతి ప్రాంగణంలోని హెలీప్యాడ్‌ను పరిశీలించారు. హెలీక్యాప్టర్ రావడం, తిరిగి వెళ్లే సందర్భంలో అడ్డులేకుండా స్తంభాలు మార్పించాలని సూచించారు. కార్యక్రమం అనంతరం మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే డా.అశోక్‌లతో కలసి పార్టీ వర్గాలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈకార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కాళ్ల ధర్మారావు, చాట్ల తులసీదాసు, కొండా శంకరరెడ్డి, సహదేవురెడ్డిలు పాల్గొన్నారు.



ఏర్పాట్లపై అధికారులకు సూచనలిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు



డివైడర్‌కు రంగులు వేస్తూ..

విద్యుత్తు ఒప్పంద కార్మికులను క్రమబద్ధీకరించాలి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యుత్తు కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని, లేకుంటే ఈ నెల 27 నుంచి నిరవధిక సమ్మె చేస్తామని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.గోవిందరావు తెలిపారు. మంగళవారం సీఐటీయూ కార్యాలయంలో విద్యుత్తు కాంట్రాక్టు కార్మికుల ఐక్యవేదిక సమ్మె కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 24 వేల మంది విద్యుత్తు కాంట్రాక్టు కార్మికులు ఉన్నరన్నారు. ఎన్నికల ముందు వీరిని రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి మోసం చేశారన్నారు. తెలంగాణలో విద్యుత్తు సంస్థలో థర్డ్ పార్టీని రద్దు చేసి 22 వేల మందిని రెగ్యులర్ చేశారని, రాష్ట్రంలో మాత్రం రెగ్యులర్ చేయడం లేదన్నారు. ఐక్యవేదిక ఆధ్వర్యంలో జనవరి 9న ఈపీడీసీఎల్, ఎస్‌పీడీసీఎల్‌ల వద్ద ధర్నాలు చేయనున్నట్లు, జనవరి 20 నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద రిలే నిరహార దీక్షలు, జనవరి 27 నుంచి విజయవాడలో నిరవధిక రిలే నిహారదీక్షలు చేపడతామని, దీనిని కాంట్రాక్టు కార్మికులంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు దేవీప్రసాద్, రామకృష్ణ, మూర్తి, సుదర్శనరావు, తదితరులు పాల్గొన్నారు.



సమ్మె కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోవిందరావు

రూ.కోట్ల నిధులు మూలుగుతున్నాయి. రైతులు నష్టపోతున్నారు. కళ్లెదుటే చేపట్టాల్సిన పనులు కనిపిస్తున్నా కొన్నింటికే ప్రాధాన్యం ఇచ్చి మిగిలిన వాటిని చూసీచూడ నట్లు వదిలేస్తున్నారు అధికారులు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాగునీటి వనరుల అభివృద్ధికి ముందుకు వస్తే క్షేత్రస్థాయిలో అధికారులు మాత్రం పనులు చేపట్టేవారి అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నారు. జిల్లాలో రెండేళ్ల నుంచి ప్రభుత్వం మంజూరు చేస్తున్న నీరు ప్రగతి పనులే ఇందుకు నిదర్శనం.

–సంతకవిటి, న్యూస్‌టుడే బృందం

పథకం : నీరు ప్రగతి

- 2016 - 18 వరకు మంజూరైన మొత్తం పనులు **3,224**
- కేటాయించిన నిధులు : రూ. **273.34** కోట్లు
- చేపట్టాల్సిన పనులు : **1,040**
- ఈ పనుల విలువ : రూ. **98.02** కోట్లు
- ప్రగతిలో ఉన్న మొత్తం పనులు : **843**
- ఈ పనుల విలువ: రూ. **75.37** కోట్లు
- పూర్తి చేసిన పనులు : **1,061**
- ఈ పనుల విలువ : రూ. **80.43** కోట్లు
- ఇప్పటి వరకు రద్దయిన పనులు : **280**
- ఈ పనుల విలువ : రూ. **19.52** కోట్లు

నిధులు కోట్లు.. పనులకు పాట్లు

- నీరూ ప్రగతి పనులు
- జనవరి వచ్చినా ముందుకురాని వైనం
- ముంచుకొస్తున్న గడువు
- రూ.కోట్ల నిధులు వెనక్కి

న్యూస్‌టుడే పరిశీలన

జిల్లాలో కాలువలు, సాగు నీటి చెరువులు , ఓపెన్‌హెడ్ కాలువల అభివృద్ధి , మరమ్మతు పనులకు ప్రభుత్వం 2016 - 2017, 2017 - 2018లో రూ.273.34 కోట్లతో పనులు మంజూరయ్యాయి. ఈ నిధులతో కాలువలు, చెరువులు, గెడ్డలను ఆధునికీకరించాలి. ఈ రెండేళ్లలో కేవలం సగం పనులైనా పూర్తి చేయలేదు. 1,040 పనులు ప్రారంభానికి నోచుకోలేదు. 2016 - 2017లో మంజూరైన పనులను సకాలంలో చేపట్టకపోవటంతో 280 పనులు రద్దయ్యాయి. 2018 మార్చిలోగా ఈ పనులు చేపట్టకపోతే రద్దవ్వనున్నాయి. అధికారులు, నీటి సంఘాలు, గ్రామ కమిటీలు సమన్వయంతో పనులు చేపడితే నిధులు సద్వినియోగం అయ్యే అవకాశం ఉంది.

పనులు చేయకుంటే రద్దే

నీరు ప్రగతి పనులను సకాలంలో పూర్తిచేయకపోతే అటువంటి వాటిని రద్దు చేయాలని కలెక్టరు ధనంజయ రెడ్డి ఇప్పటికే ఆదేశాలు ఇచ్చారు. సాగునీటి వనరుల అభివృద్ధికి 2016 - 2017లో మంజూరు చేసిన పనులను మార్చి 31లోగా పూర్తిచేయాలి. లేకుంటే పనులు రద్దు చేస్తాం. 2017 - 2018లో మంజూరైన పనులు జూన్ 30లోగా పూర్తి చేయాలి. పనులు తక్షణం పూర్తి చేయాలని ఇప్పటికే సిబ్బందిని ఆదేశించాం. సకాలంలో పనులు చేసేందుకు చర్యలు తీసుకుంటాం.


- రంగారావు, జిల్లా జలవనరుల శాఖ, ఈఈ

పాలకొండకు రూ. 4.21 కోట్లు

భామిని, పాలకొండ, వీరఘట్టం మండలాలకు రూ.4.21 కోట్లతో 90 పనులు మంజూరు చేస్తే 13 పనులు పూర్తిచేయగా 37 పనులు ప్రగతిలో ఉన్నాయి. మిగిలిన పనులు చేయాలి.

పాతపట్నంకు రూ. 8.81 కోట్లు

హిరమండలం, మెళియాపుట్టి, పాతపట్నం, కొత్తూరు మండలాలకు రూ.8.81 కోట్లతో 134 పనులు మంజూచేశారు. వీటిల్లో రెండే పూర్తయ్యాయి. 13 వివిధ దశల్లో ఉన్నాయి.



రాజాంకు 12.84 కోట్లు

రాజాం నియోజకవర్గంలో 2017 - 2018లో సంతకవిటి, రాజాం, రేగిడి మండలాలకు రూ.12.84 కోట్లతో 206 పనులు మంజూరు చేశారు. 12 పనులు మాత్రమే పూర్తిచేశారు. 57 పనులు వివిధ దశల్లో ఉన్నాయి. 137 పనులు చేపట్టాల్సి ఉంది. రేగిడి మండలంలో రూ.3.52 కోట్లతో 65 పనులు మంజూరు చేసినా ఇక్కడ ఒక్క పని చేపట్టలేదు.

ఆమదాలవలసకు రూ. 16.77 కోట్లు

ఈ నియోజకవర్గంలో బూర్జ, సరుబుజ్జిలి, ఆమదాలవలస, పొందూరు మండలాల్లో రూ.16.77 కోట్లతో 155 పనులు మంజూరు చేశారు. వీటిలో 23 పనులు పూర్తయ్యాయి. 25 పనులు ప్రగతిలో ఉన్నాయి. 107 పనులు ఇంకా ప్రారంభంకాలేదు.



సాయన్నగెడ్డకు గండి పడడంతో ముంపునకు గురైన పొలాలు (దాచిన చిత్రం)

సంతకవిటి మండలంలో సాయన్నగెడ్డకు మంతిన వద్ద గండి పడింది. ఈ గెడ్డలో పూడికతీత, పాడైన చోట గండ్లకు, నీటి మదుముల మరమ్మతుకు రూ.20 లక్షలు మంజూరయ్యాయి. అధికారులు కొంత మేర పనులు చేపట్టారు. ఇంకా సగానికి పైగా పనులు చేయాలి. గండ్లు పూడ్చకపోవడంతో సాయన్నగెడ్డలో వచ్చిన వరద పొలాలను ముంచెత్తుతుంది. ఏళ్లుగా ఈ పరిస్థితి ఉంది. ఈ పనులకు నిధులు మంజూరవుతున్నా సకాలంలో పనులు పూర్తవ్వకపోవడంతో ఏటా వేల ఎకరాల్లోని పంటలు ముంపునకు గురవుతున్నాయి. జిల్లాలోని 10 నియోజకవర్గాల్లో మంజూరైన నీరు ప్రగతి పనులు పరిస్థితి అన్నిచోట్ల ఇలానే ఉంది.

అభివృద్ధికి నోచుకోని నారాయణపురం ఉపకాలువ



ఇచ్ఛాపురం రూ. 6.49 కోట్లు

ఈ నియోజకవర్గంలో సోంపేట, కంచిలి, ఇచ్ఛాపురం, కవిటి మండలాల్లో ప్రభుత్వం రూ.6.49 కోట్లతో 70 పనులు మంజూరు చేసింది. ఇప్పటి వరకూ 21 పనులు మాత్రమే పూర్తిచేశారు. ఎనిమిది ప్రగతిలో ఉండగా, 41 పనులు ఇంకా ప్రారంభంకాలేదు. ఇక్కడ తక్కువ మంజూరు చేసిన పూర్తి చేయలేకపోయారు.

పలాసకు రూ. 29.85 లక్షలు

పలాస, మందస, వజ్రపుకొత్తూరు మండలాలకు తక్కువ పనులు మంజూరు చేశారు. మూడు పనులు కేటాయిస్తే ఆ మూడు పనులూ ప్రగతిలోనే ఉన్నాయి.

టెక్కలికు రూ. 6.24 కోట్లు

కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, నందిగాం, టెక్కలి మండలాల్లో రూ. 6.24 కోట్లతో 80 పనులు మంజూరు చేశారు. ఇప్పటికి ఏడు పూర్తయ్యాయి. 30పనులుప్రగతిలో ఉన్నాయి. 43 పనులు చేపట్టాల్సి ఉంది.

ఈ చిత్రంలో గండి పడి పూడ్చకుండా వదిలేసిన ఈ కాలువ సంతకవిటి మండలంలోని మిర్తివలస - చింతలపేట గ్రామాల మధ్య ఉన్న మడ్డువలస 11 ఎల్ ఉపకాలువ. రెండేళ్ల కిందట కురిసిన భారీ వర్షాలకు గండి పడింది. మరమ్మతు పనులకు 2017 - 2018లో పనులు చేపట్టేందుకు రూ.6 లక్షలు మంజూరు చేశారు. కాలువకు నీరు విడుదల చేసే సమయంలో నిధులు అందడంతో సకాలంలో ప్రారంభించలేకపోయారు. కాలువ ద్వారా సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. అప్పుడే పూర్తి చేసి ఉంటే ఖరీఫ్ , రబీలో పంటలు వచ్చేవి.



ఎచ్చెర్లకు రూ. 56.17 కోట్లు

జిల్లాలో అత్యధికంగా ఎచ్చెర్ల నియోజకవర్గానికి అత్యధిక నిధులు కేటాయించారు. రణస్థలం, ఎచ్చెర్ల, లావేరు, జి.సిగడాం మండలాల్లో రూ. 56.17 కోట్లతో 576 పనులు మంజూరు చేశారు. వీటిలో 130 పనులు పూర్తయ్యాయి. 175 పనులు ప్రగతిలో ఉన్నాయి. 271 పనులు చేపట్టాల్సి ఉంది. ఇక్కడ సక్రమంగా పనులు చేపట్టలేదు. చాలా చోట్ల నాణ్యత లేకుండా పనులు చేపట్టారనే ఆరోపణలు ఉన్నాయి.



సాయన్న గెడ్డకు మంతిన వద్ద పడిన గండి

నరసన్నపేటకు రూ. 4.90 కోట్లు

పోలాకి, నరసన్నపేట, జలుమూరు, సారవకోట మండలాల్లో రూ.4.90 కోట్లతో 238 పనులు మంజూరు చేశారు. ఇప్పటి వరకూ 53 పనులు పూర్తికాగా, 119 పనులు వివిధ దశల్లో ఉన్నట్టు సమాచారం. 66 పనులు చేపట్టాలి.

శ్రీకాకుళంకు రూ. 5.70 కోట్లు

ఈ నియోజకవర్గంలోని గార, శ్రీకాకుళం మండలాల్లో కాలువలు, సాగునీటి చెరువుల అభివృద్ధికి రూ.5.70 కోట్లతో 64 పనులు మంజూరు చేశారు. ఇప్పటి వరకూ తొమ్మిది పనులు పూర్తిచేశారు. 45 పనులు చేపట్టాల్సి ఉంది.



నిధులు మంజూరైనా అభివృద్ధి చేయని తాలాడ చెరువు

ఆదిత్య దర్శనం

● అరసవల్లి శ్రీసూర్యనారాయణస్వామికి బుధవారం వేకువజామున 4 గంటలకు మేల్కొలుపు సేవ, అనంతరం సుప్రభాతసేవ, ఉషఃకాలార్చన, మంత్రపుష్పం, బాలభోగం, నిత్యార్చనలు. ● 6 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం. ● 7.30 నుంచి 11.30 గంటల వరకు అష్టోత్తర శతనామార్చన, సహస్రనామార్చన. ● 8 నుంచి ఒంటిగంట వరకు సూర్యనమస్కార సేవలు. ● ఆలయంలో శ్రీసిద్ధిబుద్ధి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు, అర్చనలు ● నవగ్రహమంటపంలో నవగ్రహాలకు నిత్యార్చనతో పాటు బుధ గ్రహానికి ప్రత్యేక పూజలు, అర్చనలు ● మధ్యాహ్నం 12 గంటలు నుంచి నిత్యాన్నదానం ● 12.30 గంటలకు స్వామికి మహారాజ భోగం. ● మధ్యాహ్నం రెండు గంటల నుంచి 3.30 గంటల వరకు స్వామివారి పవళింపుసేవ. ● సాయంత్రం 6 గంటలకు మంత్ర పుష్పం, మహాహారతి. ● రాత్రి 8 గంటలకు స్వామికి పవళింపుసేవ.

- న్యూస్‌టుడే, అరసవల్లి.

శ్రీకూర్మం దేవస్థానంలో పూజలు

● బుధవారం ఉదయం 6 గంటలకు శ్రీకూర్మనాథస్వామికి సుప్రభాత సేవ, నిత్యాభిషేకం, నిత్యార్చన, ప్రాబోధిక, తిరువారాధన, మంగళాశాసనం, బాలభోగం, సర్వదర్శనం ● మధ్యాహ్నం 12 గంటలకు రాజభోగం, సర్వదర్శనం ● సాయింత్రం 7.30 గంటలకు నిత్య తిరువారాధన, మంగళాశాసనం రాత్రి 8 గంటలకు పవళింపు సేవ.

-గార, న్యూస్‌టుడే

శ్రీముఖలింగేశ్వర దర్శనం

బుధవారం వేకువజామున 4 గంటలకు సుప్రభాతసేవ, ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సర్వదర్శనం, ఆ సమయంలో శివ పంచాయతన ఉన్న సరస్వతీదేవికి ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం 12.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అన్న భోగం, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కవాటబంధనం, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సర్వ దర్శనం, సాయంత్రం 5.30 గంటలకు నీరాజనం, సాయంత్రం 6 గంటల నుంచి సరస్వతీదేవి సహస్రనామ స్తోత్ర పారాయణం, క్షీరాన్నభోగం. మంత్ర పుష్పం, రాత్రి 8 గంటలకు పవళింపుసేవ.

-న్యూస్‌టుడే (శ్రీముఖలింగం), జలుమూరు

చికెన్ ధరలు బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 100; డ్రెస్డ్: 155; స్కిన్‌లెస్: 175, వెన్‌కాబ్: లైవ్: 109; డ్రెస్డ్: 158; స్కిన్‌లెస్: 180, సుగుణ: లైవ్ 108; డ్రెస్డ్: 157; స్కిన్‌లెస్: 184.

ఇచ్ఛాపురం

తెరపై సినిమాలు

★ ఇచ్ఛాపురం : ఎల్‌మార్క్స్ సినిమా (శ్రీమణికంఠ) 2 కంట్రీస్, పూర్ణ - ఎంసీఏ ★ సోంపేట : శ్రీనివాస - ఒక్క క్షణం, తిరుమల - ఎంసీఏ ★ కవిటి : మహాలక్ష్మి - ఎంసీఏ, అశోక్ : 2 కంట్రీస్

-న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

నేడు జన్మభూమి గ్రామసభలు

డి.జి.పుట్టుగ (కవిటిగ్రామీణం) న్యూస్‌టుడే : జన్మభూమి-మాఊరు గ్రామసభలు బుధవారం డి.గొనపపుట్టుగ, ఆర్.భైరిపురంలలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పి.రామకృష్ణారావు తెలిపారు. ఉదయం 10 గంటలకు అన్నిశాఖల అధికారులు పూర్తిస్థాయి సమాచారంతో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి


నెలవంకలో రేషన్‌కార్డులు అందజేస్తున్న జడ్పీటీసీ సభ్యులు రమేష్

సీహెచ్.కపాసుకుద్ది (కవిటిగ్రామీణం) న్యూస్‌టుడే : ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ బి.కిరణకుమారి అన్నారు. సీహెచ్.కపాసుకుద్దిలో మంగళవారం జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. ఎంపీడీవో రామకృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో అధికారులు శాఖల ప్రగతిని వివరించారు. ఈసందర్భంగా మత్స్యకార సంఘం నాయకులు తమ సామాజికవర్గాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని వినతి పత్రం అందజేసారు. చంద్రన్న సంక్రాంతి సరకులు, నూతన రేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బి.జగ్గారావు, ఎంపీటీసీసభ్యుడు రామకృష్ణ, జడ్పీకోఆప్షన్‌సభ్యుడు సదానందరౌళో, ఏఎంసీఉపాధ్యక్షుడు ఎస్.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

జింకిభద్ర, బెంకిలి (సోంపేట), న్యూస్‌టుడే: ప్రభుత్వం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం విషయంలో అధిక ప్రాధాన్యం ఇస్తుందని, మరుగుదొడ్డి ఉన్న కుటుంబాలకే సంక్షేమపథకాలు అందించనున్నట్లు జన్మభూమి- మాఊరు రాష్ట్ర నోడల్‌అధికారి సూర్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం జింకిభద్రలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణం ప్రాధాన్యాన్ని వివరించారు. ఈవిషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధతో కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. మండలాధ్యక్షుడు చిత్రాడ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కరుణాకరరావు, ఎంపీడీవో ఈశ్వరమ్మ, వివిధశాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జాడుపూడి, పి.కొజ్జిరియా (కంచిలి), న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని మండలాధ్యక్షురాలు ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు, జడ్పీటీసీ జామి జయ పేర్కొన్నారు. మంగళవారం తహసీల్దార్ రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో జాడుపూడి, పెద్దకొజ్జిరియా గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి శివరాంప్రసాద్ మాట్లాడుతూ విద్యాప్రగతిని వివరించారు. వివిధశాఖల అధికారులు ప్రగతి నివేదిక చదివి వినిపించారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఉచిత పశువైద్యం, ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎ.ఎం.సి.ఛైర్మన్ కురయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నెలవంక (కవిటి) న్యూస్‌టుడే : సమస్యల పరిష్కారానికి జన్మభూమి-మాఊరు ఎంతో దోహదపడుతుందని జడ్పీటీసీ సభ్యులు బి.రమేష్ అన్నారు. నెలవంకలో మంగళవారం జన్మభూమి-మాఊరు గ్రామసభను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పారదర్శకపాలనలో భాగంగా చేపడుతున్న జన్మభూమి-మాఊరు గ్రామసభలలో ప్రస్తావించిన సమస్యలు ఎన్నో పరిష్కారమయ్యాయన్నారు. పి.ఎ.సి.ఎస్.అధ్యక్షులు బి.చిట్టిబాబు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కృష్ణారావు, సర్పంచి మోహినికృష్ణ బిసాయి, ఎంపీటీసీ సభ్యురాలు ఎస్.కృష్ణవేణి, తహసీల్దార్ ఉమామహేశ్వరరావు, మండల తెదేపా అధ్యక్షులు మణిచంద్రప్రకాష్, ముఖ్యనేతలు బాసుదేవ్ రౌళో పాల్గొన్నారు.

మంచి నీరివ్వరు.. మళ్లీ జన్మభూమి అంటారు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: నా మూడు వార్డుల్లో ప్రధాన సమస్య తాగునీరు. అదిగో.. ఇదుగో అంటారు గానీ నీరివ్వడం లేదు. ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పురపాలకసంఘం అధికారులు గానీ, పాలకులు గానీ స్పందించరు. వీధుల్లో దీపాలు వెలగవు. మురుగు కదలదంటూ పురుషోత్తపురం, ఎఎస్‌పేట మహిళలు, యువకులు ఆవేదన వ్యక్తంచేశారు. జన్మభూమి-మావూరు కార్యక్రమం మంచిదేనని, అయితే కనీస అవసరాలను పురపాలకసంఘం తీర్చడం లేదని వారు ఆవేదన వ్యక్తంచేశారు. అన్ని సమస్యలు పరిష్కరిస్తామని, సమస్యలు తెలుసుకుని, ప్రణాళికగా పరిష్కరించేందుకే జన్మభూమి అంటూ పురాధ్యక్షురాలు రాజలక్ష్మి, కమిషనరు పూడి రవిబాబు వివరణ ఇచ్చారు. అనంతరం గర్భిణిలకు సామూహిక సీమంతాలను జరిపారు. ఈ సందర్భంలో అన్న అమృతహస్తం పథకం తీరుపై చర్చ జరిగింది. గర్భిణులకు అందించే బియ్యం సరిగాలేవన్నారు. ఈ అంశాన్ని తెదేపా నాయకురాలు బుద్ధాల నిర్మలారెడ్డి మాట్లాడుతూ, కేంద్రాల వద్ద పౌష్టికాహారం అందించే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని, తద్వారా ఆయా మహిళల ఆరోగ్య విషయంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన ఉంటుందన్నారు. ఈ విషయమై ఇద్దరు మహిళా నాయకుల మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. వార్డు కౌన్సిలర్లు సుగ్గు ప్రేమ్‌కుమార్, ధనవతీ పాపారావు, సాలిన డిల్లీరావు, బాసి పార్వతీశం, నాగరాజు పాత్రో, ఐసీడీఎస్ పీవో చంద్రకళ, నాయకులు పాల్గొన్నారు.


పురుషోత్తపురంలో సామూహిక సీమంతాలను నిర్వహిస్తున్న పురాధ్యక్షురాలు రాజలక్ష్మి


బెంకిలిలో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, స్థానికులు

ఎంపీడీవో కోసం గంటసేపు నిరీక్షణ

సోంపేట, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన జన్మభూమి కార్యక్రమంపై సోంపేట మండలంలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. మొదటి రోజు జన్మభూమి గ్రామసభ నిర్వహణ విషయంలోనే గంటకు పైగా ఎంపీడీవో కోసం అన్నిశాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు నిరీక్షించాల్సిన పరిస్థితి బెంకిలిలో చోటుచేసుకుంది. వాస్తవంగా ఉదయం 10 గంటలకు ఇక్కడ జన్మభూమి కార్యక్రమం ప్రారంభం కావల్సి వుండగా ఆ సమయానికి మండల ప్రత్యేక అధికారి డాక్టర్ మంచు కరుణాకరరావుతో పాటు సర్పంచి, ఎంపీటీసీ సభ్యురాలతో పాటు కొన్నిశాఖల అధికారులు హాజరయ్యారు. మొదటి బృందానికి నాయకత్వం వహిస్తున్న ఎంపీడీవో స్థానికంగా ఉండకపోవడంతో ఆమెరాక కోసం అంతా నిరీక్షించకతప్పలేదు. ఉదయం 11 గంటల సమయంలో ఆమె రావడంతో ఎట్టకేలకు గ్రామసభ ప్రారంభించాల్సి వచ్చింది. పంచాయతీ స్థాయిలో నోడల్ అధికారుల నియామకం మొదలు ఇతరఅంశాల విషయంలో ఎలాంటి సమాచారం లేకపోవడంతో మొదటిరోజు కార్యక్రమం గ్రామసభలకే పరిమితమైంది. రోజుకొక అంశంపై గ్రామాల్లో నిర్వహించాల్సిన కార్యక్రమాల విషయంలో అధికారులకు స్పష్టత, సమాచారం లేకపోవడంతో అస్తవ్యస్తపరిస్థితి నెలకొంది.


ఎంపీడీవో కోసం ఎదురుచూస్తున్న బెంకిలి గ్రామసభ

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు విజయవంతంగా సాగింది. ఈసందర్భంగా పలు సంక్షేమ పథకాలను అమలుచేస్తున్న ఘనత తెలుగుదేశ ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే డా.అశోక్‌బాబు అన్నారు. మంగళవారం డొంకూరు, కేశపురం గ్రామాలలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక అధికారి బి.లవరాజు జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పశువైద్యశిబిరం పరిశీలన గర్భిణులకు సీమంతాలు, చంద్రన్నబీమా సరకు, శాఖల వారీగా ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు అందుతున్నాయన్న అంశాలు చర్చించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 101 మంది రైతులకు రూ.35 లక్షల రుణమాఫీ చేసాం. ఇంకా 21 మంది రైతులకు రూ.39లక్షలు రుణాలు వారి బ్యాంకుఖాతాలో జమ చేస్తామన్నారు. మహిళాసంఘాలకు 2014 నుంచి ఇప్పటివరకు 7.50లక్షల లింకేజీ రుణాలు, 4.32వేల ఉపకారవేతనాలు ఇచ్చినట్లు ఏపీఓ టి.సూర్యనారాయణ చెప్పారు. డొంకూరు ప్రాంత మత్స్యకారులు ఎస్సీలో చేర్చమని చేపల నిల్వ కోసం కోల్డ్ స్టోరేజీ అని ఏర్పాటుచేయాలని ఎమ్మెల్యేని కోరారు. తహసీల్దారు సురేష్, ఎంపీడీఓ.హనుమంతు సత్యం, ఎంఈఓ అప్పారావు, ఏఓ నరసింహమూర్తి, జెడ్పీటీసీ లింగరాజు, ఏఎంసీ అధ్యక్షులు సహదేవురెడ్డి, గ్రామ సర్పంచులు బి.కామాక్షి, చంద్రయ్య పాల్గొన్నారు.



డొంకూరు గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

గాంధీపార్కు (ఇచ్ఛాపురం), న్యూస్‌టుడే: ఉత్తమ మహిళా ఉపాధ్యాయులుగా, వైతాళికురాలిగా అందరి మన్ననలు పొందిన మహనీయురాలు సావిత్రిబాయిపూలే జయంతి అందరూ మహిళా ఉపాధ్యాయులకు ఆదర్శమని ఇచ్ఛాపురం పురపాలక సంఘం మహిళా ఉపాధ్యాయులు పేర్కొన్నారు. బుధవారం జరిగే ఈ వేడుకలకు మంగళవారం మహిళా ఉపాధ్యాయుల ఆటల పోటీలు జరిగాయి. పురపాలకసంఘం బాలికోన్నత పాఠశాల ఆవరణలో జరిగిన ఈ పోటీలను పీఈటీ జ్ఞానేశ్వరి నిర్వహించారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, హెచ్ఎంలు పోటీల్లో పాల్గొని, తమ ప్రతిభను చూపారు. బుధవారం జరిగే జయంతి వేడుకలలో విజేతలకు బహుమతులను అందిస్తామని నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు.


మహిళా ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్న పట్టణ ఉపాధ్యాయులు

ఉల్లాసంగా పాఠశాల వార్షికోత్సవం

సోంపేట, న్యూస్‌టుడే: సోంపేట శ్రీనివాస విద్యానిలయంలో మంగళవారం నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు కనులపండువగా జరిగాయి. విద్యార్థులు ఆటపాటలు, సాంస్కృతిక ప్రదర్శనలతో ఉర్రూతలూగించారు. కరస్పాండెంట్ కె.రమేష్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో పలువురు ప్రముఖులు పాల్గొని అన్ని రంగాల్లో విద్యార్థులు ప్రతిభావంతంగా రాణించాలంటే ప్రాథమిక స్థాయిలోనే సరైన శిక్షణ అవసరమన్నారు. నృత్యాలు, ఇతర కార్యక్రమాల్లో రాణించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



సినీ గీతాలకు నృత్యాలతో అలరిస్తున్న బాలికలు

చంద్రన్న సంక్రాంతి సరకులు పంపిణీ

జగతి (కవిటిగ్రామీణం) న్యూస్‌టుడే : చంద్రన్న సంక్రాంతి సరకులు జగతిలో మంగళవారం పంపిణీ ప్రారంభించారు. సర్పంచి జి.దశరథ, ఎంపీటీసీ సభ్యుడు ఎం.వెంకటరమణ., జన్మభూమికమిటీ సభ్యులు పి.ప్రవీణ్, హరి, కామేశ్, జోగారావు పంపిణీ చేపట్టారు. ప్రభుత్వం పేదలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు.



జగతిలో చంద్రన్న సంక్రాంతి సరకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

బల్లిపుట్టుగ (కవిటి) : పేదల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని మండల జన్మభూమి కమిటీ సభ్యులు బార్ల చినబాబు అన్నారు. బల్లిపుట్టుగలో మాజీ ఎంపీటీసీ సభ్యులు రజనీకుమార్ దళాయి, చినబాబు మంగళవారం చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. ఈసందర్భంగా చినబాబు మాట్లాడుతూ రాష్ట్రం ఎన్నో ఆర్థికఇబ్బందుల్లో ఉన్నా వాటిని లెక్కచేయక ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిధులు వెచ్చిస్తుందన్నారు.

ఇచ్ఛాపురం

ఉద్దానం మంచినీటి సరఫరా వేళలు

సోంపేట, న్యూస్‌టుడే: ఉద్దానం మంచినీటి సరఫరా పథకం ద్వారా ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాలకు మహేంద్రతనయ సోర్స్ ఆధారంగా ఫేజ్-1, ఫేజ్-2 కేంద్రాల ద్వారా బుధవారం ఉదయం 6.30 గంటల నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు నీరు సరఫరా చేస్తామని ఉద్దానం ప్రాజెక్టు ఏఈఈ కె.రమేష్‌బాబు తెలిపారు.



ఉత్సవ నిర్వహణపై గ్రామస్థుల సమావేశం

8న త్యాగరాజ ఉత్సవాలు

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం మండలంలోని టి.బరంపురం గ్రామంలో త్యాగరాజ ఆరాధనోత్సవాలు శ్రీ సీతారామస్వామి ఆలయంలో ఈనెల 8న నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈసందర్భంగా మంగళవారం ఆలయప్రాంగణంలో కరపత్రాలను గ్రామపెద్దలు కమిటీ సభ్యులు విడుదల చేశారు. ఈ కార్యక్రమాలు సోమవారం ఉదయం 6 గంటల నుంచి స్వామివారి చిత్రపటంతో ఊరేగింపుగా బయలుదేరుతారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కళాకారులచే గాన కచేరీలు, స్థానిక కళాకారులచే కూచిపూడి, భరతనాట్యం, నవవాద్య తరంగిణితో పాటు సీనియర్ కళాకారులకు సన్మానసభతో ముగుస్తుందన్నారు. ఈ కార్యక్రమాలు ప్రముఖ మయోలిన్ విధ్వాంసులు మావుడూరు సత్యనారాయణ ఆధ్వర్యంలో జరుగుతాయి. ఈ కార్యక్రమంలో ధనంజయ, గ్రామపెద్దలు, త్యాగరాజు ఉత్సవాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మత్స్యకారుల ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యం

ఇసకలపాలెం, రుషికుద్ద (సోంపేట), న్యూస్‌టుడే: మత్స్యకారులు, రైతుల ప్రయోజనాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తుందని, సంక్షేమ పథకాలు సద్వినియోగపర్చుకోవాలని జడ్పీటీసీ సూరాడ చంద్రమోహన్ పేర్కొన్నారు. మంగళవారం ఇసకలపాలెం, రుషికుద్ద గ్రామాల్లో తహసీల్దార్ ఆర్.గోపాలరత్నం ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు మాట్లాడుతూ మరుగుదొడ్లు నిర్మించుకొని ఆరోగ్యకర సమాజానికి సహకరించాలన్నారు. మండల వ్యవసాయాధికారిణి శ్రీదేవి, మండల విద్యాశాఖాధికారి ఎస్.జొరాడు, మండల ఇంజినీరు సూర్యారావు, సర్పంచి బి.కుమారి, ఎంపీటీసీలు రత్నాల వెంకటరమణ, నిట్ట గోపాల్, వి.రామారావు, మత్స్యకార ప్రతినిధులు బాబూరావు, రాజారావు, రామారావు పాల్గొన్నారు.



ఇసకలపాలెంలో సమస్యలపై వినతిపత్రం అందజేస్తున్న గ్రామప్రతినిధులు

ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేద్దాం

ఇచ్ఛాపురం శాసనసభ్యులు డా.బెందాళం అశోక్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా.అశోక్



పాల్గొన్న వివిధ శాఖల అధికారులు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని ప్రభుత్వశాఖలు తమ విధులను సకాలంలో పూర్తిచేసి, జన్మభూమి గ్రామసభను విజయవంతం చేయాలని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డా.బెందాళం అశోక్ కోరారు. మంగళవారం ఇచ్ఛాపురం పురపాలకసంఘం కార్యాలయంలో వివిధశాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. తొలుత సీఐ ఎం.అవతారం తమ బందోబస్తు వివరాలు వెల్లడించారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య రాకుండా అన్నిచర్యలు తీసుకుంటున్నామన్నారు. తమ ఉన్నతాధికారులు ఏఎస్పీ పనసారెడ్డి, డీఎస్పీ ఎస్.రాఘవ పర్యవేక్షణలో బుధవారం నుంచి అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. హెలీప్యాడ్ సమీపం నుంచి బహిరంగ సభ జరిగే ప్రాంతం వరకు ప్రత్యేక పారిశుద్ధ్యకార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ర.భ.శాఖ ఏఈ రవికాంత్ మాట్లాడుతూ, హెలీప్యాడ్ నిర్మాణం పూర్తయ్యిందని, బహిరంగ సభావేదిక పనులు ప్రారంభమయ్యాయన్నారు. తమ శాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ఈ పనులన్నీ జరుగుతున్నాయని వివరించారు. బుధవారం మధ్యాహ్నానికే అన్ని పనులు పూర్తికావాలని ఎమ్మెల్యే సూచించారు. శాఖల పనితీరును ప్రతిబింబించేలా ప్రదర్శన విభాగాలు ఉండాలన్నారు. మండల ప్రత్యేకాధికారి బి.లవరాజు, కాళ్ల ధర్మారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఎన్‌ఎంఎంఎస్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ

రాజపురం (కవిటిగ్రామీణం) న్యూస్‌టుడే : జడ్పీ ఉన్నత పాఠశాల రాజపురం విద్యార్థిని ఎస్.శాంతిప్రియ జిల్లాస్థాయి ఎన్‌ఎంఎంఎస్ పోటీల్లో ప్రతిభ కనబరిచింది. ఇటీవల ఉపాధ్యాయ గణిత వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పోటీల్లో జిల్లా స్థాయిలో శాంతిప్రియ ప్రథమస్థానం కైవసం చేసుకుంది. ప్రధానోపాధ్యాయులు ఎస్.విశ్వనాధం, ఉపాధ్యాయ బృందం మంగళవారం ప్రత్యేక కార్యక్రమంలో శాంతిప్రియను అభినందించి జ్ఞాపికలు అందజేశారు.

విద్యార్థుల స్వచ్ఛభారత్

కవిటిగ్రామీణం, న్యూస్‌టుడే : ప్రాథమిక పాఠశాల కవిటి విద్యార్థులు మంగళవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో వ్యర్థ పదార్థాలు, కలుపుమొక్కలు తొలగించి తరగతి గదులు శుభ్రంచేశారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎన్.బెనర్జీ స్వచ్ఛభారత్ ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.



నేటిచిత్రం

మంచినీరు ఇలా... వృథా అయితే ఎలా ?

(న్యూస్‌టుడే- సోంపేట)

ఉద్దానం ప్రాజెక్టు నుంచి మంచినీటి సరఫరా లేక నెలలతరబడి కొన్ని గ్రామాల ప్రజలు నీటి కోసం ఇబ్బంది పడుతుంటే వచ్చే కొద్ది నీటిని వినియోగించుకోవడంలో విఫలమవుతున్నారు. కుళాయిలు మరమ్మతులు లేక రోజులతరబడి కొన్ని గ్రామాల్లో ఇలా నీరు వృథాగా పోతుంది. సోంపేట మండలంలోని బెంకిలి, ఇసకలపాలెం గ్రామాల్లో కుళాయిలు సరిగాలేక రెండ్రోజులుగా ఏకధాటిగా నీరు వృథాగా పోతూనే ఉంది. దీంతో కుళాయిలు ఉన్న వీధులన్నీ బురదమయమయ్యాయి. మంచి నీటి కోసం మెజార్టీభాగం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ఇలా నీరు వృథాగా పోతున్నా పట్టించుకోకుండా వదిలేయడం దురదృష్టకరం.

గణిత ప్రతిభా విజేత పాలవలస



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రముఖులు

మాకన్నపురం (సోంపేట), న్యూస్‌టుడే: మాకన్నపురం పాఠశాలలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి గణిత ప్రతిభా పోటీలలో పాలవలస విద్యార్థులు విజేతలుగా నిలిచారు. మంగళవారం నిర్వహించిన పోటీల్లో ఇచ్ఛాపురం, కంచిలి, కవిటి, సోంపేట మండలాల పరిధిలోని పాఠశాలలకు సంబంధించి 101 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు ప్రకాశరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎస్.జొరాడు, మండల తెదేపా అధ్యక్షుడు నాగేశ్వరరావు, ఎస్.ఎం.సి.ఛైర్మన్ ఎం.కోదండరావు, యూటీయఫ్ జిల్లా కార్యదర్శి లండ బాబూరావు మాట్లాడుతూ అందరి సహకారంతోనే ప్రభుత్వ పాఠశాలలకు గత వైభవం వస్తుందన్నారు. ప్రాథమిక స్థాయిలో ప్రథమ, ద్వితీయస్థానాల్లో నిలిచిన పాలవలస ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు డి.తనూజ 77/100, జి.ఢిల్లీరావు 71/100లకు నగదు, ఇతర బహుమతులు అందజేశారు. 67 మార్కులతో మాకన్నపురం విద్యార్థి ఎల్.శ్రీరామ్‌భార్గవ్ మూడో స్థానంలో నిలవగా, అనంతపురం పాఠశాల విద్యార్థిని బి.సుమతి 65 మార్కులతో నాల్గోస్థానం, మాకన్నపురం విద్యార్థి బి.ప్రభాష్ 5వ స్థానంలో నిలిచారు. ప్రాథమికోన్నత స్థాయిలో మొదటిస్థానం ఇసకలపాలెం జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన వి.షణ్ముఖరావు, రెండో స్థానాన్ని సోంపేట బాలికోన్నత పాఠశాలకు చెందిన ఎల్.అశ్విని సాధించారు. విజేతలకు నగదు, ఇతర బహుమతులను అందజేశారు.

శతశాతం నిర్మాణానికి సహకరించాలి

కత్తివరం, మఖరాంపురం (కంచిలి), న్యూస్‌టుడే: మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని, శతశాతం మరుగుదొడ్ల నిర్మాణంతో కంచిలి మండలం అగ్రస్థానంలో ఉండేలా సహకరించాలని మండల ప్రత్యేక అధికారి సత్యారావు కోరారు. మంగళవారం కత్తివరం, మఖరాంపురం గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణం విషయమై చేపట్టాల్సిన చర్యలను వివరించారు. ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు మాట్లాడుతూ ప్రగతి నివేదిక అంశాలను వివరించారు. తెదేపా నాయకులు బి.కురయ్య, జగదీష్‌పట్నాయక్, రామారావు, కామేష్‌రెడ్డి, మురళీమోహన్‌పట్నాయక్ పాల్గొన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

జన్మభూమి లక్ష్యసాధన దిశగా విద్యార్థులు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో నిర్దేశించిన పది అంశాలను అమలుచేసేలా ప్రజలను సమాయత్తం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని ఇచ్ఛాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. మంగళవారం కళాశాల ఆవరణలో ప్రిన్సిపల్ డా.కె.మధుసూదన్ అధ్యక్షతన డా.నిత్యానంద పట్నాయక్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో ప్రజా చైతన్యం కోసం విద్యార్థులను బృందాలుగా ఆయా గ్రామాలకు పంపించారు. వారితో గ్రామస్థులను చైతన్య పరిచి, ఆరోగ్యం, అక్షరాస్యత, స్వచ్ఛభారత్ వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేయిస్తున్నారు. ఈ పది రోజులూ తమ విద్యార్థులు గ్రామాల్లో పర్యటించి, అయా వివరాలను కళాశాలకు బృంద నాయకుల ద్వారా చేరుస్తారు. వాటిని కంప్యూటర్‌లో నిక్షిప్తం చేసి, ఉన్నతాధికారులకు నివేదిస్తామని డా.నిత్యానంద పట్నాయక్ తెలిపారు. అధ్యాపకులు పి.రామకృష్ణ, గణపతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చింతామణి పూజలు

కవిటి, న్యూస్‌టుడే : ఉద్దానం ప్రజల ఆరాధ్యదైవం చింతామణి అమ్మవారికి మంగళవారం కవిటిలో విశేషపూజలు నిర్వహించారు. మొక్కులలో భాగంగా కవిటితో పాటు పరిసర గ్రామాల భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం నారాయణసేవ చేశారు. సాయంత్రం భజన కాలక్షేపం నిర్వహించారు.

ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: కొత్త పింఛను విధానాన్ని రద్దు చేసి, పాత విధానాన్ని కొనసాగించాలని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్.వి.అనంతాచార్యులు డిమాండు చేశారు. మంగళవారం సాయంత్రం ఇక్కడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయ సమావేశంలో ఈ ప్రకటన చేశారు. సీపీఎస్ విధానం రద్దు, డీఏ, పీఆర్సీ బకాయిల చెల్లింపు వంటి సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈమేరకు ఈ సమస్యలతో పాటు, నియోజకవర్గంలో విద్యాసమస్యలను ఇచ్ఛాపురం శాసనసభ్యుల ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లేందుకు తీర్మానించారు. సంఘం ప్రతినిధులు ఉమాశంకర్, సత్యమయ్య, దుర్గారావు, కృష్ణారావు, కేశవరావు, రాజు, సురేష్, పరసయ్య తదితరులు పాల్గొన్నారు.

గిరిపుత్రులకు వరం

● పాతపట్నం ఏకలవ్య పాఠశాల ప్రారంభం ● నేడు అధికారికంగా ప్రారంభోత్సవం



వైటీసీకి చేరుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

పాతపట్నం, న్యూస్‌టుడే: విద్యావకాశాలను అందిపుచ్చుకోవడంలో వెనుకబడి ఉన్నత విద్యను అందుకోలేని స్థితిలో నేడు గిరిజన గ్రామాల్లో చిన్నారులు ఉన్నారు. ప్రభుత్వ బడుల్లో అరకొర వసతులు, సాధారణ చదువులతో నెట్టుకొస్తున్నారు. అటువంటి వారికి కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో ఏకలవ్య పాఠశాలలను జిల్లాకు సమకూర్చడం ఒక వరంలాంటిది. జిల్లాలో మారుమూల గిరిజన మండలాలైన భామిని, మెళియాపుట్టి మండలాల్లో ఈ పాఠశాలలను మంజూరు చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే నాలుగు ఏకలవ్య పాఠశాలలను ప్రారంభించారు. ఈ ఏడాది మరో ఏడు పాఠశాలలను కేటాయించింది. బుధవారం తాత్కాలికంగా పాతపట్నంలోని వైటీసీ భవనాల్లో ఈ పాఠశాలను ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

విద్యాప్రగతికి ఉత్తమ ప్రోత్సాహం... ఆర్థికంగా వెనుకబడిన ఈ ప్రాంతంలో విద్యాప్రగతికి ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తోంది. అధునాతన సాంకేతిక పరిజ్ఞాన, అత్యుత్తమ విద్యను అందించేందుకు ప్రభుత్వం చొరవ చూపుతోంది. ఇందులో భాగంగా కేంద్రం ప్రభుత్వం ఒక్కో పాఠశాల భవనాలు, క్రీడా మైదానాలు, బోధనా పరికరాలతోపాటు పూర్తిస్థాయి సౌకర్యాలను కల్పించేందుకు రూ.16 కోట్లు కేటాయించారు. ఆయా మండలాల్లో స్థలాలను సైతం కేటాయించడం జరిగింది. భవిష్యత్తులో ఆయా భవనాలు నిర్మాణం పూర్తయినట్లయితే పాఠశాలలు సంపూర్ణంగా స్థాపిస్తారు. 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు విద్యాబోధన ఉంటుంది. ఇందులో మొదటి ఏడాది 5వ తరగతి రాష్ట్ర సిలబస్‌ను ప్రవేశపెట్టనున్నారు. వచ్చే ఏడాది నుంచి కేంద్ర సిలబస్, ఆంగ్ల మాధ్యమంతో పాటు సమగ్రమైన తరగతులను నిర్వహిస్తారు. ఇతర పాఠశాలల నుంచి ఒప్పంద పద్ధతుల్లో ఉపాధ్యాయుల నియామకం జరిగింది. గత నెల 27వ తేదీన సీతంపేటలో నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో 60 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. నేటి నుంచి ఆయా పాఠశాలల విద్యార్థులు తరగతులకు హాజరు కానున్నారు. భవనాల కొరత ఉన్నప్పటికీ వినియోగంలో ఉన్న యువ గిరిజన శిక్షణ కేంద్రాల్లో ఆయా వసతిని కల్పించారు. సుమారు 200 మందికి వసతిని కల్పించగల సామర్థ్యం కలిగిన భవనంలో ఏకలవ్య పాఠశాలలను ప్రవేశపెట్టారు.

ప్రారంభానికి ఏర్పాట్లు... పాతపట్నంలో వై.టీ.సీలో తరగతులను ప్రారంభించేందుకు సీతంపేట ఐ.టి.డి.ఎ. పీవో ఎల్.శివశంకర్ తగు చర్యలు తీసుకున్నారు. బుధవారం రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పాతపట్నం శాసన సభ్యుడు కలమట వెంకటరమణమూర్తిల చేతుల మీదుగా పాఠశాలను ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నారు. మంగళవారం జిల్లా నలుమూలల నుంచి ఎంపికైన విద్యార్థులు పాఠశాలకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతో చేరుకున్నారు. బుధవారం ప్రారంభమైన తరువాత ఇక్కడే తరగతుల నిర్వహణ, వసతిని ఉంటుందని కేంద్ర నిర్వాహకులు తెలిపారు.



ఉన్నత చదువు కోసం.. బైదలాపురం ఆశ్రమ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాను. ఇటీవల జరిగిన ప్రవేశ పరీక్షలకు హాజరై ఉత్తమ ఫలితాలు సాధించడంతో ఏకలవ్య పాఠశాలకు ఎంపికయ్యా. ఇంటర్మీడియట్ వరకు చదువుకునేందుకు మంచి అవకాశం లభించింది.

– బిడ్డిక బన్ని, 5వ తరగతి



వసతులు బాగున్నాయి.. ఆశ్రమ పాఠశాలలో చదువుకుని, ఏకలవ్య పాఠశాలలో చదువుకునేందుకు ఎంపికయ్యాను. పాతపట్నం భవనంలో వసతులు బాగున్నాయి. వాతావరణం ఆహ్లాదకరంగా ఉంది.

– జన్ని పూర్ణచంద్ర, 5వ తరగతి



తాత్కాలికంగా తరగతులను ప్రారంభం.. పాతపట్నం వై.టీ.సీ.లో ఏకలవ్య పాఠశాల తరగతులను నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. 3వ తేదీ నుంచి రాష్ట్ర సిలబస్‌ను ప్రారంభించేందుకు ఉపాధ్యాయులు, సిబ్బంది సిద్ధంగా ఉన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇతర పాఠశాలల నుంచి ఉపాధ్యాయ సిబ్బంది బదిలీపై ఇక్కడకు వచ్చారు.

– పేరాడ మన్మథరావు, ప్రిన్సిపల్, ఏకలవ్య పాఠశాల, పాతపట్నం

ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ వేటు

తాగి వచ్చినందుకు చర్యలు చేపట్టిన ఐటీడీఏ పీవో



పూతికవలస జీపీఎస్‌ను తనిఖీ చేస్తున్న ఐటీడీఏ పీవో శివశంకర్

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట మండలం పూతికవలస ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల(జీపీఎస్) ఉపాధ్యాయుడు జి.శ్రీరాములుదొరను సస్పెండ్ చేస్తున్నట్లు ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్ తెలిపారు. గ్రామంలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన పీవో శివశంకర్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ఉన్న విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ఇతరత్రా విషయాలను ఉపాధ్యాయుడు శ్రీరాములుదొరను అడిగారు. దీనిపై ఉపాధ్యాయుడు చెబుతున్న మాటలు తడబాటుగా ఉండడం, సరిగ్గా మట్లాడలేకపోవడాన్ని గుర్తించిన పీవో అనారోగ్య సమస్య ఏమైనా ఉందా, మద్యం తాగి వచ్చావా అంటూ ప్రశ్నించారు. అనుమానం వచ్చి పక్కనే ఉన్న శిక్షణ ఎస్సై రమణను వాసన చూడాలని ఆదేశించారు. ఉపాధ్యాయుడు మందు తాగి ఉన్నట్లు ఆయన తెలియజేయడంతో వెంటనే సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. తాను ఇలాంటి వాటిని సహించనని, ఉద్యోగాలు లేక ఎంతోమంది ఇబ్బందులు పడుతుంటే బాధ్యతాయుతమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ పాఠశాలకు మద్యం తాగి రావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతని స్థానంలో సీఆర్టీగా వేరే వారికి వేస్తామని, అతనికైనా ఉపాధి లభిస్తుందని పీవో పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి దృష్టికి సమస్యలు

దండులక్ష్మీపురం(పోలాకి), న్యూస్‌టుడే: పోలాకి మండలం దండులక్ష్మీపురం గ్రామంలో మంగళవారం జరిగిన 5వ విడత జన్మభూమి-మాఊరు గ్రామసభలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఎండీ ఎస్.బాలకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటా వ్యక్తిగత మరుగుదొడ్డి ఉండాలని, ఇందుకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకుని నిర్మించుకోవాలని సూచించారు. సభలో సర్పంచి డోల భాస్కరరావు ప్రస్తావించిన సమస్యలపై తాను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్తానన్నారు. పంచాయతీ పెద్దదైనందున ఎన్టీఆర్ గృహాలు అడిగారని, మంజూరయ్యే విధంగా తన వంతు కృషి చేస్తానన్నారు. విత్తనాలు కూడా ఇస్తామని, వీటికి రాయితీ ఉంటుందని, పంట దిగుబడులు తామే సంస్థ తరఫున కొనుగోలు చేస్తామన్నారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. తహసీల్దారు జెన్నా రామారావు, మండల ప్రత్యేకాధికారి దామోదర రావు, జిల్లా విత్తన సంస్థ అధ్యక్షుడు పి.బాలకృష్ణ, పాల్గొన్నారు.

ప్రజల ముంగిటకు ప్రభుత్వ యంత్రాంగం

మంత్రి కళా వెంకటరావు

లావేరు, న్యూస్‌టుడే: ప్రజల ముంగిటకు ప్రభుత్వ యంత్రాంగం వచ్చి సమస్యలు తెలుసుకొని ప్రణాళికాబద్ధంగా , పారదర్శకంగా సమస్యలు పరిష్కరించడానికే జన్మభూమి-మాఊరు ఉద్దేశమని మంత్రి కిమిడి కళా వెంకటరావు అన్నారు. మంగళవారం మంత్రి ఎచ్చెర్ల, లావేరు మండలాల్లోని జన్మభూమి-మాఊరు సదస్సుల్లో పాల్గొన్నారు. లోపెంట, లక్ష్మిపురం గ్రామాల సదస్సుల్లో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉత్తరాంధ్ర మూడు జిల్లాల్లో వ్యవసాయ విద్యుత్తు మోటార్లు, పంపు సెట్ల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జేసీ కె.వి.ఎన్.చక్రధరబాబు, మండల ప్రత్యేకాధికారి రత్నకుమార్, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి సనపల తిరుపతిరావు , స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



లోపెంటలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కళా వెంకటరావు

పాతాళంలోనే భూగర్భ మురుగునీటి వ్యవస్థ

● నిర్మాణ పనులకు రెండేళ్లుగా ఎదురు చూపులు ● నరసన్నపేటలో రూ.7 కోట్ల పనులపై నీలినీడలు

న్యూస్‌టుడే, నరసన్నపేట

జిల్లాలో తొలిసారిగా భూగర్భ మురుగునీటి వ్యవస్థను నరసన్నపేట మేజరు పంచాయతీలో రూపొందించేందుకు ప్రభుత్వం ఎంత ఉత్సాహపడిందో గానీ రెండేళ్లయినా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. మరోపక్క భూగర్భ మురుగునీటి వ్యవస్థను నిర్మిస్తున్నామంటూ మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టకపోవడంతో ఎక్కడ చూసినా మురుగుకూపాలు దర్శనమిస్తున్నాయి. దీంతో దోమల బెడదతోపాటు కుక్కలు, పందుల సంచారంతో ప్రజలు నిత్యం నానా అవస్థలు పడుతున్నారు. మేజరు పంచాయతీలో ఇప్పటి వరకు రూ.7 కోట్ల మేరకు రహదారుల నిర్మాణానికి ఖర్చు చేసి అన్ని వీధుల్లో సిమెంటు రహదారుల నిర్మాణం చురుగ్గా చేపడుతుండగా, భూగర్భ మురుగునీటి వ్యవస్థ నిర్మాణానికి రూ.7 కోట్ల నిధులు మంజూరైనా ఇంతవరకు అతీగతీ లేక చతికిలపడింది.

జిల్లాలో అతి పెద్ద మేజరు పంచాయతీగా గుర్తింపు పొందిన నరసన్నపేట నగరపంచాయతీగా రూపుదిద్దుకునేందుకు అడుగులు వేస్తుండగా, వీధుల్లో అధ్వానంగా తయారైన పారిశుద్ధ్యం ఇక్కడ పాలకులు, అధికారులు, ప్రజల చిత్తశుద్ధిని ప్రశ్నిస్తోంది. నరసన్నపేట మేజరు పంచాయతీ భూగర్భ మురుగు నీటి వ్యవస్థకు శ్రీకారం చుట్టాలన్న ప్రజాప్రతినిధుల లక్ష్యం నీరుగారిపోవడంతో పంచాయతీ ప్రజల ముందు ముఖం చాటేస్తున్నారు.



భూగర్భ మురుగునీటి వ్యవస్థ నిర్మాణం ఇలా

రెండేళ్లయినా కదలని పనులు...

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ 2016, మార్చి 21వ తేదీన జీవో ఆర్‌టీ సంఖ్య 282 ద్వారా నరసన్నపేట మేజరు పంచాయతీతో పాటు జలుమూరు మండలం సైరిగాం పంచాయతీల్లో భూగర్భ మురుగునీటి వ్యవస్థ, బద్రి- గొటివాడ రహదారి నిర్మాణాలకు మొత్తంగా రూ.9.85 కోట్లుతో పనులు మంజూరు చేసింది. ఇందులో రహదారి నిర్మాణంతో పాటు సైరిగాం గ్రామ పంచాయతీలో భూగర్భ మురుగునీటి వ్యవస్థ నిర్మాణాలు కూడా పూర్తయ్యాయి. అయితే రూ.7 కోట్లతో నరసన్నపేట మేజరు పంచాయతీలో భూగర్భ మురుగు నీటి వ్యవస్థ నిర్మాణ పనులు మాత్రం అతీగతీ లేదు. దాదాపు 140 వీధుల్లో 26 వేల మందికిపైగా జనాభా కలిగిన నరసన్నపేట మేజరు పంచాయతీలో ఎక్కడ చూసినా శిథిల కాలువలు, రహదారులపై మురుగుకూపాలు దర్శనమిస్తున్నాయి. ఈ నేపథ్యంలో భూగర్భ మురుగు నీటి వ్యవస్థ నిర్మాణంతో పట్టణం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్న నేతల ప్రయత్నం సాంకేతిక కారణాలతో బెడిసి కొడుతోంది. ఇన్నాళ్లు నెట్టుకొస్తున్నా పనులు ముందుకుసాగకపోవడంతో ప్రజా ప్రతినిధులకు మింగుడు పడడంలేదు.



నక్కవీధిలో మురుగుకాలువ తీరు

ఏడాది కిందటే పనులు ప్రారంభం...

భూగర్భ మురుగునీటి వ్యవస్థ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఏడాదిన్నర కిందటే శ్రీరాంనగర్‌లో పనులు ప్రారంభించారు. అనంతరం పలు మార్లు ముంబయి, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు చెందిన ఇంజినీర్లు కూడా వచ్చి పరిశీలించారు. ఇక్కడ మురుగునీటిని ఎటువైపు ఎలా తరలించాలి, ఎక్కడ శుద్ధి చేయాలి తదితర అంశాలపై పరిశీలించి వెళ్లారు. ఇంత హడావుడి జరిగినా పనులు మాత్రం కదలలేదు.



ఛిద్రమైన మురుగు కాలువ



ఇందిరానగర్ కాలనీలో పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, ఇంజినీర్లు

సీవోటీ వైపు చూపులు...

భూగర్భ మురుగునీటి వ్యవస్థ నిర్మాణానికి గుత్తేదారును ఖరారు చేసినప్పటికీ పనులు చేపట్టలేదు. పనులకు సంబంధించి ధరల విషయంలో మెలిక రావడంతో మళ్లీ కమిషనర్ ఆఫ్ టెండర్సు (సీవోటీ)కి ప్రతిపాదించారు. సీవోటీ నుంచి అమోదం లభిస్తే గానీ గుత్తేదారు పనుల ఒప్పంద ప్రక్రియ సాగదు. ఇలా పనుల్లో తాత్సారం చోటుచేసుకుంది. సైరిగాంలో పనులు చకచకా సాగుతుండగా, నరసన్నపేటలో పనుల ప్రారంభంపై సందిగ్ధత నెలకొంది.

టెండర్లు ఖరారయ్యాయి...

భూగర్భ మురుగునీటి వ్యవస్థ నిర్మాణ పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ గతేడాదిలోనే పూర్తయింది. అయితే కొన్ని సాంకేతిక కారణాలతో పనుల నిర్వహణలో జాప్యం వచ్చింది. త్వరలో పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. సీవోటీ నుంచి ఆమోదం లభించిన వెంటనే పనులు త్వరిత గతిన పూర్తి చేస్తాం.

–రామం, డీఈఈ, పంచాయతీరాజ్‌శాఖ

హత్యా? ఆత్మహత్యా?

● యువకుడి మృతితో కలకలం

● ఉరి వేసుకున్న స్థితిలో గుర్తింపు

● హత్య చేశారని బంధువుల ఆరోపణ

రాజాం, న్యూస్‌టుడే: ఉరి వేసి ఉన్న యువకుడి మృతదేహాన్ని మంగళవారం గుర్తించారు. నీలగిరి తోటలో శవమై కనిపించాడు. ఇది ముమ్మాటికీ హత్యేనని బంధువులు ఆరోపణ చేయడంతో పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రాజాం సీఐ వేణుగోపాలరావు, మృతుని బంధువులు చెప్పిన వివరాలు ప్రకారం..

రాజాం మండలం గురవాం గ్రామానికి చెందిన పాలవలస రాజ్‌కుమార్ (20) నీలగిరిలో తోటలో ఉరి వేసుకున్నట్లు స్థానికులు మంగళవారం ఉదయం గుర్తించారు. మృతుడు గ్రామం సమీపంలోని ఒక ప్రైవేటు పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. సోమవారం స్నేహితులతో కలిసి తిరిగాడు. మద్యం అలవాటు ఉండడంతో వారితో కలిసి మద్యం తాగినట్లు చెబుతున్నారు. సోమవారం రాత్రి 7 గంటల సమయంలోనూ వీరు మద్యం తాగినట్లు చెబుతున్నారు. సోమవారం రాత్రి 8 గంటల సమయంలో రాజ్‌కుమార్‌కు తల్లి సావిత్రమ్మ ఫోను చేస్తే వచ్చేస్తానని చెప్పినట్లు తెలిసింది. తెల్లారేసరికి కుమారుడు విగతజీవిగా కనిపించడంతో కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. చేతికందిన ఒక్కగానొక్క కుమారుడు తిరిగి రానిలోకాలకు వెళ్లిపోవడంతో ఇక నాకు దిక్కెవరంటూ రోధిస్తోంది. తండ్రి గజేంద్ర 8 ఏళ్ల కిందట మృతి చెందడంతో కుమారుడే అన్నీ చూసుకుంటున్నాడు. అక్క రాజేశ్వరికి వివాహం చేసేందుకు నిర్ణయించినట్లు చెబుతున్నారు. ఇంతలోనే ఇలా జరిగిపోయిందని వీరు తీవ్ర ఆవేదన చెందుతున్నారు.



మృతదేహం వద్ద బంధువుల రోదన

అంతటా విషాదం: సంఘటన స్థలానికి పెద్ద ఎత్తున గ్రామస్థులు, బంధువులు, స్నేహితులు తరలివచ్చారు. మృతిపై విభిన్న వాదనలు, అనుమానాలు వ్యక్తం చేశారు. ఉరివేసుకున్న నీలగిరి చెట్టు, ఉరికి ఉపయోగించిన తాడు అనుమానాలకు తావిస్తున్నట్లు వీరు చెబుతున్నారు. సంఘటన స్థలం వద్ద మద్యం సీసాలు పడి ఉన్నాయి. దీనిపై పోలీసులకు సమాచారం అందించడంతో రాజాం సీఐ వేణుగోపాలరావు ఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. పోలీసులు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. అక్రమ సంబంధం కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రాజాం ప్రభుత్వాసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వేణుగోపాలరావు తెలిపారు.



పాలవలస రాజ్‌కుమార్ (పాతచిత్రం)

ఎలుగు దాడిలో కిరాణా దుకాణం ధ్వంసం

అక్కుపల్లి, (వజ్రపుకొత్తూరు): మండలంలోని అక్కుపల్లిలో గత వారం రోజులుగా ఎలుగుబంట్లు జోరుగా సంచరిస్తున్నాయి. ప్రాణభయంతో ప్రజలు బయటకు తిరగలేని పరిస్థితి. తోట పనులకు వెళ్లలేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. గత మూడు రోజులుగా వేర్వేరు ఇళ్లల్లో వంట సామగ్రిని ధ్వంసం చేసిన సంగతి విధితమే. మంగళవారం తెల్లవారుజామున ఊరు మధ్యనున్న అంబటి జయలక్ష్మి కిరాణాదుకాణం తలుపును ఎలుగుబంటి ధ్వంసం చేసింది. దుకాణంలోని సామగ్రి కిందకు లాగి చిందరవందర చేసి, నూనె పొట్లాలను తాగేసినట్లు బాధితురాలు వాపోయింది. మడ్డు నారాయణమ్మ ఇంటి పెరట్లో సామగ్రి ధ్వంసం చేసినట్లు ఆవేదన వ్యక్తంచేసింది. ఎలుగు సంచారంతో అవస్థలు పడుతున్నా అటవీశాఖాధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు మండిపడ్డారు. జిల్లా అటవీశాఖాధికారులకు జన్మభూమి ద్వారా ఫిర్యాదు అందించినట్లు సర్పంచి హైమావతి చెప్పారు.

నమ్మించి.. మోసగించి..

కొత్తూరు, న్యూస్‌టుడే: మాయమాటలు చెప్పి నమ్మించి పెళ్లి చేసుకొని తీరా మోసం చేసిన సంఘటన కొత్తూరు మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై విజయకుమార్ తెలియజేసిన వివరాలమేరకు.. రెల్లివీధికి చెందిన సుమను ఒడిశాలోని విస్తల గ్రామానికి చెందిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి జయరాం ప్రేమించి, పెళ్లి చేసుకున్నాడు. తీరా కులం అడ్డం వచ్చిందని ముఖం చాటేశాడు. సుమ ఫిర్యాదు మేరకు ఎస్సీ, ఎస్టీ అత్రాసిటీ యాక్టు కింద కేసు నమోదు చేసి, బాధ్యుడిపై చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

ప్రతిభ

BANK EXAMS
GENERAL AWARENESS

★ Bank of Maduhra Limited merged with .... **A: 2**
1) HDFC bank 2) ICICI
3) Andhra Bank 4) Bank of Baroda 5) Axis Bank

★ Which Bank merged with Oriental Bank of Commerce in 2004? **A: 3**
1) Bank of Calcutta 2) Bank of Rajasthan
3) Global Trust Bank Limited 4) Bank of Upper Shimla
5) Bank of Maharashtra

Present CEO of NCDEX is ...?



Writer: Veeraswamy. A
Subject Expert

1. PCA framework initiated by RBI to monitor certain performance indicators of the banks. In this context, PCA stands for ....
1) Prompt Corrective Action
2) Punitive Corrective Action
3) Punish Corrective Action
4) Punctual Corrective Action
5) Preference Coercive Action

2. Prompt Corrective Action is triggered by RBI when banks breach certain regulatory requirements like CRAR , ROA and NPA. In this context, CRAR, ROA and NPA stand for ....
1) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
2) Capital to Risk (Weighted) Assets Ratio, Rotation On Assets and Non-Performing Assets
3) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Notable-Performing Assets
4) Capital to Random (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
5) Capital to Risk (Weighted) Assets Ratio, Ruin Of Assets and Non-Performing Assets

3. On 20th December 2017, RBI puts Bank of India under Prompt Corrective Action. Who is the present MD & CEO of Bank of India?
1) Rajanish Kumar
2) Usha Ananthasubramanian
3) Aditya Puri 4) M.K.Sharma
5) Dinabandhu Mohapatra

4. The Non-Executive Chairman of Bank of India is ....
1) Ravi Venkatesan 2) Ashwani Kumar
3) T.C. Venkat Subramanian
4) T C A Ranganathan 5) G. Padmanabhan

5. Which among the following bank so far not cover under Prompt Corrective Action by 20th December 2017?
1) IDBI 2) UCO bank
3) State Bank of India 4) Dena Bank
5) Central Bank of India

6. On 22 December 2017, Loksabha was informed by Shiv Pratap Shukla that 'the amount lost on account of frauds during 2016-17 was Rs 16,789 crore' in banks and select financial institutions. In this context, who is Shiv Pratap Shukla?
1) Chairman , SEBI
2) Chairman,Economic Advisory Council to the Prime Minister
3) Finance Secretary
4) Deputy Governor, RBI
5) Union Minister of State for Finance

7. By the end of September 2017, as government informed Loksabha, the Gross Non-performing Assets (NPAs) of banks crossed ....
1) Rs 6.50 lakh crore 2) Rs 8.50 lakh crore
3) Rs 9.50 lakh crore 4) Rs 5.50 lakh crore
5) Rs 10.50 lakh crore

8. HDFC Bank's Artificial Intelligence (AI) - based chatbot is ....
1) Inka 2) Laxmi100 3) Eva
4) Trail 5) GoogBot

9. Shashi Arora stepped down as the CEO and Managing Director of .... after controversy over Aadhaar e-KYC
1) India Post Payment Bank
2) Vodafone M-Pesa 3) FINO PayTech
4) Airtel Payments Bank
5) Paytm Payment Bank

10. CCEA (Cabinet Committee on Economic Affairs) SCBTS scheme of Rs.1300 crore for Capacity Building in ....
1) Leather Sector
2) Information Technology
3) Textile Sector 4) Jute Industry
5) Coal Sector

11. Cabinet Committee of Economic Affairs (CCEA) headed by ....
1) Finance Minister 2) Governor, RBI
3) Prime minister of India
4) Minister of State for Finance
5) Minister of Corporate Affairs

12. SEBI raised the investment limit for FPIs in Central Government securities. The term FPI stands for ....
1) First Portfolio Investors
2) Front Portfolio Investors
3) Foreign Position Investors
4) Foreign Portfolio Investors
5) Folio Portfolio Investors

13. World Bank committed $125 million loan to India for the STRIVE scheme. STRIVE stands for ....
1) Skills Suggestion for Industrial Value Enhancement
2) Skills Strengthening for Industrial Vote Enhancement
3) Skills Strengthening for Industrial Value Enhancement
4) Skills Strengthening for Initiation Value Enhancement
5) Skills Store for Industrial Value Enhancement

14. Which Bank announced signing MOU with Sahaj e-Village for extending its banking service in remote areas through Business Correspondent Agent (BC) model?
1) Karnataka Bank
2) Kotak Mahindra Bank
3) AU Small Finance Bank
4) Bank of Baroda
5) Equitas Small Finance Bank

15. RBI imposed a penalty of Rs. 5 crore on .... for non-compliance with its directions on 'Cheque Purchase or Discounting, Bill Discounting, and KYC' norms on 12th December 2017?
1) SBI 2) Union Bank of India
3) Syndicate Bank 4) Bank of India
5) Kotak Mahindra Bank

16. HDFC Realty and HDFC Developers acquired by .... for Rs.357 crore
1) UBER 2) Paytm 3) Quikr
4) OLA 5) Amazon

17. Finance Minister on 7 December 2017 said that FDRI Bill protects the rights of depositors of the banks. In this context, FRDI Bill stands for ....
1) Financial Resolution and Deposit Insurance Bill
2) Financial Revolution and Deposit Insurance Bill
3) Financial Resolution and Deposit Investigation Bill
4) Fund Resolution and Deposit Insurance Bill
5) Financial Reduction and Deposit Insurance Bill

18. Bhavantar Bhugtan Yojana (Price deficit financing scheme) launched by which state?
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Bihar 4) Arunachal Pradesh 5) Goa

19. In Bhavantar Bhugtan Yojana, Madhya Pradesh Government would pay the farmers the difference between modal rate (the average prices in major mandis) and the MSP for the kharif crops if the latter prices could not be fetched by them. In this context, MSP stands for ....
1) Minimum Slow Price
2) Model Support Price
3) Minimum Standard Price
4) Minimum Support Price
5) Maximum Support Price

20. National Investment and Infrastructure Fund (NIIF) inks pact worth .... with Abu Dhabi Investment Authority
1) $2 billion 2) $1.5 billion 3) $3 billion
4) $1 billion 5) $1 million

21. NIIF is a fund created by the Government of India for enhancing infrastructure financing in the country. Present CEO of NIIF is.......?
1) Rajiv Dhar 2) Srinivas Jain
3) Subramanayam Amara 4) Sujoy Bose
5) Saurabh Jain

22. USA central bank raised the bench mark interest rate to 1.25 % - 1.5 % recently. Present chair person of the US Federal Reserve is.......
1) Janet Yellen 2) Jim-Yong-Kim
3) Christine Lagarde 4) Suma Chakrabarti
5) Werner Hoyer

23. The deadline for linking Aadhaar with financial investments/ instruments extended till ....
1) March 1, 2018 2) January 31, 2018
3) December 31, 2018 4) April 30, 2018
5) March 31, 2018

24. Which among the following became the first-ever broking arm of a bank to take membership of a commodity exchange by registering itself with NCDEX on 4 December 2017?
1) HDFC Securities
2) Kotak Mahindra Securities
3) Axis Securities 4) ICICI Securities
5) SBI Securities

25. National Commodity & Derivatives Exchange Limited (NCDEX) is an online multi commodity exchange. It was incorporated in ....
1) 2000 2) 1999 3) 2010 4) 2003 5) 2012

26. Where is the headquarters of NCDEX?
1) Delhi 2) Pune 3) Mumbai
4) Kolkata 5) Hyderabad

27. Present CEO of NCDEX is ....
1) Samir Shah 2) Sujay Bose
3) T.S.Vijayan 4) Santosh Kumar Gangwar
5) Arun Jaitley

28. Punch line of NCDEX is ....
1) Pragati Ka Solid Exchange
2) Experience The New
3) The edge is Efficiency
4) Stock of the Nation
5) Reap The Opportunity

29. Government of India engaged which bank to enable online payments at 470 mandis integrated with national portal of electronic National Agriculture Market (e-NAM)?
1) HDFC bank 2) ICICI bank
3) United bank of India 4) Yes bank
5) Bank of Baroda

30. World Bank and .... releases the Financial Sector Assessment (FSA) and Financial System Stability Assessment (FSSA) respectively.
1) AIIB 2) ADB 3) IMF
4) NDB 5) US Federal Bank

31. Union government on 30 October 2017 set up Alternative Mechanism panel, to consider and oversee mergers among the country's 21 state-run banks. The panel headed by ....
1) Arun Jaitley 2) Urjith Patel
3) P. Radhakrishnan 4) Shiv Pratap Shukla
5) Rajiv Shukla

32. Which committee in 1991 recommended that the actual numbers of public sector banks need to be reduced?
1) Y.V.Reddy 2) Raja Challiah
3) M. Narasimham 4) Bimal Jalan
5) Manmohan Singh

33. In 2014, which committee suggested that government either merge or privatize state-owned banks?
1) Chidambaram 2) Rangarajan
3) Usha Thorat 4) P.J.Nayak
5) Syamala Gopinath

34. Which Bank merged with Kotak Mahindra Bank in 2014?
1) ICICI Bank 2) Axis Bank
3) ING Vysya 4) Indus Ind Bank
5) Karnataka Bank Limited

35. In 2010, which Associate of SBI merged with SBI?
1) State Bank of Hyderabad
2) State Bank of Mysore
3) State Bank of Patiala
4) State Bank of Indore
5) State Bank of Bikaner and Jaipur

36. State Bank of Saurashtra merged with which bank in 2008?
1) Bank of Baroda 2) Bank of Saurashtra
3) ICICI Bank 4) SBI
5) Union Bank of India

37. RBI has discretionary powers to approve the voluntary amalgamation of two banking companies under the provisions of .... of the Banking Regulation Act, 1949.
1) Section 32A 2) Section 14A
3) Section 44A 4) Section 34A
5) Section 4A

Answers

1-1	11-3	21-4	31-1
2-1	12-4	22-1	32-3
3-5	13-3	23-5	33-4
4-5	14-3	24-3	34-3
5-3	15-3	25-4	35-4
6-5	16-3	26-3	36-4
7-2	17-1	27-1	37-3
8-3	18-2	28-1	
9-4	19-4	29-2	
10-3	20-4	30-3	

ఏపీ టెట్
ENGLISH METHODOLOOGY

METHODS OF TEACHING ENGLISH
APPROACHES, METHODS AND TECHNIQUES

'A language teaching method is a single set of procedures which teachers are to follow in the class room. Methods are usually based on a set of beliefs about the nature of language and learning.'

- DAVID NUNAN (2003)

There are variety of terms which are sometimes used interchangeably in the same sense. Method, approach and technique are the terms that have created a lot of confusion in the minds of teachers of language. It is worthwhile to define these terms before the discussion of different methods, approaches and techniques can be taken up.

Teaching is a continuous process. In the process of teaching and learning careful selection of a method or approach is significant. A good teacher always in search of a good method or approach for his/her successful teaching. In fact the selection of a right method or approach paves the way for efficient learning.

ప్రతిభ

Oral fluency is the hall mark of...?



Writer:
Sk. Rahamatulla
Subject Expert

DIRECT METHOD

'A language could best be taught By using it actively in the class room' -Franke

METHOD
1. An overall procedure for an orderly presentation of language material.
2. Concerned with 'How to teach'?
3. Involves selection, grading, presentation and repetition of instructional material.
Eg: GT Method, Direct Method, Bilingual Method.

APPROACH
1. Refers to the nature of language.
2. It is axiomatic
3. Needs no support to justify its effectiveness.
4. States a point of view or philosophy or an assumption.
Eg: Structural Approach, Communicative Approach

TECHNIQUE
1. Refers to a class room device, a trick or strategy to achieve the objective of teaching.
2. It is implementational.
Eg: Using flash cards, Using substitution tables, Language games etc

METHODS OF TEACHING ENGLISH
GT- METHOD

★ This method was mainly advocated by the German scholars Johann Seidenstucker, Karl Plotz, HS OllenDorf and Johann Meidienger
★ Grammar is believed to be the starting point of instruction

Characteristic features:
★ Also known as Classical method/ Prussian method (USA).
★ Foreign phraseology can be learnt through translation.
★ Word-for word translation is the focus.
★ Vocabulary is taught through bilingual list.
★ Grammar is taught deductively (Rules first-Examples next).
★ Structures of English are learnt by comparing and contrasting with that of mother tongue.
★ Priority is given to accuracy and completeness of sentences.

Advantages:
★ Establishes a bond between foreign phraseology (new ideas) and mother tongue (old ideas). Proceeds from known to unknown.
★ Not required by the teacher to use sophisticated or extensive A.V.Aids.
★ Rapid expansion of vocabulary is possible.

Limitations:
✪ Literal translation (word for word translation) ruins the sense and sometimes becomes ridiculous.
✪ Natural order of language learning (LSRW) is not followed. The teacher takes up reading first followed by writing.
✪ No scope for the students to learn English quickly, the mother tongue influence becomes the hurdle.
✪ Oral practice is neglected.

Characteristic features:
★ Establishes a direct bond between word, idea and experience.
★ Translation in every form is banished from the class room.
★ Attaing oral fluency (speech training) is the prime focus.
★ Vocabulary is taught by means of objects/ natural context.
★ Grammar is taught inductively (Examples first Rules-next)
★ Unit of teaching is a sentence.
★ Extensive use of AV aids.

Advantages:
★ Makes the pupils think in English.
★ Cramming of words is discouraged (memorisation).
★ An English atmosphere is created in the class room.

Limitations:
✪ Concentrates on oral aspect of language learning and ignores reading and writing.
✪ Laborious method as it needs lot of preparation by the teacher.
✪ Complete banishment of use of M.T is not possible.
✪ According to Thomson & Wyatt we cannot for bid the child to think in his mother tongue.
✪ Expensive method as it needs lot of AV Aids.

Bilingual method

★ Invented by Professor C.J. Dodson of Wales University.
★ Mother tongue is used to activate the target language by the teacher.
★ A mid way approach between GT- Method and Direct Method.

Characteristic Features:
★ Mother tongue equivalents of English words are told to the class.
★ Rules of grammar are not taught separately.
★ Word for word translation is not done by the teacher. When the meaning of a word is difficult to explain it is translated into mother tongue.
★ The use of mother tongue is made only at the initial stages. This practice is dropped as soon as students develop sufficient vocabulary of foreign language.
★ Sentence is the unit of teaching.

Advantages:
★ Less expensive than direct method.
★ Not necessary to use costly aids.
★ Easy for the language teacher to deal with a heterogeneous class.

Limitations:
✪ Careless handling of this method would end up as GT method.
✪ May be suitable for adult learners.
✪ Students are likely to develop an undesirable habit of language mix ups that may last long.

Dr. West's New Method

'Learning to read a language is by far The shortest road to speak and write it.'

- Dr.West

★ This method is also known as Reading method or Text Book method.
★ Dr. M.P.West, the former Director of Education and Principal of Training College in Bengal in Pre Independent India was the propounder of this method.
★ Dr.West says 'the bilingual child does not so much need to speak his second language (English) but rather to read it.'

Characteristic features:
★ A revolt against Direct method.
★ As there are more chances of hearing in correct English for the Indian students, this method therefore envisages emphasis on 'Reading skills'.
★ It gives due importance to Text Books and Readers.
★ Permits the use of mother tongue wherever necessary.
★ Dr.West laid emphasis on silent Reading.

Advantages:
★ Reading helps to make the writing easy.
★ It helps to increase the vocabulary of the students.
★ This method is economical in terms of time and money.

Limitations:
✪ Dr.West's notion that ability to read should be developed before developing the ability to speak does not seem sound because reading has some inner speech in it.
✪ Emphasis on reading rather than speech is against the Psychological principle that we always learn a new language by first speaking it.

TOTAL PHYSICAL RESPONSE

★ Total Physical Response is established by James Asher, an experimental Psychologist.
★ Listening comprehension plays a vital role in language learning.

Characteristic features:
★ Learners learn by doing things.
★ Imperative drills (command) make the learners to acquire the language.
★ This method believes in the fact that children develop Listening competence before they gain speech and expression.
★ This method believes in the Psychological principle advocated by Jean Piaget who holds that child acquires language through motor movement.
★ Grammar is taught inductively.

Advantages:
★ Practice in the target language makes young children speak. Adhering to instructions (following commands) paves the way to acquire the target language.
★ Learning is made permanent as it is experienced.
★ It is more enjoyable and less stressful.

Limitations:
✪ The whole of language cannot be taught through commands.
✪ It is difficult to teach Reading and writing skills through TPR.

MODEL QUESTIONS

1. Oral fluency is the hall mark of ....
1) GT method 2) Direct method
3) Bilingual method 4) Dr.West's method

2. 'Imperative drills in the class room'- is the chief tenet of ....
1) Direct method 2) Reading method
3) Prussian method 4) TPR

3. The learners cannot be confident in speech in the target language when the teacher seeks to adopt ....
1) GT method 2) Direct method
3) TPR 4) Bilingual method

4. To make students speak and write fluently and accurately in the target language is the basic idea of ....
1) Bilingual method 2) Direct method
3) GT method 4) Reading method

5. A reaction to GT method is ....
1) TPR 2) Bilingual method
3) Prussian method 4) Direct method

6. 'Learning to read a language is by far the shortest road to speak and write' applies to ....
1) Dr.West's New method 2) TPR
3) Direct method 4) GT method

7. The restricted use of M.T by the teacher is the principle of ....
1) GT method 2) Prussian method
3) Bilingual method 4) Reading method

8. Use of bilingual lists to teach vocabulary prevails in ....
1) Reform method
2) Prussian method
3) Text Book Method
4) Total Physical method

Answers

1-2 2-4 3-1 4-2 5-4 6-1 7-3 8-2

నకిలీ పట్టాదారు పాసుపుస్తకాలతో బ్యాంకు రుణాలు..?



బ్యాంకు సిబ్బందితో సమీక్షిస్తున్న మేనేజర్ అనూషా రాజ్‌కుమార్

■ కెనరాబ్యాంకు రుణాల్లో అక్రమాలు

నరసన్నపేట, న్యూస్‌టుడే: పట్టాదారు పాసుపుస్తకాల్లో అక్రమాల నివారణకు ప్రభుత్వం పలు నూతన విధానాలు అవలంబిస్తుండగా, ఇంకా నకిలీ పట్టాదారు పాసుపుస్తకాలు చెలామణి అవుతున్నట్లు సమాచారం. తాజాగా స్థానిక కెనరా బ్యాంకులో కొందరు నకిలీ పట్టాదారు పాసుపుస్తకాలతో రుణాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. నకిలీ పాసుపుస్తకాలు చూపి బ్యాంకులో రుణాలు పొందినట్లు బ్యాంకు అధికారులు గుర్తించారు. అయితే ఈ విషయమై స్పష్టం చేయడం లేదు. పైగా చర్యలకు బ్యాంకు ఉన్నతాధికారులను కోరినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా సంతబొమ్మాళి మండలానికి చెందిన పలువురు ఇలా బ్యాంకుకు బురిడీ కొట్టించినట్లు తెలుస్తోంది. బ్యాంకులో రుణాలు ఇప్పిస్తామని కొందరు మాయమాటలు చెబుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అటువంటి వారి మాటలు నమ్మవద్దని స్థానిక కెనరాబ్యాంకు మేనేజర్ అనూషా రాజ్‌కుమార్ సూచించారు. కొందరు బ్యాంకు రుణాలు ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి మోసగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అటువంటి వారి మాటలు నమ్మవద్దని ఆమె సూచించారు. రుణాలు కావాల్సినవారు నేరుగా బ్యాంకు కార్యాలయానికే సంప్రదించాలన్నారు. ఆమె వెంట బ్యాంకు అధికారులు ప్రీతి, సుధ, విశ్వేశ్వర రావు తదితరులున్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఏ నక్షత్రంవారు ఏయే వ్యాపారాలు చేస్తే లాభదాయకం...?, మానసిక ప్రశాంతతకు వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆదిత్య 369 (బాలకృష్ణ, మోహిని).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': మసాలా వంటలు 'చింతకాయ చికెన్', 'గ్రీన్ మసాలా ఫిష్', కారం కారంగా "పొటాటో ఎగ్ఆమ్లెట్", చెఫ్స్ స్పెషల్ 'ఆవకాయ మటన్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00	జబర్దస్త్ రిమిక్స్
01:00	మహాతల్లి రిపీట్
01:15	ఫ్రూట్స్ రిపీట్
01:30	పటాస్ రిపీట్
02:00	అల్లరే అల్లరి రిపీట్
02:30	సరదాగా కాసేపు రిపీట్
03:00	తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30	క్రేక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:30	నా షో నా ఇష్టం రిపీట్
05:00	జిల్ జిల్ జిగా
06:00	అమృతం రిపీట్
06:30	ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి 07:30	తారక్ మామా అయ్యోరామ
08:00	అల్లరే అల్లరి
08:30	సరదాగా కాసేపు
09:00	పటాస్
10:00	అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
10:15	పిట్టగోడ
10:30	సినిమా చూపిస్త మావ రిపీట్
11:30	ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్2 (ఉ. 6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 6:00, రా. 10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 6:30, రా. 10:00)
- ★ అమృతం: సూపర్ ఎగ్స్ (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (ఉ. 9:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (మ. 2:00, రా. 7:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (ఉ. 10:00)
- ★ సుఖజీవనం (మ. 2:30, రా. 9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్ళో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (ఉ. 10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (మ. 3:00, రా. 9:00)
- ★ డా. ఈటీవీ: మధుమేహం (ఉ. 11:00)
- ★ డా. ఈటీవీ: ENT (ఉ. 11:15)
- ★ డా. ఈటీవీ: క్యాన్సర్ కేర్ (మ. 3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవీ: దంత సంరక్షణ (మ. 3:45, రా. 7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: గృహప్రవేశం (మోహన్‌బాబు, జయసుధ) 10-00: మార్నింగ్ షో: విచిత్ర వివాహం (గుమ్మడి, భానుమతి)

మధ్యాహ్నం: 1-00: మాట్నీ: రాజేంద్రుడు–గజేంద్రుడు (రాజేంద్రప్రసాద్, సౌందర్య)

సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: మొగుడుగారు (వినోద్‌కుమార్, రోజా)

రాత్రి: 7-00: ఫస్ట్ షో: అదృష్టవంతులు (ఏఎన్నార్, జయలలిత) 10-00: సెకండ్ షో: మంచుపల్లకీ (చిరంజీవి, సుహాసిని).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్ప్రౌట్స్ చపాతీ ఛాట్ & గోధుమగడ్డి పుట్టగొడుగుల ఉప్మా, **ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో** - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, **ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్)** - అవలక్కి ఎర్రియప్ప, **ఉ.9.30: సూపర్ భీమ్** - గేమ్ షో, **ఉ.11.00: గోరుముద్దలు** - రాగి అండ్ ఓట్స్ ఇడ్లీ, **ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు)** - అల్లం స్మూతీ, **ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్"** - ఉసిరి కొబ్బరికాయ అన్నం & గుమ్మడికాయ దప్పలం, **మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్)** - మసాలా ఎనగై, **మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్** - టూటీ ఫ్రూటీ కేక్, **మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్** - వెజిటబుల్ జ్యూస్ పిప్పి తో రోటి, **మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్** - వేరుశెనగ బఠానీల ఛాట్, **మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్)** - కొలంబి పాపిటో టెట్రాలో & శాలి బోటి, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** పచ్చి కందుల చికెన్ కర్రీ, **మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్** - చాకో చిప్ కుకీస్ & పొటాటో స్ట్రిప్స్, **మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ** - పెరుగు మిర్చి మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, **మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్"** - మసాలా బఠానీ, **మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్** - స్ట్రాబెర్రీ జెల్లీ & స్పైసీ మింట్ యోగర్ట్, **మ.3.30: షాహీ దక్కని** - తుటక్ & తల్వా ముర్గ్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^{0}, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, గొల్లపూడి, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం 03-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, కామారెడ్డి, కామారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీసంగతి, 08-00 ఈటీవీ 360^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 03-01-2018

SVBC: **ఉదయం:** 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 శ్రీకృష్ణ ఆలయదర్శిని, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం (ప్రణయకాల ఉత్సవం - తిరుమల), 05-00 లైవ్ ప్రణయకాల ఉత్సవం - తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - ప్రసన్న సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీలలితాసహస్రం, 06-30 హనుమాన్‌చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీకనకధారాస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 09-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 4-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధారాస్తోత్రం, 5-30 హనుమాన్‌చాలీసా, 6-00 శ్రీలలితాసహస్రం, 7-00 భక్తివిశేషాలు, 7-30 అమృతకలశం, 8-00 అయ్యప్ప పడిపూజ, 08-30 శ్రీమద్భగవద్గీత, 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

జీ తెలుగు: **ఉదయం:** 07-00 టెలీషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: సైనికుడు, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌సెలబ్రిటి ఛాలెంజ్ ఇంటర్‌నేషనల్ రీరన్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్),11-00 రారండోయ్ వేడుకచేద్దాం (రిపీట్).

మా: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: అతడు, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 దసర వచ్చిందయ్య (రిపీట్).

జెమిని: **ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: పెళ్లిచేసుకుందాం, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: ఆర్య, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జైజై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక- డబుల్ డోస్, 10-30 సినిమా: నేనున్నాను.

HBO: **ఉదయం:** 06-00 మ్యూనిక్, 08-47 ది ఎకౌంటెంట్, 11-00 ట్రాన్స్‌ఫార్మర్స్: డార్క్ ఆఫ్ ది మూన్, **మధ్యాహ్నం:** 01-47 టవర్ ఆఫ్ డెత్, 03-25 బీతోవెన్, **సాయంత్రం:** 05-01 ఐరన్ మ్యాన్, **రాత్రి:** 07-12 ది టుక్సెడో.

రాగి పంటలో సస్యరక్షణ

ఈ సీజన్‌లో రైతులు సాగు చేసిన రాగి పంటను పురుగులు, తెగుళ్లు ఆశించి నష్ట పరుస్తున్నాయి. నివారణకు ఊటుకూరు ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ ఎ. వీరయ్య, వి. శిల్పకళ సూచనలు.



అగ్గి తెగులు

గులాబి రంగు పురుగు: ఇది సజ్జ, కొర్ర పంటలను కూడా ఆశిస్తుంది. బాగా ఎదిగిన లార్వాలు లేత గులాబిరంగులో ఉంటాయి. లార్వాలు కాండాన్ని తొలిచి సొరంగాలు చేసి లోపలి భాగాలను తినడంతో మొవ్వు ఎండిపోతుంది. పంటను కంకి దశలో ఆశిస్తే అవి తెల్ల కంకులుగా మారుతాయి. లార్వా పురుగులు ఒక మొక్క నుంచి ఇంకొక మొక్కకు పాకి నష్టపరుస్తాయి. దీని నివారణకు, పురుగు ఆశించిన మొక్కలను గుర్తించి ఏరివేయాలి. అవసరాన్ని బట్టి ఒకటి, రెండు శాతం మొక్కల్లో పురుగు ఆశించినప్పుడు క్లోరోపైరిఫాస్ 2.5 మి.లీ, లీటరు నీటికి చొప్పునకలిపి పిచికారి చేయాలి.

అగ్గి తెగులు: ఈ తెగులు నారు మడిలోను, తరువాత నాటిన పంటను ఆశిస్తుంది. ఎదిగిన మొక్కల ఆకులు కణుపులు, వెన్నులపైన దారపు కండె ఆకారంలో మచ్చలు ఏర్పడతాయి. ఈ మచ్చల చుట్టూ ఎరుపు గోధుమరంగు అంచులు ఉంటాయి. కణుపులపై తెగులు ఆశిస్తే కణుపులు విరగుతాయి. వెన్నుపై ఆశిస్తే గింజలు తాలుగా మారుతాయి. దీని నివారణకు పంట పొలాల్లో కలుపు మొక్కలు లేకుండా చూడాలి. ముందు జాగ్రత్త చర్యగా విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. ఈ తెగులును తట్టుకునే రత్నగిరి, శ్రీచైతన్య, భారతి రకాలను ఎంపిక చేసుకోవాలి. మొక్కలపై అక్కడక్కడా మచ్చలు కనిపించినప్పుడు లీటరు నీటికి 1 గ్రాము కార్బెండజిమ్ చొప్పున కలిపి పిచికారి చేయాలి. నత్రజని ఎరువులను సిఫారసుకు మించి వాడరాదు. నారు నాటే ముందు బ్లైటాక్స్ లేదా మాంకోజెబ్ 3 గ్రా., లీటరు నీటికి చొప్పున కలిపిన ద్రావణంలో నారును ముంచి శుద్ధి చేసి నాటడం ద్వారా పంటను మొదటి దశల్లో ఆశించే తెగుళ్ల నుంచి కాపాడుకోవచ్చు. వెదజల్లి విత్తే పద్ధతిలో .3 గ్రా. థైరమ్ లేదా కాప్టాన్ కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేయాలి.

– న్యూస్‌టుడే, ఒంటిమిట్ట

వ్యాధి సోకిన జీవాలకు చికిత్స



జీవాలకు వ్యాధి సోకినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంది. సన్న జీవాలకు వ్యాధిని తట్టుకునే శక్తి తక్కువ. అందుకే వ్యాధి సోకినట్లు అనుమానం వచ్చిన వెంటనే చికిత్స ప్రారంభించటం మంచిది. ఎంత త్వరగా చికిత్స ప్రారంభిస్తే అంత త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది.

- ★ వ్యాధి సోకిన జీవాలను మంద నుండి వేరుచేసి ప్రత్యేకంగా చికిత్స చేయాలి. మందతో పంపించటం వల్ల వ్యాధి తీవ్రత ఎక్కువవుతుంది. వ్యాధి ముదిరితే చికిత్స కష్టంగా మారుతుంది.
- ★ వ్యాధి సోకినప్పుడు యాంటి బయాటిక్ ఇంజక్షన్లు వైద్యుల సలహా ప్రకారం వాడాలి.
- ★ జ్వరం తగ్గటానికి పారాసిటమాల్ ఇంజక్షన్లు, నొప్పులు, వాపులు తగ్గటానికి తగిన మందులు వాడాలి.
- ★ నీరసం, ఆకలిలేమి తగ్గటానికి, మేత మేయటానికి బీ-కాంప్లెక్స్, లివర్‌కు సంబంధించిన ఇంజక్షన్లు వాడితే ప్రయోజనం ఉంటుంది.
- ★ డీహైడ్రేషన్ తగ్గటానికి డెక్ట్రోజ్ సెలైన్ రక్తనాళాల్లోకి ఎక్కించాలి.
- ★ నోటిపుండ్లను 1 శాతం పొటాషియం పర్మాంగనేటు ద్రావణంతో శుభ్రం చేసి, జింక్ ఆక్సైడ్ ఆయింట్‌మెంట్ పూయాలి. ముఖంపైన, కాళ్లపైన పుండ్లకు ఈగ, దోమలు వాలకుండా వేపనూనె వంటివి వాడాలి.
- ★ జీవాలు వ్యాధులకు గురయినప్పుడు మేత మేయక నీరసంతో చనిపోతుంటాయి. ఈ జీవాల సంరక్షణపై ప్రత్యేకదృష్టి సారించకపోతే ఇబ్బందులు తలెత్తుతాయి. రాగి, జొన్న జావ లేదా అరటిపళ్లు తినిపించాలి. అందులో చిటికెడు ఉప్పు, కొద్దిగా బెల్లం కలిపి ఇవ్వాలి. నమిలేందుకు వేపాకు లేత కొమ్మలు అందుబాటులో ఉంచాలి. విరేచనాలతో బాధపడుతూ, మరీ నీరసంగా ఉన్న జీవాలకు కొబ్బరి నీళ్లు తాగించాలి.
- ★ యాంటిబయాటిక్ మందుల్ని విచక్షణారహితంగా వాడకూడదు. ఈ మందుల వాడకం ప్రారంభిస్తే 3-5 రోజులపాటు వరుసగా వాడాలి. అలాకాకుండా మధ్యలో మందులు మార్చకూడదు.
- ★ పొటాషియం పర్మాంగనేటు ద్రావణాన్ని చిక్కగా తయారుచేసి వాడితేనే ప్రయోజనం ఉంటుందన్నది అపోహ మాత్రమే. ఎక్కువ మోతాదులో వాడితే దుష్ఫలితాలు ఉంటాయి.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్నాం
- బైరి 'జన్మభూమి' సభలో మంత్రి అచ్చెన్నాయుడు



మహిళా సంఘాలకు చెక్కును పంపిణీ చేస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే లక్ష్మీదేవి, తదితరులు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: రాష్ట్ర విభజన తరవాత ప్రభుత్వం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికి ప్రజల సంక్షేమే ధ్యేయంగా అనేక కార్యక్రమాలను చేపడుతున్నట్లు రాష్ట్ర రావాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. విభజన సమయానికి ఉన్న పరిస్థితుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు కాకుండా వేరెవరు ఉన్నా సీటు వదిలి పారిపోయే పరిస్థితి ఉండేదన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ప్రజల సంక్షేమం కోసం కార్యక్రమాలను చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. శ్రీకాకుళం గ్రామీణ మండలం బైరి గ్రామంలో అయిదో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సభలో ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కె.ధనంజయరెడ్డి జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అన్ని వర్గాల ప్రజలను ఆదుకోవడం జరుగుతుందన్నారు. గతంలో పాలకులు జిల్లాను వెనుకబడిన జిల్లా అంటూ ఇంకా వెనక్కి నెట్టేశారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లాను అభివృద్ధి బాటలోకి తీసుకొని వెళ్తున్నారని, ఇందులో అందరూ భాగస్వామ్యం కావాలన్నారు. చంద్రన్న పెళ్లి కానుక పేరుతో పథకాన్ని రూపొందించామని, ఈ నెల నుంచే అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అయితే ముహూర్తాలు లేనందున వచ్చే నెల నుంచి అమలులోకి వస్తుందన్నారు. జిల్లా అన్నింటా అభివృద్ధిలో ముందుకు వెళ్తోందని, మరుగుదొడ్ల విషయంలో మాత్రం వెనుకపడుతున్నామని, ఇది సిగ్గుచేటన్నారు.

వచ్చే నెల నుంచి రాయితీపై కందిపప్పు

రేషన్ దుకాణాల నుంచి కేవలం బియ్యం మాత్రమే ఇస్తున్నారని కొంత మంది ఆరోపిస్తున్నారని, ప్రభుత్వం పంచదార, కిరోసిన్‌లను నిలుపుదల చేయలేదనేది తెలుసుకోవాలన్నారు. అందరికీ దీపం పథకం కింద గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేసినట్లు, దీంతో కేంద్ర ప్రభుత్వం కిరోసిన్‌పై రాయితీ ఎత్తేసిందన్నారు. అలాగే రాయితీపై ఫిబ్రవరి నుంచి రేషన్ దుకాణాల్లో రూ.40కే కిలో కందిపప్పు సరఫరా చేయనున్నట్టు తెలిపారు.

ఆ హక్కు మా పార్టీకే ఉంది

అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తున్న తెలుగుదేశం పార్టీకి మాత్రమే ఓటు అడిగే హక్కు ఉందని మంత్రి తెలిపారు. హిజ్రాలకు కూడా రూ.1500 ఫించను ఇస్తున్నట్లు తెలిపారు. శ్రీకాకుళం శాసనసభ్యురాలు గుండ లక్ష్మీదేవి మాట్లాడుతూ ప్రజల వద్దకు వెళ్లి వారి అవసరాలను తెలుకుని వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమానికి చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టి అయిదు విడతలుగా కొనసాగిస్తున్నారన్నారు. గ్రామంలో 80 మంది రైతులకు రూ.18.81 లక్షలు రుణమాఫీ చేశామన్నారు. అనంతరం రైతు రథాలు, వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు, బ్యాంక్ లింకేజీలను అందజేశారు. నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని మంత్రి, ఎమ్మెల్యేలు ప్రారంభించారు. గ్రామ సర్పంచి వై.చిన్నారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.ధనంజయరెడ్డి, జాయింట్ కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధరబాబు, నియోజకవర్గ పరిశీలకులు విక్రాంత్ పాటిల్, ఎంపీపీ గొండు జగన్నాధరావు, శ్రీకాకుళం ఆర్డీఓ బలివాడ దయానిధి, తహసీల్దార్ మురళీకృష్ణ, ఎంపీడీఓ బి.శైలజ, డీఎస్‌ఓ జి.మోహనబాబు, డీఈఓ ఎం.సాయిరాం, డీఎంహెచ్‌ఓ డా.ఎస్.తిరుపతిరావు, మండల విద్యాశాఖాధికారి జి.కృష్ణారావు, వ్యవసాయాధికారిణి పద్మావతి, ఏపీఎం టి.త్రినాధమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సాగరంలో మునిగి ఇద్దరు బీటెక్ విద్యార్థుల గల్లంతు

తీరానికి కొట్టుకు వచ్చిన ఒకరి మృతదేహం



ప్రదీప్ మహంతి మృతదేహం

బ్రహ్మపుర నగరం, ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా సున్నాపురం మెరైన్ ఠాణా పరిధిలోని పాటి సున్నాపురం తీరంలో సముద్ర స్నానానికి వెళ్లి సాగరంలో గల్లంతైన ఇద్దరు బీటెక్ విద్యార్థుల్లో ఒకరి మృతదేహం మంగళవారం ఆంధ్ర-ఒడిశా సరిహద్దులోని డొంకూరు తీరానికి కొట్టుకు వచ్చింది. మృత విద్యార్థి అస్కా ఠాణా పరిధిలోని కుంభారి వీధికి చెందిన ప్రదీప్ మహంతి(19)గా గుర్తించామని బ్రహ్మపుర సదర్ ఎస్డీపీఓ అశోక్ కుమార్ మహంతి చెప్పారు. గల్లంతైన భంజనగర్ సమీపాన ఢవుగాంకు చెందిన మరో బీటెక్ విద్యార్థి అజయ సువాసియా(19) ఆచూకీ ఇంకా లభించలేదని ఎస్డీపీఓ మహంతి రాత్రి 9 గంటల సమయంలో 'న్యూస్‌టుడే'కు ఫోను చేసి తెలిపారు. తొలుత అజయ మృతదేహం సాయంత్రం డొంకూరు సమీపాన సాగర తీరానికి కొట్టుకువచ్చిందని సమాచారం అందిందని, రాత్రి వరకూ పరిసరాల్లో గాలించినా మృతదేహం ఆచూకీ దొరకలేదని మహంతి పేర్కొన్నారు. చీకటి వల్ల గాలింపులు సాధ్యం కాలేదని, బుధవారం మళ్లీ గాలింపులు జరుపుతామని పేర్కొన్నారు. ప్రదీప్, అజయలిద్దరూ చెన్నైలోని భారత్ ఇంజినీరింగు విశ్వవిద్యాలయంలో బీటెక్ కంప్యూటరు విజ్ఞానం చదువుతున్నారు. పోలీసులు ప్రదీప్ మృతదేహానికి సాయంత్రం ఎమ్కేసీజీ ఆసుపత్రిలో శవపరీక్ష జరిపించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతులిద్దరూ పెద్దమ్మ, చిన్నమ్మ పిల్లలు కాగా, క్రిస్మస్ సెలవుల్లో వీరు ఇళ్లకు వచ్చి మృత్యువాత పడ్డారు. ఇవీ వివరాలు.. బ్రహ్మపురలోని ఓ ప్రైవేటు కళాశాలలో ప్లస్‌టు చదువుకున్న అస్కా, భంజనగర్, కొదలా, పర్లాఖెముండి, బుగుడా, బెల్లోముతాలకు చెందిన ఆరుగురు స్నేహితులు సోమవారం కొత్త సంవత్సరం సందర్భంగా రెండు ద్విచక్ర వాహనాల్లో పాటి సున్నాపురం తీరానికి వచ్చారు. వీరిలో సూరజ్ పండా అనే మిత్రుడు తీరాన వీరి దుస్తులు, ఇతరత్రా సామగ్రికి కాపలాగా కూర్చున్నాడు. మిగిలిన అయిదుగురు మిత్రులు ప్రదీప్ మహంతి, అజయ సువాసియా, అలోక్ సామల్, శిబు దళొబెహరా, గౌతం రౌత్‌లు సముద్ర స్నానానికి వెళ్లారు. కొంతసేపటి తర్వాత అలసిపోయిన గౌతం రౌత్ తీరంలో కూర్చున్నాడు. మిగిలిన నలుగురు స్నేహితులు స్నానం చేస్తుండగా, ఒక్కసారిగా వచ్చిన భారీ కెరటాల్లో వీరు మునిగిపోయారు. వారిలో ఈత వచ్చిన అలోక్ సామల్ ఈదుకుంటూ తీరానికి రాగా, జలాల్లో మునిగిపోతున్న శిబు దళొబెహరాను ఇద్దరు స్థానికులు కాపాడి తీరానికి చేర్చారు. మిగిలిన ఇద్దరు ప్రదీప్, అజయల ఆచూకీ గల్లంతైంది. స్థానికులు, అగ్నిమాపక సిబ్బంది, మెరైన్ ఠాణా పోలీసులు రాత్రంతా తీరం పరిసరాల్లో గాలింపులు జరిపినా ఫలితం లేకపోయింది.

నైపుణ్యాలు లేవు..పెంపొందించుకోండి



మాట్లాడుతున్న ఉపకులపతి ఆచార్య డా. కూన రామ్‌జీ

అంబేడ్కర్‌విశ్వవిద్యాలయం(ఎచ్చెర్ల), న్యూస్‌టుడే: అంబేడ్కర్‌విశ్వవిద్యాలయంలో తాత్కాలిక పద్ధతిలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది నైపుణ్యాలు

లేకుంటే సేవలు నిరుపయోగం

పెంపొందించుకోవాలని ఉపకులపతి ఆచార్య డా. కూన రామ్‌జీ అన్నారు. వర్సిటీలో మంగళవారం బోధనేతర సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్సిటీలోని 70 మంది బోధనేతర సిబ్బందికి సరైన నైపుణ్యాలు లేవన్నారు. అందుకు అంతా పని నేర్చుకోవాలని అటువంటప్పుడే వర్సిటీకి మీ సేవలు అవసరమవుతాయని లేని పక్షంలో ఉపయోగం ఉండదన్నారు. బోధనేతర సిబ్బంది నియామకంలో సరైన విధానం పాటించలేదని అందుకు ఎవరికీ న్యాయం చేసే పరిస్థితులు కనిపించటం లేదన్నారు. బోధనేతర సిబ్బంది ప్రతి మూడేళ్లకు ఒకసారి ఉన్న విధుల నుంచి మారుతూ ఉండాలని , కాని రిజిస్ట్రార్ కార్యాలయంలో విశ్వేశ్వరరావు అనే వ్యక్తి వర్సిటీ ఏర్పడినప్పటి నుంచి అదే కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. ఇది సరైన విధానం కాదన్నారు.

యూనస్ సంస్థతో పొందూరు ఖద్దర్‌కు మార్కెటింగ్ సదుపాయం : బంగ్లాదేశ్‌కు చెందిన నోబుల్ గ్రహీత మహ్మద్ యూనస్ స్థాపించిన యూనస్ సంస్థతో వర్సిటీ ఒప్పందం కుదుర్చుకుందని , దీనిలో భాగంగా జిల్లాలో పొందూరు ఖద్దరు ఉత్పత్తికి మరింత సాంకేతికత జోడించి దానికి ప్రపంచ స్థాయిలో మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు ఆచార్యులు, విద్యార్థులతో కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ప్రధానాచార్యులు పెద్దకోట చిరంజీవి, పరీక్షల నిర్వహణ సమన్వయకర్త తమ్మినేని కామరాజు, చీఫ్‌వార్డెన్ బిడ్డికి అడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

బెల్లం ఊటలు ధ్వంసం



అబ్కారీ అధికారులు స్వాధీనం చేసుకున్న ప్లాస్టిక్ డ్రమ్‌లు, క్యాన్లు

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట మండలంలోని మండ, మండకాలనీ, రాయమానుగూడ, నారాయణగూడ, తదితర గ్రామాల్లో అబ్కారీ(ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్) అధికారులు ముమ్మర దాడులు జరిపారు. అబ్కారీ శాఖ డైరెక్టరు వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు ఎన్‌ఫోర్సుమెంట్, ఈఎస్‌టీఎఫ్, వివిధ ఎక్సైజ్ స్టేషన్‌ల అధికారులు ఉమ్మడిగా నాటుసారా తయారీ కేంద్రాలపై దాడులు చేశారు. సారా తయారీ నిమిత్తం నిల్వ ఉంచిన 5600 లీటర్ల బెల్లం ఊటలను ధ్వంసం చేశారు. 56 ప్లాస్టిక్ డ్రమ్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌ఫోర్సుమెంట్ సీఐలు శ్రీనివాసరావు, రమణమూర్తి, ఈఎస్‌టీఎఫ్ సీఐ రవికిరణ్, పాలకొండ సీఐ టి.వి.ఆర్.మూర్తి, ఎస్సై కుమార్‌తోపాటు పాలకొండ, రాజాం, పొందూరు, రణస్థలం, నరసన్నపేట, ఆమదాలవలస సిబ్బంది, ఎస్సైలు ఈ దాడుల్లో పాల్గొన్నారు.

ఎన్‌ఎంసీ ఏర్పాటు సరికాదు

మెడికల్ రిప్రజెంటేటివ్‌ల మద్దతు

గుజరాతీపేట(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం భారతీయ వైద్య మండలిని రద్దు చేసి దాని స్థానంలో కొత్తగా నేషనల్ మెడికల్ కమిషన్‌ను ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేయడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు డి.మారుతీప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ రిమ్స్‌లో వైద్యులు, వైద్య విద్యార్థులు చేపట్టిన నిరసనకు పూర్తి మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు. వైద్యాన్ని ప్రైవేటీకరించే ఆలోచనలో ప్రభుత్వం ఉందని స్పష్టం అవుతోందని, దీన్ని ప్రతి ఒక్కరూ ముక్త కంఠంతో నిరసించాలని పేర్కొన్నారు. సంఘం ఉపాధ్యక్షులు జి.సతీష్‌కుమార్, సంయుక్త కార్యదర్శి బి.దేవీకిరణ్, కోశాధికారి డి.వి.టి.రాజు, తదతరులు పాల్గొన్నారు.

ఎన్.ఎం.సి. ఆలోచనను కేంద్రం ఉపసంహరించుకోవాలి

గుజరాతీపేట(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న భారత వైద్య మండలి(ఎం.సి.ఐ.)ని రద్దు చేసి దాని స్థానంలో కొత్తగా నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్.ఎం.సి.) ప్రతిపాదనను తక్షణమే విరమించుకోవాలని కోరుతూ రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(రిమ్స్) వైద్య విద్యార్థులు శాంతియుత ప్రదర్శన నిర్వహించారు. మంగళవారం రిమ్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో వైద్యులు నిరసన వ్యక్తం చేసి ఒ.పి. చూసేందుకు వెళ్లారు. అనంతరం వైద్య విద్యార్థులను ఉద్దేశించి ఇండియన్

రిమ్స్‌లో వైద్యులు, వైద్య విద్యార్థుల నిరసన

మెడికల్ అసోసియేషన్ నగర కార్యదర్శి బి.సాయిరాం మాట్లాడుతూ వైద్యుల కొరత తీర్చడానికి ప్రభుత్వం చేపట్టనున్న నూతన విధానం సరికాదన్నారు. అల్లోపతి వైద్యుల స్థానంలో ఆయుర్వేదం, హోమియో వైద్యులందరికి ఒక ఏడాది సాధారణ శిక్షణ ఇచ్చి అల్లోపతి వైద్యం చేయడానికి అనుమతివ్వాలని ఆలోచించడం సరికాదన్నారు. ఎం.బి.బి.ఎస్. పూర్తి చేసిన వారు కూడా తిరిగి ప్రభుత్వం నిర్వహించే పరీక్షలో ఉత్తీర్ణత సాధిస్తేనే ప్రాక్టీసు చేయడానికి అనుమతిస్తామనడం మంచిది కాదని, ఇలా చేస్తే ఆరేళ్లు వైద్య విద్యను చదివిన వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఇది ఎంత మాత్రం తగదని, తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఈ విధానానికి స్వస్తి పలికి యధాతథ పరిస్థితిని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర ఐ.ఎం.ఐ. అధ్యక్షుడు డాక్టర్ ఎం.చిన్నబాబు, రిమ్స్ వైద్యులు ఎస్.నరసింహమూర్తి, హెచ్.రమేశ్, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.



రిమ్స్‌లో వైద్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఐ.ఎం.ఎ. నగర కార్యదర్శి సాయిరాం

పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు

రణస్థలం, న్యూస్‌టుడే : వల్లభరావుపేటకు చెందిన శిక్షణ కానిస్టేబులు పిల్లా సుబ్బారావు మృత దేహానికి మంగళవారం పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన మృతికి సంతాప సూచకంగా పోలీసులు మూడు రౌండ్లు గాలిలోకి కాల్పులు జరిపారు. కుటుంబ సభ్యులకు తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు. నివాళులు అర్పించచిన వారిలో సీఐ రామకృష్ణ, ఎస్.ఐ సత్యనారాయణ, శిక్షణ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. కానిస్టేబులు కుటుంబాన్ని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త గొర్లె కిరణ్‌కుమార్, స్థానిక నాయకులు పరామర్శించారు.



కానిస్టేబులు మృతదేహానికి వందనం చేస్తున్న అడిషనల్ ఎస్పీ పనసారెడ్డి

హాయ్! బుజ్జీ!!



అనగనగా ఓ ఊరుంది... అక్కడంతా బోలెడు వజ్రాలు.... ఎన్నంటే టన్నులకు టన్నులు... ఏ గోడ చూసినా వజ్రాలే... ఏ గుంజ చూసినా అవే... అయితే వాటిని ఎవ్వరూ తియ్యరు... అస్సలు పట్టించుకోరు... ఎందుకో? ఏంటో?

తళుకుల్ బెళుకుల్... ఊరంతా వజ్రాల్!

ఎక్కడైనా వజ్రాలు దొరుకుతాయంటే అంతా వెళ్లి గబగబా ఏరేసుకుందాం అనుకుంటాం. అయితే ఓ చిన్న టౌనుంది. ఎక్కడంటే జర్మనీలో. చూస్తే మామూలు టౌనుల్లానే ఉంటుంది ఇదీనూ. ఇక్కడ బోలెడన్ని వజ్రాలుంటాయి. ఎన్నంటే ఏకంగా 72,000 టన్నుల వరకూనట. అయినా చిత్రంగా వాటిని ఎవ్వరూ పట్టించుకోరు.

■ ఈ ఊరి పేరు నోర్డ్‌లింగన్. వజ్రాల్ని పొదుముకున్న టౌనని దీన్ని పిలుస్తారు. ఇక్కడుండే గోడలు, దుమ్ము... ఇలా అన్ని చోట్లా వజ్రాలు నిక్షిప్తమై ఉంటాయి. కావాలని ఎవరూ వీటినిలా నిక్షిప్తం చెయ్యలేదు.

■ తొమ్మిదో శతాబ్దానికి ముందు నుంచే ఇక్కడ నివాసాలు ఉన్నాయి. అయితే అందుకు పూర్వం ఇక్కడ ఒక అగ్నిపర్వత బిలం ఉండేది. 15 మిలియన్ సంవత్సరాల క్రితం ఇక్కడో గ్రహ శకలం వచ్చి భూమిని బోలెడు ఒత్తిడితో ఢీకొంది.

■ దీంతో అక్కడ రసాయన సమ్మేళనాలు జరిగి చాలానే ఖనిజాలు పుట్టాయి. వీటిల్లో వజ్రాలూ ఉన్నాయి. అయితే అవి మైక్రోస్కోప్‌లో పెట్టి చూస్తే గాని కనిపించనంత బుల్లి బుల్లి రేణువుల్లా ఉంటాయి. ఇక్కడి దుమ్ముల్లో కలిసిపోయి ఉంటాయి.

■ కనీసం కంటికి కనిపిస్తే వాటిని మనం ఆభరణాల్లోనో, మరో విధంగానో వాడుకుంటాం. కానీ రేణువుల్లా కంటికి కనిపించకుండా ఉండే వాటిని ఏం చేసుకుంటాం. అందుకే వాటికి మార్కెట్ విలువా అంతంత మాత్రమే.

■ అందుకే వీటిని ఇక్కడ ఎవ్వరూ పట్టించుకోరన్నమాట. అయితే రెండో ప్రపంచ యుద్ధం సమయంలో జర్మనీలో భీకర వాతావరణం ఉండేది. ఎప్పుడూ యుద్ధాలు జరుగుతుండేవి. ఈ ఊరిని రక్షించుకునేందుకు ఇక్కడి వారు ఆ పక్క పక్కన దొరికే ఇసుక, మట్టిని ఉపయోగించి గోడలు కట్టుకున్నారు. దానితోనే ఇక్కడ కొన్ని ఇళ్లు కూడా కట్టుకున్నారు.

■ సూర్యరశ్మి ఎప్పుడైనా ఏటవాలుగా ఆ గోడలపై పడితే వజ్రాలు ధగధగమని మెరుస్తూ మనకు కనిపిస్తాయి తప్ప ఒట్టిగా అయితే అవి కనే కనిపించవు.

■ ఇక్కడి అగ్ని పర్వత బిలం దాదాపుగా 25 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉండేదట. దీంతో ఆ చోటంతా ఇలా చిన్న రేణువుల్లాంటి వజ్రాలు నిక్షిప్తమయ్యాయట.

■ ఈ వివరాలన్నీ తెలిపేలా ఇక్కడ ఒక మ్యూజియం కూడా ఉంది. పేరు రైస్ క్రేటర్ మ్యూజియం. ఆ అగ్ని పర్వతం పేరు మీదే దీనికీ పేరు పెట్టారు.

■ దీంతో ఈ చిత్రమైన ఊరుని, మ్యూజియంని చూడటానికి ఇక్కడికి ఏటా బోలెడు మంది పర్యాటకులు వస్తుంటారు. తమాషాగా ఉన్న ఈ వివరాలన్నీ వినడానికైతే భలేగా ఉన్నాయి కదూ!



■ వజ్రాలు చిన్న చిన్న రాళ్లలా కాకుండా ఇలా రేణువుల్లా ఎందుకు మారిపోయాయబ్బా? అని ఎవ్వరికైనా సందేహం కలుగుతుంది కదూ! అంతకు ముందు ఇక్కడ గ్రహశకలం పడటం వల్ల పుట్టిన ఒత్తిడికే ఇవిలా రేణువుల్లా మారిపోయాయని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి.

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Bomb - బామ్

Climb - క్లైమ్

ఆణిముత్యం

శక్తి అనేది డబ్బులో లేదు, మంచితనం, పవిత్రతల్లో ఉంటుంది

- స్వామి వివేకానంద

చిటపట చినుకులు!

కథ

పిల్లగాలి తెమ్మెరొకటి రాలడానికి సిద్ధంగా ఉన్న వాన చినుకుతో కబుర్లకు దిగింది. మబ్బులోని ఆ చినుకు దిగాలుగా ఉంది. కారణమడిగిన గాలితో 'ఎక్కడ రాలతానో, నా బతుకేంకానుందో' అంది దిగులుగా. 'చక్కగా మట్టిలోనో, చెరువులోనో పడతావంతేగా' అంది గాలి.

'అంటే పురుగులు, క్రిములు ఉండే మట్టిలోకో, నాచు నిండిన చెరువులోకో పడి పతనం కావాలా నేను?' అంది చినుకు ఏడుపు ముఖంతో.

'పోనీ ఏ వేడి పదార్థంపైనో పడి ఆవిరవుదువుగానీలే' అంది గాలి ఓదార్పుగా. 'అంటే పుట్టి క్షణం గడవకముందే బతుకు కడతేరిపోతుందా?' అంది చినుకు గాభరాగా.



'ఏమో! ముత్యపు చిప్పలో పడే అదృష్టం పొందుతావేమో దిగులెందుకు' అంది గాలి.

'అంటే నింగిలో స్వేచ్ఛగా విహరించిన నన్ను చిప్పలోను, తర్వాత నగలో పొదిగి బంధీగా పడి ఉండమనా?' అంది చినుకు ఉక్రోషంగా. దాని దిగులును పోగొట్టే ఆఖరి ప్రయత్నంగా గాలి 'పోనీ తళతళమంటూ స్వచ్ఛంగా తామరాకు మీద నిల్చుందువులే' అంది.

'ఛీ.. నిలిచి ఉన్న ఆకునైనా తాకలేని బతుకూ ఓ బతుకేనా?' అంది చినుకు చీదరింపుగా.

సంతోషమే లేని ఆ చినుకు ధోరణికి గాలి నిట్టూర్చింది. పక్కకు చూసింది. ఎంతో కుతూహలంతో నేలను తాకాలని తహతహలాడుతోంది ఓ చినుకు. దాని ముఖమంతా ఉత్సాహం పరుచుకుని ఉంది. ఆశ్చర్యంతో దాన్ని పలకరించింది గాలి.

'నీకు మట్టిలో కలిసిపోతానని భయం లేదా?' అడిగింది.

'ఎందుకూ! అప్పుడు నేను మట్టిలో ఖనిజ లవణాల్ని కరిగించుకుంటాను. చెట్లు నన్ను పీల్చుకోగానే వాటిని అందించగలను. ఎంత మంచి అవకాశం' అంది చినుకు కులాసాగా.

'మరి ఏ వేడి వస్తువుపైనో పడి వెంటనే ఆవిరైపోతే' అంది గాలి.

'మరీ మంచిది. మళ్లీ నింగిలోకి ప్రయాణం. మబ్బు తునకలో భాగంగా స్వేచ్ఛా విహారం' అంది చినుకు తేలిగ్గా.

'ముత్యపు చిప్పలో పడి ముత్యమైపోతావేమో, నింగికెగిరే అవకాశం లేకుండా' అంది గాలి జాలిగా.

'ఆహా! ఎంత భాగ్యం. అప్పుడే కదా. జన్మకు సార్థకత. శాశ్వతత్వం' అంది చినుకు మురిసిపోతూ.

'తామరాకుపై నిలుస్తావనిపిస్తోంది నాకు' అంది గాలి చివరిగా.


'ఎంత చల్లని మాట చెప్పావ్. స్వచ్ఛతను కోల్పోని సంతోషపు బతుకు అప్పుడు' అంది చినుకు చలాకీగా.

ఆ ఆలోచనా ధోరణికి ముగ్ధురాలైంది గాలి. 'ఒకే మబ్బులో పుట్టిన రెండు చినుకులకీ ఎంత తేడా ఉంది? ఆనందమో, విచారమో... మన బతుకు తీరు తేల్చేది మన ఆలోచన విధానమే కదా' అనుకుంది గాలి.

- గుడిపూడి రాధికారాణి


నీడేది?

మొదటి బొమ్మ నీడను పట్టుకోండి



సబ్జెక్ట్ ల్యాబ్ గణితం

బొమ్మలు, అంకెలు, గుర్తుల్ని బట్టి లెక్క చేయగలరా?



కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?

స్కూల్ సవాల్

1. కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?
2. ప్రపంచంలో అతి పెద్ద ఎడారి?
3. డైనమోని కనిపెట్టిందెవరు?



- డీఎస్ రాజేష్, పదో తరగతి, ఎస్‌కేఆర్ఇఎమ్ స్కూల్, గోరంట్ల, అనంతపురం జిల్లా

జవాబులు: స్కూల్ సవాల్: 1. జాన్ లోగీ బైర్డ్ 2. సహారా ఎడారి 3. మైఖేల్ ఫారడే నీడేది: 2 సబ్జెక్ట్ ల్యాబ్- గణితం: 22 (నీలం గ్లాసు-8, పసుపు గ్లాసు-20, ఎర్ర గ్లాసు-10)

ఉచిత కీళ్ల వ్యాధుల శిబిరం

పొందూరు, న్యూస్‌టుడే: విశ్రాంత ఉద్యోగుల సంఘం పొందూరు శాఖ ఆధ్వర్యంలో స్థానిక పట్టుశాలి కల్యాణ మండపంలో ఈ నెల 4న జెమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కీళ్ల వ్యాధుల శిబిరం నిర్వహించనున్నట్లు విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దండా సూరిబాబు పేర్కొన్నారు. వైద్యులు బలిజేపల్లి సాయిఫణిచంద్ర వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.

నేడు విప్ పర్యటన

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని జొన్నవలస గ్రామంలో బుధవారం నిర్వహించే జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కూన రవికుమార్ పాల్గొంటారని తెదేపా మండల అధ్యక్షుడు తమ్మినేని చంద్రశేఖర్ తెలిపారు. అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రభుత్వ విప్ కూన రవికుమార్



మునగవలసలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కూన రవికుమార్

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ కూన రవికుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని మండల ప్రత్యేకాధికారి పి.అనురాధ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపకార వేతనాలు, వినియోగదారులకు చంద్రన్న సరకులు, ఎన్‌టీఆర్ గృహ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. సర్పంచి గొర్లి పార్వతి, ఎంపీడీవో అబిబ్,కనీస వేతన సంఘం అమలు రాష్ట్ర డైరెక్టర్ కోట గోవిందరావు, తెదేపా జిల్లా మహిళా అధ్యక్షులు మెట్ట సుజాత, బీఆర్ ప్రాజెక్టు ఈఈ సీతామారానాయుడు, గృహ నిర్మాణ శాఖ డీఈ రంగారావులతో పాటు రెవెన్యూ, ఆర్అండ్‌బీ, వ్యవసాయ శాఖల అధికారులు, తెదేపా నాయకులుపాల్గొన్నారు.

లైదాం(పొందూరు గ్రామీణం), న్యూస్‌టుడే: పూర్తి స్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ప్రభుత్వ విప్ కూన రవికుమార్ అన్నారు. మండలంలోని లైదాం గ్రామంలో మంగళవారం తహసీల్దార్ ఎస్.దిలీప్ చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన ప్రత్యేక నమూనా దరఖాస్తులును ప్రజలకు అందించి వారికి సంబంధించిన సమస్యలను అందులో నమోదు చేసి వాటిని స్వీకరించాలని అధికారులకు ఆయన సూచించారు. ముందుకు సమావేశం వద్ద నిర్వహించిన సామూహిక సీమంతాలలో గర్భిణులను పసుపు కుంకుమ, పళ్లు అందించి దీవించారు. అనంతరం కార్యక్రమంలో రైతులకు ఈ-పాస్ పుస్తకాలు, చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. అలాగే వైద్య శిబిరం, పశు వైద్య శిబిరాలను నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి మెట్ట వెంకటేశ్వరరావు, సర్పంచి గొర్లె అనంత రామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షులు కూన వెంకటసత్యన్నారాయణ, పంచాయితీ రాజ్ డీఈ పి.ధర్మారావు, ఈవోపీఆర్డీ సత్యన్నారాయణ, రాజా తిమ్మారెడ్డి ఎంఈవో రామ్మోహనరావు పాల్గొన్నారు.

'జన్మభూమి'లో వాగ్వివాదం

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: మండలంలోని గోనెపాడు, బప్పడాం, పెద్దసవలాపురం, మూలసవలాపురం గ్రామాల్లో మంగళవారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలను నిర్వహించారు. పెద్దసవలాపురంతో తప్పా మిగిలిన మూడు గ్రామాల్లో సాఫీగానే కార్యక్రమాలు జరిగాయి. పెద్దసవలాపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా ప్రతిజ్ఞ చేసి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ఎంఈవో డి.బాలరాజు చదివి వినిపించారు. వెంటనే తహసీల్దార్ జేమ్స్ ప్రభాకర్ కార్యక్రమాన్ని ప్రారంభించగా మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బద్రి రామారావు మాట్లాడుతూ గత జన్మభూమి కార్యక్రమంలో ప్రజలు ఇచ్చిన వినతులు ఏ మేరకు పరిష్కరించారని, పరిష్కారం కాకపోతే వాటికి గల కారణాలేమిటో చెప్పాలని అధికారులను డిమాండ్ చేశారు. ఒక్కో శాఖ ద్వారా గత జన్మభూమి వివరాలు, ప్రస్తుత వివరాలు చెప్పనున్నట్లు ఈవోపీఆర్డీ విజయభాస్కర్ చెప్పడంతో ఆ మాటకు రామారావు అంగీకరించి కార్యక్రమాన్ని మొదలు పెట్టే సమయంలో పంచాయతీలో ఏం పనులు చేస్తున్నారు, నిధులు దేనికి ఖర్చు చేస్తున్నారు. వాటి వివరాలు కావాలని పంచాయతీ కార్యదర్శి లక్ష్మణరావును ప్రశ్నించడంతో ఇరువర్గాల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. మండల ప్రత్యేకాధికారి బి.శ్రీహరి, పోలీసులు కలుగజేసుకోవడంతో కార్యక్రమాన్ని వెలుగు ఏపీఎం కమలకుమారి పాండ్యన్ ప్రారంభించారు. ఆమె ప్రసుత్త వివరాలు చెబుతుండగా గత జన్మభూమి కార్యక్రమంలో వచ్చిన వివనతులకు సమాధానం చెప్పి ప్రస్తుత వివరాలు చెప్పండని రామారావు అడ్డుతగిలారు. అప్పటి వివరాలు తన దగ్గర లేవని ఆమె చెప్పడంతో గత సమస్యల వివరాలు చెప్పకపోతే ఎందుకు సమావేశాలు నిర్వహించాలని ప్రతిపక్షం వారు లేచి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బద్రి కోదండరావు, ఆమదాలవలస వ్యవసాయ మార్కెట్‌కమిటీ ఛైర్మన్ పల్లి.భాస్కరరావు, ఎంపీడీవో ఎం.పావని, వ్యవసాయాధికారి ఎం.శ్రీనివాసబాబు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు శివ్వాల సూర్యనారాయణ, జన్మభూమి కమిటీ సభ్యులు తాడేల వెంకటరమణ, లోలుగు నీలంనాయుడు, వివిధ శాఖల నుంచి హాజరైన పలువురు అధికారులు, పలువురు సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కార వేదికగా జన్మభూమి గ్రామ సభలను ఏర్పాటు చేస్తున్నామని పురపాలక సంఘం ఛైర్‌పర్సన్ తమ్మినేని గీత పేర్కొన్నారు. బుధవారం ఒకటో వార్డు తిమ్మాపురం గ్రామంలో నిర్వహించిన 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లాడారు. సంక్షేమ పథకాలకు సంబంధించిన ప్రతి సమస్యను, వార్డుల్లో సమస్యలను జన్మభూమి సభల్లో ప్రజలు వివరించాలని, సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. అనంతరం గర్భిణులకు సీమంతం, అర్హులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ జన్మభూమి కమిటీ అధ్యక్షుడు తమ్మినేని విద్యాసాగర్, వార్డు కౌన్సిలర్ సంపదరావు మురళీరావు, కమీషనర్ బొడ్డేపల్లి రాము, అధికారులు, నాయకులు బోర గోవిందరావు, కొండ బాబు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించని సమావేశాలు ఎందుకు?

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: సమస్యలు పరిష్కరించని సమావేశాలు ఎందుకు నిర్వహించాలని అధికారులను గ్రామస్థులు ప్రశ్నించారు. మంగళవారం మండలంలోని చీమలవలస గ్రామంలో మండల ప్రేత్యకాధికారి పంచాది రాధ అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ సమస్యలు పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదని మండిపడ్డారు సమస్యలు ఉంటే అందించాలని తక్షణమే పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు. సర్పంచి శ్రీనివాసరావుతో పాటు అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నేడు జన్మభూమి గ్రామసభలు

పొందూరు, న్యూస్‌టుడే: మండలంలోని ధర్మపురం, పిల్లలవలస, బాణాం, దల్లిపేట గ్రామాల్లో బుధవారం జన్మభూమి గ్రామ సభలను నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల స్థాయి అధికారులు, మండల జన్మభూమి కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు విధిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని బుధవారం జొన్నవలస, కొత్తవలస, శ్రీనివాసాచార్యులపేట, చింతలపేట గ్రామాల్లో బుధవారం జన్మభూమి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు మండల ప్రత్యేకాధికారి పి.రాధ తెలిపారు. అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఆదేశించారు.

పొందూరు: మండలంలోని దల్లిపేట గ్రామంలో బుధవారం నిర్వహించనున్న జన్మభూమి కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కూన రవికుమార్ పాల్గొననున్నట్లు మండల జన్మభూమి కమిటీ సభ్యులు చిగిలిపల్లి రామ్మోహనరావు, వండాన సత్యం పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం 2.30 గంటలకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొంటున్నారని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, అధికారులు విధిగా పాల్గొనాలని కోరారు.

బూర్జ, న్యూస్‌టుడే: మండలంలో ప్రభుత్వం చేపడుతున్న 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో భాగంగా బుధవారం అన్నంపేట, టీడీఆర్‌రాజుపేట, కంట్లాం, ఓవీపేట గ్రామాల్లో సమావేశాలు నిర్వహించనున్నట్లు తహసీల్దారు ఎస్.కిరణ్‌కుమార్, ఎంపీడీవో రవీంద్రబాబులు తెలిపారు. వీటిల్లో సంబంధిత అధికారులు పాల్గొనాలని తెలిపారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కూన రవికుమార్

పొందూరు, న్యూస్‌టుడే: ప్రజలవద్దకు పరిపాలన పారదర్శకంగా చేపట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమి కార్యక్రమాలను చేపట్టారని జిల్లా ప్రాదేశిక సభ్యుడు లోలుగు శ్రీరాములునాయుడు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మలకాం, తండ్యాం గ్రామాల్లో చేపట్టిన జన్మభూమి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటాడారు. అనంతరం పలువురికి పింఛన్లను అందించారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు, మహిళలతో ఆటలు ఆడించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మెట్ట వెంకటేశ్వర్లు, ఆత్మ పీడీ ప్రమీల, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, ఎంపీవో శోభాదేవి, ఆర్ఐ బలివాడ ఈశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షులు కూన వెంకట సత్యనారాయణ, ఎఎంసీ ఛైర్మన్ రాము, చిగిలిపల్లి రామ్మోహనరావు, సత్యం, సర్పంచులు లక్ష్మి, సకలా పార్వతి, అప్పలనారాయణమ్మ, శ్రీనివాసరావు, నర్సింగరావు, భాస్కరరావు, మురళి, సంతోష్, నాగమణి, కార్యదర్శి జగదీశ్ పాల్గొన్నారు.

మెట్టక్కివలస(ఆమదాలవలస), న్యూస్‌టుడే: జన్మభూమి-మా ఊరులో సమస్యల పరిష్కారం సాధ్యపడుతుందని పురపాలక సంఘం ఛైర్‌పర్సన్ తమ్మినేని గీత పేర్కొన్నారు. మంగళవారం 12వ వార్డు లక్ష్మీనగర్ వీధిలో నిర్వహించిన 'జన్మభూమి మా ఊరు'లో ప్రజా సమస్యలపై మాట్లాడుతూ వినతి పత్రాలను స్వీకరించారు. అనంతరం చంద్రన్న కానుకను పంపిణీ చేశారు. ఇందులో భాగంగా మున్సిపల్ కమిషనర్ బి.రాము వివిధ సమస్యలపై మాట్లాడుతూ కొత్త రేషన్, పింఛన్, గృహ నిర్మాణానికి సంబంధించిన అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని విద్యాసాగర్, బోర గోవిందరావు, కౌన్సిలర్ శ్యామలరావు, పట్టణ మహిళ అధ్యక్షులు సునీత, రాజరెడ్డి పాల్గొన్నారు.

బూర్జ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ బి.సూర్యారావు పేర్కొన్నారు. ప్రభుత్వం, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలం కొరగాం, వైకుంఠపురం గ్రామాల సర్పంచులు బి.జానకి, ఎన్.సత్యం ఆధ్వర్యంలో ఎంపీడీవో రవీంద్రబాబు అధ్యక్షతన మంగళవారం 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమాలు నిర్వహించారు. బెవర గోవిందరావు, పాలకొండ ఉప విద్యాశాఖాధికారి ఐ.వెంకటరావు, పాలకొండ సీడీపీవో శోభారాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



కొరగాంలో మాట్లాడుతున్న ఎంపీపీ



సరుబుజ్జిలి: సర్పంచి, మార్కెట్ కమిటీ ఛైర్మన్‌ల వాగ్వివాదం దృశ్యం



పొందూరు: చేనేత కార్మికునికి పింఛను అందిస్తున్న దృశ్యం



చంద్రన్న సంక్రాంతి కానుకను అందజేస్తున్న ఛైర్‌పర్సన్ తమ్మినేని గీత, తదితరులు

రైతులకు న్యాయం చేస్తాం

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: మండలంలోని వంశధార అనుసంధానం కాలువలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తామని శ్రీకాకుళం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జి.జైదేవి అన్నారు. మంగళవారం సరుబుజ్జిలి తహసీల్దార్ కార్యాలయంలో చిగురువలస, తాడికొండ, లక్ష్మీపురం, వెన్నెలవలస, శ్రీరామవలస గ్రామాలకు చెందిన రైతులతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. డీటీలు శ్రీదేవి. నానిబాబు, ఆర్ఐ కృష్ణకుమారి, రైతులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలపై బాలికల ప్రదర్శన

లోలుగు(పొందూరు), న్యూస్‌టుడే: మండలంలోని లోలుగు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులు మంగళవారం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలంటూ లోలుగు కాలనీలో ప్రదర్శనను నిర్వహించారు. వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ప్రదర్శనను నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి వ్యక్తిగత ముగుదొడ్ల ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారిణి బల్ల సుధ, ఉపహార్ ఛైల్డ్ లైన్ ప్రతినిధి లోపింటి అప్పారావు, అంగన్వాడీ కార్యకర్త, కెజీబీవీ ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.



లోలుగు కాలనీలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

చెక్కు పంపిణీ

డొంకలపర్త(బూర్జ), న్యూస్‌టుడే: పాలను ఉత్పత్తి చేసే రైతులు తమ హెరిటేజ్ సంస్థలో 10 శాతం సభ్యత్వం పొంది ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి రూ.2 లక్షలు ఆర్థిక సహాయం చేయడంలో ముందుంటుందని హెరిటేజ్ సంస్థ వైజాగ్ రీజనల్ హెడ్ పిట్టా నాగ అప్పారావు అన్నారు. మండలంలోని డొంకలపర్త గ్రామానికి చెందిన మజ్జి రామస్వామి ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందారని, ఆయన తమ సంస్థలో సభ్యత్వం పొందడంతో ఆయన భార్య పార్వతికి చెక్కును అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజరు రె.నరేష్‌బాబు, పి.సంతోష్, సీహెచ్.శ్రీనివాసరావు,పంచాయితీ కార్యదర్శి సత్తిబాబు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలస

బాధితులకు సాయం



బాధితులకు సాయం అందిస్తున్న ఆర్ట్స్ సంస్థ సిబ్బంది

బూర్జ, న్యూస్‌టుడే: మండలంలోని టీడీఆర్‌రాజుపేటలో మంగళవారం జరిగిన అగ్ని ప్రమాదంతో సర్వం కోల్పోఇన వారిని ఆదుకుందామని సంస్థ డైరెక్టరు నూక సన్యాసరావు పిలుపునిచ్చారు. బాధితులు చోడవరపు అప్పలనాయుడు, గొర్లె కళావతి కుటుంబాలకు సంస్థ సిబ్బంది బియ్యం, దుస్తులు, పాత్రలను అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు ఎం.వెంకటరావు, ఆర్ట్స్ సంస్థ చైల్డ్ లైన్ సమన్వయకర్త మన్మధరావు, సిబ్బంది కృష్ణ, అర్చన పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు

బుధవారం వేకువ జామున 5 గంటల నుంచి స్వామి వారికి సుప్రభాత సేవ, తిరుప్పావై పారాయణం, గోదాదేవి తిరువీధి, భక్తుల గోత్ర నామాలతో పూజలు, 6 గంటలకు మంగళాశాసనం, 7.30 గంటలకు బాలభోగం, 8 గంటలకు సర్వదర్శనం, 9 గంటలకు విశేష హోమాలు, మధ్యాహ్నం 12 గంటలకు రాజభోగం, నిత్యదర్శనం, రాత్రి 9 గంటలకు లక్ష్మీనారాయణ స్వామి వారికి పవళింపు సేవ. –న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ


గోకర్ణపల్లిలో చంద్రన్న కానుకలను పంపిణీ చేస్తున్న సర్పంచి సీపాన అనిత

గోకర్ణపల్లి(పొందూరు గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని గోకర్ణపల్లి గ్రామంలో సర్పంచి సీపాన అనిత ఆధ్వర్యంలో మంగళవారం రేషన్‌కార్డుదారులకు చంద్రన్న సంక్రాతి కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సీపాన పద్మ, మాజీ ఎంపీటీసీ సీపాన శ్రీరంగనాయకులు, మాజీ సర్పంచి సీపాన చక్రధరరావు, తదితరులు పాల్గొన్నారు.

కనిమెట్ట(పొందూరు గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని కనిమెట్ట గ్రామంలో మంగళవారం మాజీ సర్పంచి అన్నెపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ జన్మభూమి కమిటీ సభ్యులు అన్నెపు జనార్ధనరావు, కూన కృష్ణ, టి.రాధ, తదితరులు పాల్గొన్నారు.

పిల్లలవలస(పొందూరు గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని పిల్లలవలస గ్రామంలో ఏఎంసీ డైరెక్టర్ బి.పోలినాయుడు ఆధ్వర్యంలో మంగళవారం చంద్రన్న సంక్రాతి కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు రమణారావు, నర్శింహమూర్తి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ తమ్మినేని భారతి అన్నారు. మంగళవారం తహసీల్దార్ బాబ్జీరావు ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెతో పాటు తొగరాం వైద్యాధికారిణి భవ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు తమ్మినేని చంద్రశేఖర్, నీటి సంఘం అధ్యక్షులు తమ్మినేని అమర్‌నాధ్‌లతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

బూర్జ, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెదేపా ప్రభుత్వం కృషిచేస్తుందని జడ్పీటీసీ సభ్యుడు ఎ.రామకృష్ణ అన్నారు. మండలం 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో భాగంగా మంగళవారం కాలపర్తి, గుత్తావల్లి గ్రామ సర్పంచులు బి.పద్మావతి,హెచ్.మహాలక్ష్మీ ఆధ్వర్యంలో తహసీల్దారు సనపల కిరణ్‌కుమార్ అధ్యక్షతన సమావేశాలు నిర్వహించారు. వీటికి ముఖ్య అతిథులుగా మండల ప్రత్యేక అధికారి డిప్యూటీ లేబర్ కమిషనర్ వెంకటరత్నం, జడ్పీటీసీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు, రైతులకు ఈ-పాస్ పుస్తకాలు, వేతనదారులకు జాబ్‌కార్డులు, విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించారు. కాలపర్తి ఉపసర్పంచి రామినాయుడు, ఎంపీటీసీ శ్రావణి, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.


తొగరాంలో చంద్రన్న సరకులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ తమ్మినేని భారతి


గుత్తావల్లిలో చంద్రన్నకానుకలు అందిస్తున్న జడ్పీటీసీ సభ్యుడు


క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ రవికుమార్

జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలి

ప్రభుత్వ విప్ రవికుమార్

లయిదాం(పొందూరు), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల నుంచి యువత జాతీయ స్థాయి క్రీడాకారులుగా తయారవ్వాలని, దీనికి అవసరమైన తర్ఫీదుపొందాలని ప్రభుత్వ విప్ కూన రవికుమార్ పేర్కొన్నారు. మండలంలోని లయిదాం గ్రామంలో శివానంద ధర్మక్షేత్రం ఆధ్వర్యంలో స్వామి రామయోగి స్మారక జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ పోటీల్లో 40 జట్లు పాల్గొన్నాయి. సర్పంచి గొర్లె అనంతరామకృష్ణ, వీఆర్‌ఎల్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

తుప్పలు తొలగించాలి

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని దివంజిపేట గ్రామానికి వెళ్లే రహదారిలో రోడ్డుకు ఇరువైపులా తుప్పలు పేరుకుపోవడంతో ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. రహదారికి ఇరువైపులా తుప్పలు పేరుకుపోవడంతో వచ్చి వెళ్లే ప్రయాణికులు కనిపించక ప్రమాదాలు సంభవిస్తున్నాయన ఆవేదన చెందుతున్నారు. అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఫలితం లేకుండా పోతుందని ఆర్‌అండ్‌బీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే జిల్లా అధికారులు స్పందించి తుప్పలను తొలగించాలని కోరుతున్నారు.



నృత్యం చేస్తున్న విద్యార్థులు

ఉపాధ్యాయులు.. సమాజ నిర్మాతలు

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని, ప్రతి విద్యార్థికి సృజనాత్మక విద్యను అందించేందుకు కృషి చేయాలని పాలకొండ రాధాకృష్ణ బీఈడీ కళాశాల ప్రిన్సిపల్ బగాది సత్యానందరావు పేర్కొన్నారు. స్థానిక ఎస్ఎస్ఎన్ కల్యాణ మండపంలో మంగళవారం జరిగిన టీఎస్ఆర్ డైట్ కళాశాల 2015-2017 విద్యార్థుల వీడ్కోలు సభలో ఆయన మాట్లాడారు. అనంతరం టీఎస్ఆర్ డైట్ కళాశాల ప్రిన్సిపల్ బుడుమూరు సూర్యారావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సినీ గీతాలకు నృత్యాలు చేసి, అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఆర్ విద్యా సంస్థల కరెస్పాండెంట్ టి.చిరంజీవినాగ్, టీఎస్ఆర్ డిగ్రీ, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ ఎం.చక్రధర్, పి.వి.కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

గోతులను పూడ్చాలి

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కనుగులవలస గ్రామానికి వెళ్లే రహదారి అధ్వానంగా ఉందని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. రహదారి నిండా పెదపెద్ద గోతులు ఉండటంతో ప్రయాణించాలంటే ఇబ్బందులు పడుతున్నారని ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి రహదారిలో ఉన్న గోతులను పూడ్చాలని కోరుతున్నారు.

టీడీఆర్‌రాజుపేటలో అగ్నిప్రమాదం

టీడీఆర్‌రాజుపేట(బూర్జ), న్యూస్‌టుడే: మండలంలోని టీడీఆర్‌రాజుపేటలో మంగళవారం ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో రెండు పూరిళ్లు కాలి బూడిదయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ. 50 వేల నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా. ఈ ప్రమాదంలో సర్వం కోల్పోయామని బాధితులు చోడవరపు అప్పలనాయుడు, గొర్లె కళావతిలు తెలిపారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ప్రమాద సమాచారాన్ని అందుకున్న ఆమదాలవలస అగ్నిమాపక కేంద్రం సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేసినట్లు స్థానికులు తెలిపారు. బాధితులకు తక్షణ సాయంగా ప్రభుత్వం అందించే పది కిలోల బియ్యం, కొంత ఆర్థిక సాయం చేయనున్నట్లు తహసీల్దారు ఎస్.కిరణ్‌కుమార్ తెలిపారు.


అగ్నిప్రమాదంలో బూడిదైన పూరిళ్లు

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: పౌష్టికాహారం పిల్లలకు ఎంతో ఆరోగ్యకరమని ఎంపీడీవో అబీబ్ అన్నారు. మంగళవారం మండలంలోని సైలాడ పంచాయతీ కుమ్మరిపేట గ్రామంలో నిర్వహించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జన్మభూమి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు గర్భిణులకు సీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి జోగి చంద్రశేఖర్ అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

రైతుబజారులో నిన్నటి కూరగాయల ధరలు(కిలో రూపాయలలో)

టమాటా 15, వంకాయలు 36, బెండకాయలు 42, పచ్చిమిర్చి 45, కాకరకాయలు 28, వంకాయలు 40, క్యాబేజీ 25, క్యారెట్ 40, దొండకాయలు 28, బంగాళదుంపలు 14, గోల్కొండ చిక్కుడు 30, గోరు చిక్కుడు 30, ఉల్లిపాయలు 40, అల్లం 50, వెల్లుల్లి 50, ఆనపకాయ 16, అరటికాయలు(జత) 15, ములగకాయ(ఒకటి) 5. బియ్యం ధరలు: స్వర్ణ మసూరి 24, సాంబమసూరి 36, సన్నరకం బియ్యం 30.

–న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

విద్యాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

ఆమదాలవలస గ్రామీణం: రాష్ట్రంలో విద్యాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని సర్పంచి కూన అమ్మాజీ అన్నారు. మంగళవారం ఆమదాలవలస మండలం తోటాడ గ్రామంలో ప్రభుత ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రభుత్వం మంజూరు చేసిన ఏక రూపు దుస్తులు అమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందిస్తున్నారని అన్నారు. విద్యాకమిటీ ఛైర్మన్ రాజ్యలక్ష్మీ,పాఠశాల ఉపాధ్యాయులు విమలకుమారి,జగన్‌మోహన్, ప్రతాప్,కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల

గడ్డివాము దగ్ధం

జి.సిగడాం, న్యూస్‌టుడే : మండలం బాతువ గ్రామంలో మంగళవారం సాయంత్రం గ్రామానికి చెందిన కూనుబిల్లి ఈశ్వరరావు అనే రైతుకు చెందిన 15 ట్రాక్టర్ల గడ్డివాము దగ్ధమైంది. ఈ ప్రమాదం ఎలా జరిగిందో తెలియదని స్థానికులు చెబుతున్నారు. రాజాం, చీపురుపల్లి నుంచి అగ్నిమాపక కేంద్రాలకు సమాచారం అందించినా సకాలంలో వాహనాలు రాకపోవడంతో గడ్డి పూర్తిగా కాలిబూడిదైందని బాధితుడు ఈశ్వరరావు చెబుతున్నారు.

జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

జి.సిగడాం, న్యూస్‌టుడే: మంత్రి కిమిడి కళావెంకటరావు బుధవారం టంకాలదుగ్గివలస గ్రామంలో నిర్వహించే జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొంటారని ఎంపీపీ డొంక సూరీడమ్మ, జడ్పీటీసీ టంకాల లక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు అందరు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

సంక్షేమ ఫలాలు అందించేందుకే జన్మభూమి-మాఊరు

మంత్రి కళా వెంకటరావు



మాట్లాడుతున్న మంత్రి కిమిడి కళావెంకటరావు

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే : ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, పథకాల ఫలాలు అందరికీ అందించేందుకే జన్మభూమి కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని మంత్రి కిమిడి కళా వెంకటరావు అన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని మండలంలో జరజాం, సంతసీతారాంపురం గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సీఎం రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పూర్తికి తీవ్రంగా శ్రమిస్తున్నారన్నారు. అంతకుముందు జడ్పీ అధ్యక్షురాలు చౌదరి ధనలక్ష్మి మాట్లాడుతూ గ్రామాల్లోని సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తూ అన్ని రకాల మౌలిక సదుపాయాల కల్పనకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఎంపీపీ బల్లాడ వెంకటరమణారెడ్డి, తెదేపా జిల్లా పూర్వ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, మంత్రి తనయుడు రామ్‌మల్లిక్ నాయుడు తదితరులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల గూర్చి వివరించారు.

- జరజాం, సంతసీతారాంపురం గ్రామాల్లో పశువైద్య కేంద్రాలను నిర్వహించి ఉచితంగా పాడి రైతులకు మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బెండి మల్లేసు, వావిలిపల్లి రామకృష్ణ, డీసీఎంఎస్ ఉపాధ్యక్షుడు బోర సాయిరాం, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యుడు గాలి వెంకటరెడ్డి, పొందూరు మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు జీరు రామారావు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు మెండ రాజారావు, సర్పంచులు చౌదరి అవినాష్, పొందూరు భీమారావు, బోర శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, జి.గోవిందరావు, ఎంపీటీసీలు జగపతిబాబు, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పంచిరెడ్డి కృష్ణారావు పాల్గొన్నారు.

విద్యుత్తు సమస్యల పరిష్కారానికి చర్యలు

లావేరు, న్యూస్‌టుడే : మండలంలోని సదస్సులను మంగళవారం లోపెంట, లక్ష్మీపురం గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి కళా వెంకటరావు మాట్లాడుతూ రూ.4.5 కోట్లతో నియోజకవర్గంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే రూ.1.35 కోట్లతో 115 పంచాయతీల్లో లోఓల్టేజి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. రూ.6.5 కోట్లతో అల్లినగరం జాతీయ రహదారి కూడలి నుంచి కుప్పిలి గ్రామం వరకు పక్కా తారు రోడ్డు నిర్మాణం పూర్తిచేసి రహదారి సౌకర్యం కల్పించామన్నారు. మూడేళ్ల కాలంలో రైతులకు విత్తనాలు సరఫరా, ఎరువుల కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. జన్మభూమి సదస్సుల్లో ప్రజలంతా పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. తొలిత లోపెంట గ్రామంలో రూ.13 లక్షలతో నిర్మించిన నూతన పంచాయతీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. అలాగే కరగానపేటలో ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద మంజూరైన 34 ఇళ్లకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. లోపెంటలో మొక్కలు నాటి నీరు పోశారు. సామూహిక సీమంతాలు నిర్వహించారు. లక్ష్మీపురంలో ఉపాధిహామీ సీసీ రహదారి పనులను ఆయన ప్రారంభించారు. అలాగే గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సమావేశంలో సర్పంచులు నాయిని లక్ష్మి, కొల్లి యల్లమ్మ, ఎమ్పీటీసీ అలుపన నాగమ్మ, నాయకులు ముప్పిడి సురేష్, తోటయ్యదొర, మీసాల వెంకటరమణ, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తెలియజేయండి

లావేరు, న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు సదస్సుల్లో ప్రజల నుంచి వచ్చిన విన్నపాలు పరిశీలించి తక్షణం పరిష్కరించే చర్యలు చేపడతామని మండల ప్రత్యేకాధికారి రత్నకుమార్ అన్నారు. మంగళవారం గురుగుబిల్లి, చిగురుకొత్తపల్లి, తాళ్లవలస జన్మభూమి-మాఊరు సదస్సుల్లో పాల్గొని మాట్లాడారు. జీవనోపాధి కోసం వలసలు పోయే స్థితి తగ్గి ప్రభుత్వం చేపట్టే పనులతో ఆదాయ అభివృద్ధిని మండల ప్రజలు పొందారని ఆయన అన్నారు. మరింత ప్రగతి కోసమే ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నట్లు తెలిపారు. మండల ప్రత్యేక ఆహ్వానితుడు ముప్పిడి సురేష్ మాట్లాడారు. రైతు బంధు పథకాన్ని రైతులు వినియోగించుకోవాలని ఎ.ఎం.సి. ఛైర్మన్ ఇనుపగుర్తి తోటయ్యదొర కోరారు. మూడు గ్రామాల్లో 109 మందికి ఉపకారవేతనాలు, అంగన్‌వాడీ కార్యకర్తలకు వంట సామగ్రి , 23 మందికి పింఛన్లు, కొత్త రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. అలాగే 69 మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, సంక్రాంతి కానుకలు అందించారు. గురుగుబిల్లి గ్రామ సదస్సులో రక్షిత నీరు అందించాలని కోరారు.

పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

లావేరు, న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు సదస్సులు సందర్భంగా నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలను పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని రణస్థలం పశువైద్య సహాయ సంచాలకులు జయరాజ్ కోరారు. మంగళవారం లోపెంట, గురుగుబిల్లి, తాళ్లవలస గ్రామాల్లో పశువులను పరిశీలించి వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో లావేరు పశువైద్యాధికారి లావణ్య, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులకు పింఛన్లు మంజూరు చేయడం లేదు

రణస్థలం, న్యూస్‌టుడే: వితంతువులకు , అర్హులైన వృద్ధులకు పింఛన్లు అందడం లేదని మహంతిపాలెం గ్రామస్థులు అధికారులను ప్రశ్నించారు. గ్రామంలో అర్హులైన వారు చాలా మంది ఉన్నప్పటికీ వారెవరికీ ఇవ్వకుండా అర్హత లేకపోయినా కావాల్సిన వారికి మంజూరు చేస్తున్నారని పలువురు అధికారులను ప్రశ్నించారు. వితంతువులైన కంటు అప్పలసూరమ్మ, పిసిని అన్నపూర్ణ, గొర్లె లచ్చుమమ్మలకు రావడం లేదని అడిగారు. బంగారమ్మ ప్రమాదంలో వికలాంగురాలైతే పింఛను అందజేయడం లేదన్నారు. దీనిపై ఎంపీపీ గొర్లె విజయ్‌కుమార్ మాట్లాడుతూ గ్రామంలో 200 కుటుంబాలుంటే 104 వృద్ధాప్య, 50 అభయహస్తం పింఛన్లు వస్తున్నాయని, కుటుంబానికి ఒక పింఛను చొప్పున వస్తున్నాయన్నారు. సాంకేతిక సమస్యలేవైనా ఉంటే రాదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ధర్మారావు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వసతిగృహ సంక్షేమాధికారి డి.రాము సంక్షేమ పథకాలపై వివరించారు. గొర్లెపేటలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుమార్‌పట్నాయక్, ఉప తహసీల్దారు సత్యన్నారాయణ, సర్పంచి గొర్లె అప్పలనర్సయ్య, ఎంపీటీసీ ముల్లు కృష్ణ, ఉపాధ్యక్షుడు దుమ్ము అశోక్ , పలువురు అధికారులు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు వి.సురేష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


కరగానపేటలో భూమి పూజలో మంత్రి

రావాడ (రణస్థలం), న్యూస్‌టుడే : సమస్యల పరిష్కారానికే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తహసీల్దారు శ్రీరాములు అన్నారు. రావాడలో జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈకార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు , సర్పంచి లంక శ్యామ్, జన్మభూమి కమిటీ సభ్యులు లంక ప్రభాకర్, తెదేపా నాయకులు ఆనందరావు, కన్నయ్యరెడ్డి, సహదేవుడు, కనకారావు, అప్పలనాయుడు, కన్నయ్యరెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.


వాండ్రంగి కార్యక్రమంలో రేషన్‌కార్డులు అందిస్తున్న ఎంపీపీ డొంక సూరీడమ్మ


ఆనందపురం సభలో సంక్రాంతి కానుకలు అందిస్తున్న ప్రజాప్రతినిధులు

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

జి.సిగడాం, న్యూస్‌టుడే: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు చేపడుతున్నామని ఎంపీపీ డొంక సూరీడమ్మ అన్నారు. మంగళవారం వాండ్రంగి, ఆనందపురం, సంతవురిటి, దవళపేట గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నాలుగేళ్లగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై గ్రామసభల్లో సమీక్షించడంతోపాటు అర్హులైన వారిని గుర్తించి ప్రభుత్వ పథకాలు అందించేలా జన్మభూమి-మాఊరు కార్యక్రమం ఎంతోగానో దోహదం చేస్తుందని చెప్పారు. జడ్పీటీసీ టంకాల లక్ష్మి మాట్లాడుతూ జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆనందపురం గ్రామంలో సర్పంచి పొగిరి ప్రమీలారాణి మాట్లాడారు. వాండ్రంగి సర్పంచి బూరాడ వెంకటరమణ మాట్లాడుతూ అర్హులందరికీ పింఛన్లు, కార్డులు అందించామని తెలిపారు. ఈ సందర్భంగా వాండ్రంగి, ఆనందపురం, దవళపేట గ్రామాల నుంచి పింఛన్లు, రేషన్‌కార్డులు కోసం దరఖాస్తులు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు కుమరాపు రవికుమార్, మండల ఉపాధ్యక్షులు బాలబొమ్మ మహాలక్ష్మి, సర్పంచి కంచరాన సూరన్నాయుడు, బత్తుల సన్యాశిరావు, బాలబొమ్మ వెంకటేశ్వరరావు, ఆనందపురం ఎమ్పీటీసీ చిత్తిరి సీతంనాయుడు, పొగిరి నారాయణరావు, తహసీల్దార్ నర్సయ్య, పంచాయతీ విస్తరణాధికారి భాస్కరమూర్తి, ఏపీవో త్రినాధ, ఎంఈవో రవి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


పింఛన్లు మంజూరు చేయాలని కోరుతున్న మహంతిపాలెం గ్రామస్థులు


తాళ్లవలసలో మాట్లాడుతున్న జన్మభూమి ప్రత్యేకాధికారి రత్నకుమార్


రావాడలో సీమంతం నిర్వహిస్తున్న అధికార్లు, ప్రజాప్రతినిధులు


కార్యక్రమానికి హాజరైన ప్రజలు

కులవివక్షత చూపిస్తే కఠిన చర్యలు

హొంజరాం, (సంతకవిటి), న్యూస్‌టుడే : సమాజంలో సాంకేతక పరిజ్ఞానం పెరుగుతున్నా కులవివక్షత వీడడం లేదు , కులవివక్షత చూపించినా, రెండు గ్లాసుల విధానం అమలు చేసినా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు డీఎస్పీ జి.స్వరూప అన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రసిటీ కేసుపై మంగళవారం డీఎస్పీ దర్యాప్తు నిర్వహించారు. హొంజరాం గ్రామానికి ఆనుకొని నాగావళి నదిలో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాపై గ్రామంలో జరిగిన వివాదంలో గ్రామానికి చెందిన వంజమ్మ తనను కులం పేరుతో కొందరు దూషించారని, కొట్టారని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

శోభాయమానంగా..శోభాయాత్ర

రాజాం, న్యూస్‌టుడే: రాజాం పట్టణంలో శోభాయాత్ర మంగళవారం శోభాయమానంగా సాగింది. శ్రీభగవద్రామానుజుల జయంతి సందర్భంగా దీన్ని నిర్వహించారు. శ్రీవైష్ణవాచార్య పీఠాధిపతి తిరుమల రంగనాథం ఆధ్వర్యంలో ఇది కొనసాగింది. రాజాం పట్టణంలోని తెలగావీధి- సత్యనారాయణపురంలోని వెంకటేశ్వరాలయం నుంచి ప్రారంభమైన యాత్ర పట్టణంలోని ప్రధాన వీధులగుండా సాగింది. విష్ణు ఆలయం వరకు యాత్ర సాగింది. ఇటీవల 'రామానుజ వైభవం'పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

ఎచ్చెర్ల

శ్రీచక్రపురంలో పూజలు



అమ్మవారికి పూజలు చేస్తున్న ఆశ్రమ పండితులు

నవభారత్ కూడళి(ఎచ్చెర్ల), న్యూస్‌టుడే : ఎచ్చెర్ల మండలం నవభారత్ కూడలి సమీపంలోని శ్రీ చక్రపురంలో మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి అభిషేకాలు చేపట్టారు. అమ్మవారి కుంకుమ పూజలు చేశారు.

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే : ఎచ్చెర్ల మండలం కుంచాలకూర్మయ్యపేట వద్ద శ్రీ చక్రపురంలో నిర్వహించే మహాయజ్ఞం ద్వారా జిల్లా ప్రజలందరికి శుభం కలగాలని మంత్రి కిమిడి కళా వెంకటరావు అన్నారు. మండలంలోని శ్రీ చక్రపురం ఆలయాన్ని మంగళవారం ఆయన సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ అర్చకులు మంత్రికి స్వాగతం పలికి అమ్మవారికి పూజలు నిర్వహించారు. శ్రీ చక్రపురం పీఠం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించి భక్తులకు పంపిణీచేశారు. అనంతరం కొద్దిరోజుల్లో నిర్వహించబోయే మహాయజ్ఞం ఏర్పాటు పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తనయుడు రామ్‌మల్లిక్‌నాయుడు, సర్పంచి కోటిరెడ్డి, నిర్వాహక కమిటీ సభ్యులు రాధాకృష్ణ, గోవిందరావు, జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.



కాలువలకు మరమ్మతులు చేపట్టాలి

సమస్య: నిద్దాం ప్రధాన వీధిలో మురుగు కాలువలు మరమ్మతులకు చేరుకోవడంతో కాలువల్లో ఉన్న మురుగు నీరు రోడ్డుపై ప్రవహించి అధ్వానంగా తయారవుతున్నాయి. ఇళ్ల ముందు మురుగు ఉండడంతో దుర్వాసన భరించలేకపోతున్నాం. అధికారులు చర్యలు చేపట్టాలి.

పంపినవారు: శ్రీనివాసరావు, నిద్దాం

పరిష్కారం: నిద్దాం ప్రధాన వీధిలో కాలువ మరమ్మతుల కోసం ప్రతిపాదనలు పంపించాం. నిధులు విడుదల కాగానే కాలువ నిర్మాణ పనులు చేపడతాం. గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటాం.

- శంకరరావు, ఇన్‌ఛార్జి ఎంపీడీవో, జి.సిగడాం

తాగునీరు కలుషితం

సమస్య : జి.సిగడాం ప్రధాన వీధిలో తాగునీటి కుళాయి వద్ద పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో తాగునీరు కలుషితం అవుతుంది. కాలువల్లో పూడికలు నిల్వ ఉండడంతోపాటు పరిసరాలు అధ్వానంగా ఉంటున్నాయి. అధికారులు చర్యలు చేపట్టాలి.

పంపినవారు: స్థానికులు

పరిష్కారం: జి.సిగడాం గ్రామంలో రెండు రోజుల కిందట పారిశుద్ధ్య పనులు చేపట్టాం. పరిశీలించి తాగునీటి వనరుల వద్ద పరిశుభ్రం చేసేలా చర్యలు తీసుకుంటాం.

భాస్కరమూర్తి, పంచాయతీ విస్తరణాధికారి, జి.సిగడాం





దుర్వాసన భరించలేకపోతున్నాం

సమస్య: జి.సిగడాం వ్యవసాయ కార్యాలయం వైపు వెళ్లే దారిలో పెంటకుప్పలు నిల్వ ఉండడంతో దుర్వాసన భరించలేకపోతున్నాం. స్థానికంగా ఉన్నవారికి కూడా ఇబ్బందులు తప్పడం లేదు. దోమల బెడద కూడా ఎక్కువగా ఉంది. అధికారులు చర్యలు తీసుకోవాలి.

పంపినవారు: రామారావు, జి.సిగడాం

పరిష్కారం: జి.సిగడాం వ్యవసాయ కార్యాలయం వైపు వెళ్లే దారిలో పారిశుద్ధ్యం అధ్వాన్నంగా ఉన్న విషయం నా దృష్టికి వచ్చింది. పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

శంకరరావు, ఇన్‌ఛార్జి ఎంపీడీవో, జి.సిగడాం



జి.సిగడాం, న్యూస్‌టుడే:

నేడు మత్స్యకార గ్రామాల్లో పాఠశాలల తరగతులు బహిష్కరణ

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే : మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాలని కోరుతూ చేపడుతున్న ఉద్యమంలో భాగంగా ఎచ్చెర్ల మండలంలో బుధవారం మత్స్యకార పంచాయతీలు బుడగట్లపాలెం, బడివానిపేట, డీమత్స్యలేశం గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల తరగతులు బహిష్కరించి నిరసన తెలియజేస్తున్నామని మత్స్యకార సంక్షేమ సంఘం నాయకులు అల్లుపల్లి రాంబాబు, వారది ఎర్రయ్య, మూగి కొర్లయ్య తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ మత్స్యకార సంఘం రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు ఈ విధంగా నిరసన తెలియజేస్తున్నామని చెప్పారు.

మంచి, చెడులపై అవగాహన పెంచుకోవాలి

జి.సిగడాం, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే మంచి, చెడులపై అవగాహన పెంచుకోవాలని సమతా సొసైటీ మండల రిసోర్సుపర్సన్ రమణమ్మ అన్నారు. మంగళవారం పాలకండ్యాం, నిద్దాం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలని సూచించారు. మంచి అలవాట్లు పెంపొందించుకోవాలన్నారు. పాఠశాలల్లో ఏర్పాటుచేసిన బాల సంఘాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అలాగే నాగులవలస గ్రామంలో సమతా సొసైటీ కార్యకర్త పద్మ గ్రామస్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఆధ్యాత్మిక సాధనతో ప్రశాంతత

రేగిడి, న్యూస్‌టుడే : ఆధ్యాత్మిక, యోగా సాధనల ద్వారా మంచి మనశ్శాంతి లభిస్తుందని నిర్మళమైన మనస్సుతో చక్కని ఆరోగ్యం సాధ్యమవుతుందని టెక్కలి మండలం కాపుతెంబూరు దత్తపీఠానికి చెందిన నిర్విష్యానందస్వామి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రేగిడి దత్తపీఠంలో నిర్వహించిన జ్ఞాన బోధ సభలో ఆయన మాట్లాడారు. అంతకు ముందు గురుపాద పూజ, ప్రత్యేక హోమం నిర్వహించారు.

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం



యోగాసనాలు వేస్తున్న ఎచ్చెర్ల గురుకుల పాఠశాల/కళాశాల బాలికలు

జి.సిగడాం, న్యూస్‌టుడే: యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని బాతువ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణయ్య అన్నారు. మంగళవారం బాతువ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యోగా నేర్చుకోవడం ద్వారా ఏకాగ్రత పెరగడంతోపాటు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని చెప్పారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత విద్యార్థులు పాటించాలని తెలిపారు. ఈ సందర్భంగా శిక్షకులు యోగాపై విద్యార్థులతో పలు ఆసనాలు వేయించారు. అనంతరం విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే : విద్యార్థులు చిన్నప్పటి నుంచే యోగా ప్రక్రియలను జీవితంలో భాగం చేసుకోవాలని, యోగసనాలతో ఏకాగ్రత, మానసిక ప్రశాంతత కలుగుతుందని ట్రిపుల్ ఐటీ శ్రీకాకుళం యోగాచార్యులు ఈశ్వరరావు అన్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలోని విద్యార్థులకు మంగళవారం యోగాసనాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ట్రిపుల్ ఐటీ విద్యార్థినిలకు వివిధ రకాల యోగాసనాలపై గురుకుల విద్యార్థులకు అవగాహన కల్పించి, ఆసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానాచార్యులు రాధిక పాల్గొన్నారు.



విద్యార్థులకు యోగాపై శిక్షణ ఇస్తున్న దృశ్యం



శిక్షణ ఇస్తున్న ట్రిపుల్ ఐటీ విద్యార్థినిలు

6న వెంకటేశ్వరలో ప్రాంగణ ఎంపికలు

శ్రీ వెంకటేశ్వర క్యాంపస్ (ఎచ్చెర్ల), న్యూస్‌టుడే : ఎచ్చెర్ల మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 6వ తేదీన చెన్నైకు చెందిన థింక్ సూన్-బీపీవో సంస్థలో ఉద్యోగాలకు ప్రాంగణ ఎంపికలు నిర్వహిస్తున్నామని కళాశాల ప్రధానాచార్యులు గోవిందరాజు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ 2014 నుంచి 2017 వరకూ ఎదైనా డిగ్రీ ఉత్తీర్ణులైన (ఇంజినీరింగ్, ఫార్మసీ, బీకాం, ఎంబీఏ, బీఎస్సీ) జిల్లాలో ఏ కళాశాలలకు చెందిన విద్యార్థులైన హాజరుకావచ్చున్నారు. ఎంపికైన అభ్యర్థులు జనవరి నెలాఖరు నాటికి సంస్థలో ఉద్యోగం చేరాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 6న ఉదయం 9 గంటలకు ధ్రువపత్రాలతో హాజరుకావాలని తెలియజేశారు.

నరసన్నపేట

చంద్రన్న కానుకల పంపిణీ

లింగాలపాడు (నరసన్నపేట గ్రామీణం), న్యూస్‌టుడే: లింగాలపాడు, కొటారు పల్లిల్లో లబ్ధిదారులకు మంగళవారం చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల జన్మభూమి కమిటీ సభ్యుడు పూతి రమణ పలువురికి చంద్రన్న కానుకల సరుకులు అందజేశారు. కార్యక్రమంలో నీటి సంఘం సభ్యుడు ఎస్వీ రమణ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సేవకు యువత ముందుకు రావాలి

పోలాకి, న్యూస్‌టుడే: యువత స్వచ్ఛంద సేవకు ముందుకు రావాలని పోలాకి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ హరిప్రసాదరావు అన్నారు. కళాశాలలో మంగళ వారం జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ ఏర్పాటుచేసిన జూనియర్ సభ్యులను చేర్చుకునే కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి శాంతారావు మాట్లాడుతూ పోలాకి, నరసన్నపేట మండలాల్లో 200 మంది విద్యార్థులను సభ్యులుగా చేర్చుకున్నామన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



లబ్ధిదారులకు కొత్త రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

తామరాపల్లి, జమ్ము(నరసన్నపేట), న్యూస్‌టుడే: పేదల సంక్షేమంపై రాజీలేని విధంగా ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. తామరాపల్లి, జమ్ము గ్రామాల్లో మంగళవారం జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి పేద వారికి కనీస అవసరాలు తీర్చడమే ప్రభుత్వ ఏకైక లక్ష్యమన్నారు. అర్హులైన అందరికీ రేషన్‌కార్డులు, ఇళ్లు, పింఛన్లు అందజేస్తామన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకోవడం ద్వారా గ్రామాలను ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దేందుకు సహకారం అందించాలన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో దేశంలోనే మన రాష్ట్రం అగ్రగామిగా ఉంటుందన్నారు. జమ్ము గ్రామంలో జరిగిన గ్రామసభలో జలుమూరు మండలం బసివాడకు చెందిన ఎం.సోమేశ్వరరావుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.50వేల చెక్కును అందజేశారు. అదేవిధంగా పలువురు లబ్ధిదారులకు కొత్త రేషన్‌కార్డులు అందజేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ఎస్.బాలకృష్ణ, ఎంపీపీ శిమ్మ పార్వతమ్మ, జడ్పీటీసీసభ్యురాలు చింతు శకుంతల, తహసీల్దార్ జె.రామారావు, ఎంపీడీవో విద్యాసాగర్, మండల ప్రత్యేక ఆహ్వానితులు శిమ్మ పాపినాయుడు, సర్పంచులు చిట్టిబాబు, అన్ను అరుణ, ఎంపీటీసీసభ్యులు జామి వెంకటరావు, పీస కృష్ణ, వాన గోవిందరాజులు, గొద్దు జగన్మోహనరావు, గెంబలి ప్రభాకరరావు, కింజరాపు నారాయణరావు, కోళ్ల రాము, బైరి తవిటయ్య, అడపా చంద్రశేఖర్, నీటిసంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్, పూతి రమణ, ప్రసాద్, పలువురు అధికారులు, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

ప్రియాగ్రహారం(పోలాకి), న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు అర్హులందరికీ అందాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని జడ్పీటీసీసభ్యుడు గొండు రామన్న అన్నారు. మంగళవారం ప్రియాగ్రహారంలో నిర్వహించిన జన్మభూమి- మాఊరు గ్రామసభలో మాట్లాడారు. అనంతరం మండల ప్రత్యేకాధికారి ఎన్. దామోదరరావు మాట్లాడుతూ గత నాలుగు విడతలుగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు అభివృద్ధి పథకాలు వివరించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, ప్రజాప్రతినిధుల సందేహాలను నివృత్తి చేయడంతోపాటు పలు సమస్యలపై చర్చించారు. ఎంపీడీవో అలివేలు మంగమ్మ మాట్లాడుతూ కొత్తగా పింఛన్లు, రేషన్ కార్డుల మంజూరు వివరాలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి కృష్ణ, గృహనిర్మాణశాఖ ఏఈ రమేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరిలో వ్యక్తిత్వం వికసించాలి

చల్లవానిపేట(జలుమూరు), న్యూస్‌టుడే: ప్రతిఒక్కరిలో వ్యక్తత్వం వికసించాలంటే ప్రతి ఇంటా మరుగుదొడ్డి నిర్మించుకోవాలని మండల ప్రత్యేకాధికారి, డీఈవో ఎం.సాయిరాం పేర్కొన్నారు. జన్మభూమి -మాఊరు కార్యక్రమంలో భాగంగా లింగాలవలస, చల్లవానిపేట గ్రామాల్లో జరిగే సభల్లో ఆయన మాట్లాడారు. లింగాలవలసలో పలువురికి రైతులకు రుణ విమోచన పత్రాలు, చల్లవానిపేటలో పలువురు విద్యార్థులకు ఉపకార వేతనాల చెక్కులను అందించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్న ప్రాసనాలు నిర్వహించారు. చల్లవానిపేట గ్రామానికి చెందిన వృద్ధురాలు ఈగల రామలక్ష్మి మరుగుదొడ్డి నిర్మించాలని కోరగా, నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జలుమూరు ఏఎంసీ అధ్యక్షుడు వెలమల చంద్రభూషణరావు, తెదేపా ప్రధాన కార్యదర్శి బగ్గు గోవిందరావు, సర్పంచి పంచిరెడ్డి లలితకుమారి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు దుంగ స్వామిబాబు, ఎంపీటీసీసభ్యులు బుక్కా లక్ష్మణరావు, పాగోటి రోహిణీదేవి, ఎంపీడీవో వాసుదేవరావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

రాణా(జలుమూరు), న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను సద్వినియోగపరచుకోవాలని తహసీల్దారు ప్రవల్లికప్రియ అన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా రాణాలో మంగళవారం జరిగిన గ్రామసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామానికి చెందిన ఐదుగురు సభ్యులు ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. రేషను కార్డులు అందించాలని రెండు వినతులొచ్చాయి. కంట్రీబ్యూటరీ పింఛను అందించాలని ఒక వినతి వచ్చాయి. జోనంకి గ్రామంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఎంపీడీవో వాసుదేవరావు పాల్గొని పలు సూచనలిచ్చారు. విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించారు. పింఛను కోసం ఒక వినతి వచ్చాయి. ఆయా కార్యక్రమాల్లో పలువురు అధికారులు పాల్గొన్నారు.

చూడచక్కని గ్రామాల రూపకల్పనే లక్ష్యం కావాలి

వెంకటాపురం (సారవకోట), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చూడచక్కని గ్రామాల రూపకల్పనే లక్ష్యంగా కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, ఆయన ఆశయ సాధనకు అంతా సహకరించాలని మండల ప్రత్యేకాధికారి, డీపీవో కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. వెంకటాపురంలో మంగళవారం సర్పంచి జి.జయమ్మ అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రతి కుటుంబం మరుగుదొడ్డిని నిర్మించుకొని ఉపయోగించాలని ఆయన కోరారు. గ్రామసభలో పలువురు లబ్ధిదారులకు తెదేపా మండల అధ్యక్షుడు వి.రాఘవేంద్ర, తహసీల్దారు ఈశ్వరమ్మతో కలిసి చంద్రన్న సంక్రాంతి కానుకలు, వెలుగు ద్వారా విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశారు. బుడితిలో సర్పంచి ఎస్.రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి సాధు చిన్నికృష్ణం నాయుడు ప్రజాసంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను వివరించారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనగా భావించి చంద్రన్న బీమా, రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీ, చంద్రన్న సంక్రాంతి కానుకలు కార్యక్రమాలను అమలు చేస్తున్న విషయాన్ని గుర్తించాలన్నారు. ప్రజాసమస్యలు పరిష్కరించాలన్నదే జన్మభూమి-మాఊరు గ్రామసభల లక్ష్యమని ఎంపీడీవో జగదీశ్వరరావు అన్నారు. అనంతరం చీడిపూడి, అంగూరు, వెంకటాపురం, బుడితి గ్రామాల్లో విద్యార్థులతో ఆటాపాటా కార్యక్రమాన్ని సందడిగా నిర్వహించారు. గ్రామసభల్లో ఎంపీడీవో జగదీశ్వరరావు, ఎంపీటీసీసభ్యుడు రామారావు, సర్పంచి సుశీల, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాసప్రసాద్, మండల జన్మభూమి కమిటీ సభ్యులు, మండలస్థాయి అధికారులు, స్థానికులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



వెంకటాపురంలో చంద్రన్న కానుకలు అందజేస్తున్న డీపీవో, తదితరులు

నేడు ఎంఎల్ఆర్ కళాశాలలో ఉద్యోగమేళా

నరసన్నపేట, న్యూస్‌టుడే: స్థానిక ఎంఎల్ఆర్ కళాశాలలో బుధవారం ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ దాసునాయుడు తెలిపారు. ఫార్మా సంస్థల్లో శిక్షణ, ఉద్యోగం కోసం నిరుద్యోగ యువకులను ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్, క్రిస్టల్ మేనేజ్‌మెంటు సర్వీసెస్ ఆధ్వర్యంలో ఉద్యోగమేళాను నిర్వహిస్తున్నామని, నిరుద్యోగ యువత అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

విద్యుత్తు స్తంభానికి లారీ ఢీ

నరసన్నపేట, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై జమ్ము కూడలి వద్ద మంగళ వారం తెల్లవారుజామున ఓ లారీ అదుపు తప్పి విద్యుత్తు స్తంభాన్ని ఢీకొంది. టెక్కలి వైపు నుంచి శ్రీకాకుళం వైపు వెళుతున్న లారీ నరసన్నపేట మార్కెట్ కమిటీ గోడ సమీపంలోని విద్యుత్తు స్తంభాన్ని ఢీకొనడంతో విరిగిపోయింది. అయితే విద్యుత్తు తీగలు తెగకపోవడంతో ప్రమాదం తప్పింది.

సత్యం, ధర్మం విశిష్టతను తెలుసుకోవాలి

కిన్నెరవాడ(సారవకోట), న్యూస్‌టుడే: సత్యం, ధర్మం విశిష్టతను ప్రతి ఒక్కరూ తెలుసుకుని మెలిగినప్పుడే సమాజం సుఖశాంతులతో ఉంటుందని జలుమూరు మండలం నగిరికటకంకు చెందిన రామకృష్ణశర్మ అన్నారు. కిన్నెరవాడ గ్రామ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో మంగళవారం ఆధ్యాత్మిక వేత్త కొరపాక సిద్ధయ్యస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. తొలుత వీరబ్రహ్మేంద్రస్వామికి ప్రత్యేక పూజలు, క్షీరాభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి లచ్చుము, చల్లవానిపేట పీఏసీఎస్ అధ్యక్షుడు వాన కనకయ్య, పలువురు ఆధ్యాత్మిక వేత్తలు, భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థి అదృశ్యంపై కేసు నమోదు



మన్నేల హరి

సారవకోట, న్యూస్‌టుడే: పాఠశాలకు వెళ్తానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరి వెళ్లిన 7వ తరగతి విద్యార్థి మన్నేల హరి (13) తిరిగి ఇంటికి రాకపోవడంతో బాలుడి నాన్నమ్మ మన్నేల చెల్లమ్మ మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ. సత్యనారాయణ చెప్పారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... సారవకోట మండలం కేజేపురం పంచాయతీ జగన్నాథపురంలో నాన్నమ్మ వద్ద ఉంటూ పాతపట్నం మండలం తెంబూరు ఉన్నత పాఠశాలలో హరి 7వ తరగతి చదువుతున్నాడు. గత నెల 28న ఉదయం పాఠశాలకు వెళ్తానని చెప్పి బయలుదేరి వెళ్లిన తిరిగి ఇంటికి చేరలేదు. హరి తండ్రి లక్ష్మణ రావు దుబాయిలో ఉంటుండగా, తల్లి భారతి గృహనిర్మాణం నిమిత్తం విశాఖ పట్నంలో ఉంటున్నారు.

ప్రింటరు కొనుగోలుకు వితరణ

కొమనాపల్లి(జలుమూరు), న్యూస్‌టుడే: తాను చదువుకున్న పాఠశాలకు అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో కొమనాపల్లి పాఠశాలకు పూర్వ విద్యార్థి దాసరి రామకృష్ణ అవసరమైన జిరాక్సు ప్రింటరును కొనుగోలు చేయాలని కోరుతూ సర్పంచి కనుచు రవికుమార్ ఆధ్వర్యంలో రూ.12 వేలు నగదును ప్రధానోపాధ్యాయుడు మెండ సాయిబాబుకు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు లండ గోవిందరావు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు సాధు ఉమారావు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎర్ర కలువలతో లక్ష్మీహోమం

చీడిపూడి(సారవకోట), న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకొని చీడిపూడిలోని వెంకటేశ్వరస్వామి ఆలయ సన్నిధిలో మంగళవారం ప్రధాన అర్చకులు పి.రామానుజాచార్యులు ఆధ్వర్యంలో 108 ఎర్ర కలువలతో లక్ష్మీహోమం నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు జానీబాబు శాస్త్రోక్తంగా హోమాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామిని పూలమాలలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యాసామగ్రి కిట్లు పంపిణీ

అల్లాడ(జలుమూరు), న్యూస్‌టుడే: అల్లాడ పంచాయతీ పరిధిలో గల అల్లాడ, రామదాసుపేట పాఠశాలల విద్యార్థులకు మావుడూరి పార్వతీశ్వరశర్మ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ సభ్యులు సహకారంతో జలుమూరు ఏఎంసీ డైరెక్టర్ హనుమంతు రంగనాథం విద్యాసామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకుడు రమణమూర్తి, ప్రధానోపాధ్యాయిని లలిత కుమారి పాల్గొన్నారు.

గుణాత్మకమైన విద్యనందించాలి

డీఈవో సాయిరాం

లింగాలవలస(జలుమూరు), న్యూస్‌టుడే: విద్యార్థులకు ఉపాధ్యాయులు గుణాత్మకమైన విద్యనందించాలని డీఈవో ఎం.సాయిరాం పేర్కొన్నారు. లింగాలవలస ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో దస్త్రాలను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి వారి నుంచి సమాధానాలు రాబట్టారు. పదోతరగతిలో నూరుశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషిచేయాలని ఆయన సూచించారు. పదోతరగతిలో 22 మంది విద్యార్థులుండగా, ఎన్ని కుటుంబాలకు మరుగుదొడ్లు ఉన్నాయని, ఇంకా ఎంతమందికి లేవని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లు లేనివారు తల్లిదండ్రులకు అవగాహన కల్పించి నిర్మించుకోవాలని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం వంటకాలను పరిశీలించారు. ఆయనవెంట ప్రధానోపాధ్యాయుడు గోవిందరావు, సీఆర్పీలు రవికుమార్, వైకుంఠరావు, పలువురు ఉపాధ్యాయులున్నారు.



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డీఈవో సాయిరాం

విద్యార్థుల్లో పోటీతత్వం అలవరచుకోవాలి

లింగాలవలస(జలుమూరు), న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే పోటీతత్వం అలవరచుకోవాలని ఎంఈవో బమ్మిడి మాధవరావు పేర్కొన్నారు. జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా లింగాలవలస ఉన్నత పాఠశాలలో మంగళ వారం విద్యార్థులకు నిర్వహించిన ముగ్గుల పోటీలను తిలకించారు. వివిధ రంగులతో విద్యార్థులు వేసిన ముగ్గులు కనువిందు చేశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలపై విద్యార్థులు ఆసక్తి కనబరచాలని ఆయన సూచించారు. బాగా ముగ్గులు వేసిన విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గోవిందరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా మేల్కొలుపు ప్రార్థనలు

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని దేవరపేట, వెంకమ్మపేటవీధిల్లో మేల్కొలుపు ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ధనుర్మాస ప్రవచనాలు చేశారు.

పాలకొండ

విద్యుత్తుబిల్లులు చెల్లింపు కేంద్రం మార్పు

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యుత్తు బిల్లుల కేంద్రాన్ని పట్టణ ప్రధాన రహదారి నుంచి నగర పంచాయతీ ఎదురుగా నూతనంగా నిర్మించిన విద్యుత్తు రెవెన్యూ కార్యాలయానికి మార్పుచేసినట్లు ఆ శాఖ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఐ. తవుడు పేర్కొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోండి

ఘనంగా ప్రారంభమైన జన్మభూమి- మా ఊరు కార్యక్రమం



కుమ్మరిగుంటలో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో మాట్లాడుతున్న పాలకొండ తెదేపా ఇన్‌ఛార్జి జయకృష్ణ

కుమ్మరిగుంట, (వీరఘట్టం గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని పాలకొండ తెదేపా ఇన్‌ఛార్జి నిమ్మక జయకృష్ణ పేర్కొన్నారు. ఆయన మంగళవారం మండలంలోని కుమ్మరిగుంట గ్రామంలో నిర్వహించిన 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అన్నివర్గాల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని సంక్షేమ పథకాలు అమలుచేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో తోటపల్లి ప్రాజెక్టు ఛైర్మన్ నిమ్మక పాండురంగ, రౌతు దామోదరరావు, సర్పంచి గుడివాడ నరసమ్మ, ఎంపీటీసీ రామయ్య, వై. విశ్యామ్‌కుమార్, ఎంపీడీవో ఎం. చంటిబాబుతో పాటు జన్మభూమి-మాఊరు బృంద సభ్యులు పాల్గొన్నారు. మండలంలోని పనసనందివాడ గ్రామంలో సర్పంచి కొరికాన సన్యాసినాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో తహసీల్దార్ ఎం. వి. రమణతోపాటు బృందసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణులకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సీమంతాలు నిర్వహించారు. వైద్యశిబిరాలు ఏర్పాటు చేశారు.

పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే: జన్మభూమి మా ఊరు గ్రామసభలు సద్వినియోగం చేసుకోవాలని నగరపంచాయతీ అధ్యక్షురాలు పల్లా విజయనిర్మల పేర్కొన్నారు. మంగళవారం నగరపంచాయతీ పరిధిలో 1, 2, 3, 5 వార్డులో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తోటపల్లి కాలువలు ఆధునికీకరణ తక్షణం చేపట్టాలంటూ అధికారులకు వినతిపత్రాన్ని ఆసుపత్రి అభివృద్ధికమిటి అధ్యక్షులు వెన్నపు శ్రీనివాసరావు, సాధన సమితి ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు, తెదేపా నాయకులు కోలా మూర్తి తదితరులు అందించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ పాలకవర్గ సమన్వకర్త పల్లా కొండలరావు, ఉపాధ్యక్షురాలు సిరిపురపు చూడామణి, కౌన్సిలర్లు నమ్మి చిన్నమ్మి, కోలా లక్ష్మి, నీలాపు శారద, నగరపంచాయతీ కమిషనర్ పి. బాలాజీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌కేరాజపురం గ్రామసభలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు.

పాలకొండ గ్రామీణం న్యూస్‌టుడే: జన్మనిచ్చిన జన్మభూమికి ప్రతిఒక్కరం రుణపడి ఉందామని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల డా. పప్పల కృష్ణారావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాలలో జన్మభూమి ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

పాలకొండ, న్యూస్‌టుడే: సింగన్నవలస, ఓని గ్రామాల్లోనూ జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి శీమల నిర్మల, ఎంపీపీ వారాడ లక్ష్మి, జడ్పీటీసీ సభ్యులు సామంతుల దామోదరరావు, మార్కెట్ కమిటి అధ్యక్షులు చింత సంగన్నాయుడు, సర్పంచి తిర్లంగి అప్పారావు, తహసీల్దార్ వరప్రసాద్ పాల్గొన్నారు.

పెద్దదిమిలి(భామిని),న్యూస్‌టుడే : పెద్దదిమిలిలో మంగళవారం సర్పంచి ఎ. రామినాయుడు ఆధ్వర్యంలో 5వ విడత జన్మభూమి- మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చల్లామల్లేశ్వరరావు, వ్యవసాయాధికారి జి. మురళీకృష్ణ, ఎంఆర్ఐ వెంకటరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ భాస్కరరావు, ఏపీవో బాబురావు, ఎంఈవో శ్రీనివాసరావు, ఐసీడీఎస్ సుపర్‌వైజర్ జ్యోతిలక్ష్మి పాల్గొన్నారు.

చిన్నదిమిలి(భామిని),న్యూస్‌టుడే: చిన్నదిమిలిలో సర్పంచి పాశర్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో చల్లా మల్లేశ్వరరావు ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధికారులు ప్రభుత్వ పథకాలను తెలియజేశారు.

మనుమకొండ(భామిని గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను గిరిజనులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని మండల ప్రత్యేకాధికారి గార రమణమ్మ కోరారు. భామిని మండలం మనుమకొండలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బత్తిలిలోనూ జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు.

సీతంపేట, న్యూస్‌టుడే : ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని ఐటీడీఏ పీవో ఎల్. శివశంకర్ పేర్కొన్నారు. సీతంపేట మండలం మర్రిపాడు గ్రామంలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పీవో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఇంటివద్ద వ్యక్తిగత మరుగుదొడ్డి ఉండాలన్నారు. రహదారులు లేక, కొండలపైన గ్రామాల్లో మరుగుదొడ్డి నిర్మించుకునే లబ్ధిదారులకు అధనంగా రూ. 3,000 అందజేస్తామన్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలన్నారు. 27 పీహెచ్‌సీలను 24 గంటల పాటు పనిచేసే ఆసుపత్రులుగా మార్చినట్లు తెలిపారు. అనంతరం గిరిజన లబ్ధిదారులకు చంద్రన బీమా, చంద్రన్న కానుకలను అందజేశారు. ఐసీడీఎస్ సీడీపీవో నాగరాణి ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక సీమంతాల కార్యక్రమంలో పీవో పాల్గొన్నారు. పూతికవలసలో సైతం పీవో పాల్గొన్నప్పటికి అక్కడి గిరిజనులు జన్మభూమిని బహిష్కరించడంతో అధికారులు వెనుదిరిగారు. పశువైద్య శిబిరాన్ని సందర్శించి మేకకు ఇంజెక్షన్ వేశారు. పెద్దపొల్లలో తహసీల్దారు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమం జరిపారు.



మాట్లాడుతున్న నగరపంచాయతీ అధ్యక్షురాలు పల్లా విజయనిర్మల

మండల తెదేపా అధ్యక్షులు బి. వెంకటరమణ, ఆదివాసీ సంఘాల జేఏసీ నాయకుడు ఎస్. పి. పెంటయ్య, పి. కుమార్‌లు షెడ్యూల్డ్ ప్రాంత సమస్యలు, బోయ, వాల్మీకులను ఎస్టీల్లో చేర్చరాదంటూ వినతులు ఇచ్చారు. మరికొన్ని సమస్యలు పీవో దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమాల్లో పీఏవో భవానీశంకర్, ఎంపీడీవో డబ్ల్యూ. రాధాకృష్ణన్, ఏపీడీ డోల లక్ష్మి, ఏఈఈలు ఎస్. ఎస్. ఆర్. మూర్తి, సంగమేష్, సర్పంచి బి. హేమలత, ఎంపీటీసీలు లక్ష్మి, బి. దమయంతినాయుడు, బి. వెంకటరమణ, ఏవో ప్రసాద్, ఎంఈవో ఆనందరావు, ఏపీవోలు శంకరరావు, రాజ్‌కుమార్, ఏఎస్సై రమణ, వైద్యాధికారి జి. తిరుపతిరావు, ఏడీ బి. రాజ్‌గోపాల్, ఏపీఎం గోవిందరాజు, పశువైద్యాధికారి సాహు, ఎమ్మార్వై దుర్గారావు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



సీతంపేట:మర్రిపాడులో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో శివశంకర్



పెద్దదిమిలిలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం



చిన్నదిమిలి జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీవో చల్లా మల్లేశ్వరరావు, సర్పంచి పి.నాగేశ్వరరావు



పాలకొండ:లుంబూరు గ్రామంలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్థులు

తొలిరోజు... నిలదీతలు!!

పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే: జన్మభూమి గ్రామసభల్లో మొదటి రోజు నిరసనల మధ్య ప్రారంభమయ్యాయి. ● **వెలగపాటు గ్రామసభలో :** ఎస్సీ కాలనీల్లో మురుగుకాలువలు నిర్మించలేదని, మూడేళ్లుగా విన్నవిస్తున్నా అధికారులు పట్టించుకోలేదని వెలగవాడ గ్రామస్థులను అధికారులను ప్రజలు నిలదీశారు. తమ పట్ల వివక్షచూపుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఎంపీటీసీ సభ్యురాలు బొత్స పుష్ప వారికి మద్దతు పలికారు. దీనిపై ఎంపీడీవో ఆర్. తిరుపతిరావు మాట్లాడుతూ జన్మభూమి గ్రామసభలు పూర్తయిన వెంటనే సిబ్బందిని పంపి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.● లుంబూరు గ్రామంలో అర్హులైన వారికి పింఛన్లు, ప్రభుత్వ పథకాలు అందకుండా అడ్డుకుంటున్నారని, జాబితాల్లో ఉన్న వారిని సైతం తొలగిస్తున్నారని గ్రామానికి చెందిన పలువురు అధికారులను నిలదీశారు. తక్షణం అర్హులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీంతో కొద్ది సమయం గ్రామసభ గందరగోళంగా మారింది. అర్హులకు న్యాయం జరుగుతుందని ఆర్డీవో రెడ్డి గున్నయ్య తెలిపారు.

బహిష్కరణలు

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట మన్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి మొదటి రోజే తీవ్ర అవరోధం కలిగింది. బోయ, వాల్మీకీ(బీసీ-ఏ) కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చుతున్నట్లు ప్రభుత్వం శాసనమండలిలో తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గిరిజనులు జన్మభూమిని బహిష్కరించారు. సీతంపేట మండలం పూతికవలస, టిటుకుపాయి పంచాయతీల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమాన్ని పూర్తిగా బహిష్కరించారు. పెద్దపొల్లలోనూ బహిష్కరించేందుకు నిర్ణయించిన గిరిజనులకు అధికారులు, ఇతర నాయకులు ఒప్పించడంతో సభ జరిపేందుకు చివరిలో అంగీకరించారు. పూతికవలస గ్రామసభకు ఐటీడీఏ పీవో శివశంకర్ హాజరైనప్పటికి తమ సమస్య తెలియజేసి బహిష్కరిస్తున్నట్లు ఆదివాసీ సంఘాల జేఏసీ నాయకులు పత్తిక కుమార్, వి. భానుచందర్ తదితరుల ఆధ్వర్యంలో గిరిజనులు ప్రకటించారు. మర్రిపాడులో ఐటీడీఏ పీవో శివశంకర్‌కు ఆదివాసీ సంఘాల జేఏసీ నాయకుడు, భాజపా గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. పి. పెంటయ్య, మండల తెదేపా అధ్యక్షులు బి. వెంకటరమణలు వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు.

కోటదుర్గమ్మ ఆలయ సమాచారం

● ఉదయం అయిదు గంటలకు సుప్రభాతసేవ, అలంకరణ, అర్చన.● 5.30 మంగళహారతి.* ఆరు గంటలకు ఉత్సవ ఆరాధన.● ఆరుగంటల నుంచి 11 గంటల వరకు కుంకుమార్చనలు ● ఆరు నుంచి ఒంటి గంట వరకు ఘటోత్సవాలు ● 12.00 గంటలకు మహారాజభోగం. దర్శనాలు నిలుపుదల.● 12.30 గంటల నుంచి భక్తులకు దర్శనాలు ● సాయంత్రం 6.15 గంటలకు అర్చన, ధూపం, మంగళహారతి.● 6.30 గంటలకు ప్రత్యేక పూజలు ● రాత్రి ఎనిమిది గంటలకు మంగళహారతి.* రాత్రి తొమ్మిది గంటలకు పవళింపుసేవ.

- న్యూస్‌టుడే, పాలకొండ.

తెరపై ఈనాడు

★ పాలకొండ : రామాకళామందిర్: హలో

★ వెంకటగౌరి: ఎంసీఏ (మిడిల్‌క్లాస్ అబ్బాయి)

- న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

'జన్మభూమి-మాఊరు'ను బహిష్కరిస్తున్నా..

వండువ, (వీరఘట్టం గ్రామీణం), న్యూస్‌టుడే : తమ స్వగ్రామమైన వండువలో బుధవారం నిర్వహించనున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు పాలకొండ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి మంగళవారం తన ఇంటివద్ద ప్రకటించారు. నాలుగేళ్లుగా తమ గ్రామాభివృద్ధి కుంటుపడిందన్నారు. ఇప్పటివరకు నాలుగు జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు ఇక్కడ నిర్వహించారని, ప్రతిసారి గ్రామస్థులు విన్నపాలు అందజేయడమే తప్ప పరిష్కారం చూపలేదని ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామంలో 56 మంది అర్హులైనవారికి పింఛన్లు మంజూరుచేయడంలేదని, సుమారు వంద కుటుంబాలవారికి ఉపాధిహామీ జాబ్‌కార్డులు ఇవ్వలేదని చెప్పారు.



ఎమ్మెల్యే కళావతి

గ్రామసభ తీర్మాణం చేసి ఇచ్చినప్పటికి ఉపాధిహామీ పనులు చేయడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల ఆటస్థలం అభివృద్ధి, శ్మశానవాటిక అభివృద్ధి పనులు కోసం తాను స్వయంగా చెప్పినప్పటికి వాటి జోలికిపోలేదని పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి మరుగుదొడ్డి ఉండాలని ప్రభుత్వం ప్రకటిస్తున్నా, తమ గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు చాలా మందికి బిల్లులు చెల్లించడంలో జాప్యం చేస్తున్నారన్నారు. ఇందుకు నిరసనగా తమ గ్రామంలో బుధవారం జరుగుతున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని బహిష్కరించేందుకు నిర్ణయించినట్లు ఆమె ప్రకటించారు.

భామినిలో చోరీ

భామిని,న్యూస్‌టుడే : మండల కేంద్రమైన భామిని నాయుడు వీధిలో జరిగిన చోరీ కలకలం రేపింది. మంగళవారం ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు పోతల రాజారావు, కాకర్ల తేజలమ్మ అనే రెండు ఇళ్ల వద్ద గుర్తు తెలియని చోరీకి పాల్పడ్డారు. ఇరు కుటుంబసభ్యులు లేని సమయంలో ఈ చోరీకి పాల్పడ్డారు. దీనిపై బాధితులు బత్తిలి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నేటి నుంచి ఎన్‌ఎస్‌ఎస్ సేవా శిబిరం

ఎమ్.రాజపురం, (వీరఘట్టం గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని ఎమ్. రాజపురం గ్రామంలో 3వ తేదీ(బుధవారం) నుంచి 9వ తేదీ వరకు ఎన్‌ఎస్‌ఎస్ సేవా శిబిరాన్ని ఏర్పాటుచేసినట్లు ప్రోగ్రాం అధికారి కె. రవిశంకర్ తెలిపారు. ఈకార్యక్రమాన్ని విజయవంతంచేయాలని ఆయన కోరుతున్నారు.

పెట్రోల్ ధరలు

పాలకొండ నగరపంచాయతీ పరిధిలో బుధవారం లీటరు పెట్రోల్ ధర రూ. 75.95, డీజిల్ రూ. 66.93గా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ధరలు బుధవారం ఉదయం ఆరు గంటల నుంచి అమల్లోకి వస్తాయి.

- న్యూస్‌టుడే, పాలకొండ

మంచి కర్మలతోనే మోక్షం

పాలకొండ, న్యూస్‌టుడే: మంచి కర్మలతోనే మోక్షం లభిస్తుందని ఆధ్యాత్మికవేత్త ఎన్‌వీరమణ పేర్కొన్నారు. మండలంలోని తుమరాడ గ్రామంలో పౌర్ణమి సందర్భంగా మంగళవారం సమరతసతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన భగవద్గీత, రామాయణంలోని పలు ఘట్టాలను భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో శంభాన అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యా....ఫిర్యాదు చేయండి

పాలకొండ, న్యూస్‌టుడే : నగరపంచాయతీ పరిధిలో తాగునీటి సమస్యలు ఉంటే నగరపంచాయతీ ఏఈ సురేష్‌కు ఫిర్యాదు చేయవచ్చు. 9959226806 నెంబరుకు సమస్యను వివరించవచ్చు. నగరపంచాయతీ పరిధిలోని 20 వార్డుల్లో ఎక్కడైనా తాగునీటి సమస్య ఉంటే ఏ సమయంలోనైనా ఫిర్యాదు చేయవచ్చు.

సంక్రాంతి సరకులపై ఫిర్యాదు

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: చంద్రన్న సంక్రాంతి సరకులకు చౌకధరల నిర్వాహకులు ఒక్కో కార్డుదారుని నుంచి రూ. 20వరకు వసూలు చేస్తున్నారంటూ 1100కు ఫోన్‌చేసి అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు. స్థానిక సెగిడి వీధిలో ఉన్న రేషన్‌దుకాణం డీలరుపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. హడ్కోకాలనీలోనూ వసూలు చేస్తున్నారంటూ స్థానికులు ఫిర్యాదు చేశారు.

4న 5కె రన్

పాలకొండ, న్యూస్‌టుడే : జన్మభూమి గ్రామసభల్లో భాగంగా ఈ నెల 4న 5కె రన్ నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్తు అభివృద్ధి అధికారి ఆర్. తిరుపతిరావు పేర్కొన్నారు. అన్ని పంచాయతీల్లోనూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 6.30 గంటల నుంచి 7.30 గంటల వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

4న పాలకొండలో జాబ్‌మేళా

పాలకొండ, న్యూస్‌టుడే: విశాఖపట్నంనకు చెందిన స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్, క్రిస్టల్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఈ నెల 4న స్థానిక కృష్ణసాయి డిగ్రీకళాశాలలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రధానాచార్యులు కె. రామినాయుడు తెలిపారు. ఎంపికైన వారికి ఫార్మారంగంలో ఉచితంగా 35 రోజులు పాటు శిక్షణ ఉంటుందన్నారు. అనంతరం ఫార్మాకంపెనీల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, డిప్లొమో చేసిన పురుషులు ఉదయం పది గంటల నుంచి నిర్వహించనున్న జాబ్‌మేళాకు ధ్రువపత్రాలతో హాజరుకావాలని కోరారు.

మెరుగైన ఉపాధి పొందండి

పాలకొండ, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను వినియోగించుకుని మత్స్యసంపదతో మెరుగైన ఉపాధి పొందాలని నగరపంచాయతీ అధ్యక్షురాలు పల్లా విజయనిర్మల పేర్కొన్నారు. మంగళవారం జన్మభూమి గ్రామసభల్లో భాగంగా పట్టణంలోని మత్స్యకారులకు 5.20 లక్షల చేపపిల్లలను పంపిణీ చేశారు. అనంతరం లుంబూరు గ్రామంలో 1.60 లక్షల చేపపిల్లలను పంపిణీ చేశారు. చేపపిల్లలను చెరువుల్లో విడిచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అభివృద్ధి అధికారి కె. గంగాధరరావు, సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరమణతోపాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



చెరువులో చేపపిల్లలను విడిచిపెడుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



నీరొచ్చిందోచ్!



వెలగవాడ వద్ద ప్రవాహం

రబీలో అంతా ఆరుతడి పంటలు వేసుకోవాలన్న అధికారుల సూచనల మేరకు మండలంలో రైతులంతా అపరాలను వేశారు. గతంలో కంటే రబీలో సాగు విస్తీర్ణం ఈ ఏడాది పెంచేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. అయితే రైతులంతా రబీలో అపరాలు వేశారు. డిసెంబరు 16న ప్రాజెక్టు ద్వారా నీరు విడుదల చేసినా సకాలంలో పాలకొండ మండలానికి చేరలేదు. దీంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. దీనిపై ఇటీవల 'ఈనాడుమినీ'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు సాగునీటిని విడుదల చేశారు. ప్రస్తుతం కాలువలో నీరు అడుగు మేర ప్రవహిస్తుంది. దీంతో రైతులకు రబీలో సాగునీటి ఇక్కట్లు తొలగాయి.

- న్యూస్‌టుడే, పాలకొండ

రహదారిని పరిశీలించిన పీవో

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట మండలం రేగులగూడ నుంచి ఎగువద్వారబందం వరకు రూ. 1.10 కోట్లతో చేపడుతున్న రహదారిని ఐటీడీఏ పీవో ఎల్. శివశంకర్ పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. మార్చి 31 నాటికి అన్ని గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆయనతో పాటు ఏఈలు వీర్రాజు, గౌరునాయుడులు ఉన్నారు.

నేటి నుంచి ఐటీడీఏ వద్ద రిలే నిరాహార దీక్షలు

సీతంపేట, న్యూస్‌టుడే : బోయ, వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చుతున్నట్లు అసెంబ్లీలో తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండు చేస్తూ ఈనెల 3వ తేదీ(నేటి నుంచి) నుంచి సీతంపేట ఐటీడీఏ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు గిరిజన ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షులు ఎన్. కాంతారావు, జిల్లా నాయకుడు కె. కాంతారావు తదితరులు తెలిపారు. ఈకార్యక్రమంలో గిరిజన ఐక్యవేదిక నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు, గిరిజనులు పాల్గొనాలని వారు కోరారు.

మానసిక ఉల్లాసానికే క్రీడలు

భామిని, న్యూస్‌టుడే : జిల్లా స్థాయిలో 'ఈనాడు' నిర్వహించిన క్రికెట్ పోటీలో భామిని ఏపీ మోడల్ జూనియర్ కళాశాల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచినందుకు ఆ కళాశాల ప్రిన్సిపల్ మంజుబహుదూర్ అభినందనలు తెలిపారు. 94 జట్లు పాల్గొన్న ఈ పోటీల్లో తమ జట్టు ఈ స్థానంలో నిలిచి ప్రైజ్‌మనీని, ధ్రువపత్రాలు అందుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ క్రికెట్ టీంలో కెప్టెన్‌గా అర్జున్ సాహూ వ్యవరించి టీం సభ్యులకు సూచనలు సలహాలు ఇచ్చి టీంని గెలుపుబాటలో ఉంచారని అభినందించారు.



ఈనాడు క్రికెట్ ట్రోఫీతో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ మంజూబహుదూర్, క్రికెట్ టీం విజేతలు

చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ

నడుకూరు, (వీరఘట్టం గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని నడుకూరు గ్రామంలో బుధవారం చంద్రన్న సంక్రాంతి కానుకలను సర్పంచి వై. జయశ్రీ, జన్మభూమి కమిటీ సభ్యులు ఎల్‌వీఎస్‌ఆర్‌కే సత్యంనాయుడు, పాలకొండ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు వెలగాడ శ్రీనివాసరావు చేతులమీదుగా పంపిణీ చేశారు.



నడుకూరులో చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేస్తున్న సర్పంచి జయశ్రీ, జన్మభూమి కమిటీ సభ్యులు



ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా కమిటీలతో ఏఎస్సై బాలుడు, ఇతర పోలీసులు

జీవితాలను నాశనం చేసుకోవద్దు

భామిని, న్యూస్‌టుడే : ర్యాగింగ్ ఒక భూతం లాంటిదని, దీని కోసం జీవితాలను నాశనం చేసుకోవద్దని బత్తిలి ఏఎస్సై బాలుడు పేర్కొన్నారు. మంగళవారం భామిని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఏపీ మోడల్ జూనియర్ కళాశాలలో ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి తరగతి నుంచి ఇద్దరు విద్యార్థులు కమిటీ సభ్యులుగా ఏర్పడి ఎవరైనా ర్యాగింగ్ చేస్తే వెంటనే తమకు సమాచారం తెలియజేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శివ, ప్రిన్సిపల్ సుందరరావు, మంజూబహుదూర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో 'ఈనాడు'

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: విశ్రాంత ఎంఈవో జె. అప్పారావునాయుడు సంతాపసభ బుధవారం ఉదయం నాయుడునగర్‌లో నిర్వహిస్తున్నారు.

అలంకారప్రాయం!

స్వచ్ఛభారత్‌లో భాగంగా ఆరుబయట సాంఘిక దురాచారాన్ని నిర్మూలించాలన్న ఉద్దేశంతో పాలకొండ పట్టణంలో నిర్మించిన సామూహిక మరుగుదొడ్లు అలంకారప్రాయంగా మారాయి. రెల్లివీధిలో విద్యుత్తు మోటారు పనిచేయకపోవడంతో నాలుగునెలలుగా నిరుపయోగంగా మారింది. కాపువీధి కూడలిలో రూ. 7.50 లక్షల వ్యయంతో సామూహిక మరుగుదొడ్లు ఏడాదిగా నిర్మాణంలోనే ఉంది. పెదకాపువీధిపాఠశాల సమీపాన నిర్మించిన మరుగుదొడ్లు వినియోగంలో ఉన్నప్పటికీ తలుపులు అప్పుడే పాడవుతున్నాయి. నాణ్యతలేమి కారణంగానే తలుపులు మరమ్మతులకు గురవుతున్నాయి. సామూహిక మరుగుదొడ్లు అలంకారప్రాయంగా ఉండడంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. నగర పంచాయతీ అధ్యక్షురాలు పల్లా విజయనిర్మల వద్ద ప్రస్తావిస్తే ఈ నెలలో వినియోగంలోకి తీసుకువచ్చేందుకు సత్వరం చర్యలు తీసుకుంటామన్నారు.



రెల్లివీధిలో నిరుపయోగంగా..



పెదకాపువీధి పాఠశాల సమీపాన ఉన్న మరుగుదొడ్డికి పాడైన తలుపులు



కాపువీధికూడలిలో ఏడాదిగా నిర్మాణంలోనే..

తల్లిదండ్రులూ.. శ్రద్ధవహించండి..

పాలకొండ, న్యూస్‌టుడే : ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థు పట్ల తల్లిదండ్రులు శ్రద్ధవహించాలని ఐటీడీఏ ఉపవిద్యాశాఖాధికారి కె. రామ్మోహనరావు పేర్కొన్నారు. స్థానిక గిరిజన ఆశ్రమబాలుర పాఠశాలలో మంగళవారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల విద్యాప్రగతితోపాటు వారి ఆరోగ్యంపై తల్లిదండ్రులు దృష్టి ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుకుమార్, ఉపాధ్యాయుల జనార్ధనారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు

అక్కుపల్లి (వజ్రపుకొత్తూరు), న్యూస్‌టుడే: మండలంలోని మెట్టూరు, గుణుపల్లి, చీపురుపల్లి, అక్కుపల్లి పంచాయతీల్లో నేడు (3న) జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వి.తిరుమలరావు, తహసీల్దార్ ఎస్.రమణయ్య పేర్కొన్నారు. ఆయా పంచాయతీ ప్రజలు జన్మభూమి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

పలాస

తెరపై సినిమాలు

అన్నపూర్ణ: **2 కంట్రీస్** హరిశంకర్: **మిడిల్‌క్లాస్ అబ్బాయి (MCA)** రవిశంకర్: **ఒక్క క్షణం** భాస్కరరామా: **ఇంద్రసేన** వెంకటేశ్వర(ఎస్.వి మ్యాక్స్): **హలో**

-న్యూస్‌టుడే, పలాస

తెదేపాతోనే సంక్షేమ పథకాలు



పలాసలో పింఛన్లు పంపిణీ చేస్తున్న పురపాలక సంఘ ఉపాధ్యక్షుడు జి.సూర్యనారాయణ

పలాస, న్యూస్‌టుడే: తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే సంక్షేమ పథకాలు అందుతున్నాయని పురపాలక సంఘ ఉపాధ్యక్షుడు జి.సూర్యనారాయణ అన్నారు. మంగళవారం పురపాలక సంఘం పరిధిలో ఉదయం 20, 21వార్డుల పరిధిలో ఉదయపురం పాఠశాల, 18, 19 వార్డుల పరిధిలో అన్నపూర్ణ ఆశ్రమం వీధిలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయంపై ఎన్నో పథకాలు అందజేస్తోందన్నారు. అర్హులైన లబ్ధిదారులు ఉంటే పింఛన్లు మంజూరుచేస్తామన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలకు వంటసామగ్రి అందించాలని ఏసీడీపీఓ అరుణ, ఉదయపురం పాఠశాలలో స్వచ్ఛదూతలను నియమించాలని, పాఠశాలకు ఆకతాయిల బెడద లేకుండా చూడాలని ప్రధానోపాధ్యాయుడు జి.మధుసూదనరావు కోరారు. రేషన్ సరకుల్లో వేలిముద్రలు పడక ఇబ్బంది పడుతున్నారని కౌన్సిలర్ బి.చంద్రశేఖర్ కోరగా, త్వరలోనే పరిష్కారం చేస్తామని ఉప తహసీల్దార్ పాపారావు తెలిపారు. కమిషనర్ ఎన్.రమేష్‌నాయుడు,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు జి.కృష్ణారావు, తెదేపా జిల్లా ప్రచార కార్యదర్శి లోకనాథం, తెదేపా పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎల్.కామేశ్వరరావు, బి.నాగరాజు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కలసి ప్రణాళిక రూపొందించాలి

అల్లుకోల (కాశీబుగ్గ), న్యూస్‌టుడే: గ్రామ సభల్లో వచ్చిన వినతులపై మండలస్థాయి అధికారులు పరిష్కారం దిశగా కలిసి ప్రణాళిక రూపొందించుకోవాలని జన్మభూమి-మాఊరు రాష్ట్ర పరిశీలకులు కె.సూర్యనారాయణ పేర్కొన్నారు. పలాస మండలంలోని అల్లుకోలలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. జన్మభూమిని పండగ వాతావరణంలో నిర్వహించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై చర్చించేందుకు జన్మభూమి దోహద పడుతుందన్నారు. ఉన్న వనరులను వినియోగించుకోవాలన్నారు. తహసీల్దార్ కల్యాణచక్రవర్తి మాట్లాడుతూ ప్రతీ ఇంటికి మరుగుదొడ్డి తప్పనిసరని, మరుగుదొడ్డి లేనివారికి సంక్షేమ పథకాలు నిలిపేస్తామన్నారు. మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.12వేలు నుంచి 25వేలు వరకు చెల్లిస్తున్నారన్నారు. సర్పంచి మోహిని, మండల ప్రత్యేకాధికారి బాలసుబ్రమణ్యం, ఐసీడీఎస్ పీవో రాజరాజేశ్వరి, ఉద్యానవన శాఖాధికారిణి సునీత, వెలుగు ఏపీఎం జాంబవతి, వెంకటాపురం పీహెచ్‌సీ వైద్యుడు కె.మనోహర్, పంచాయతీరాజ్‌శాఖ జేఈ గోపయ్య, ఉపాధి హామీ ఏపీఎం బి.హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లొత్తూరులో..: లొత్తూరులో జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో బోయ, వాల్మీకి కులాలను ఎస్టీల్లో చేర్చవద్దని పలువురు గిరిజనులు వినతిపత్రం అందజేశారు. లొత్తూరు సభలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు పి.విఠల్‌రావు, ఎంపీడీవో పి.సూర్యనారాయణ, ఆర్ఐ శ్రావణ్‌కుమార్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు టి.గంగారాం తదితరులు పాల్గొన్నారు.



కొత్తపేట జన్మభూమి సభలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



బుడార్సింగి సభలో పంచాయతీ సమస్యలు చెబుతున్న సర్పంచి సురేష్ పాణిగ్రహి



పలాస మండలంలోని అల్లుకోల జన్మభూమి సభలో మాట్లాడుతున్న రాష్ట్ర పరిశీలకులు సూర్యనారాయణ

సాఫీగా సాగిన జన్మభూమి సభలు

తాళ్లగురంటి, చీపి, బుడార్సింగి, భోగాపురం (మందస), న్యూస్‌టుడే: మందస మండలంలోని నాలుగు పంచాయతీ గ్రామాల్లో మొదటిరోజు 'జన్మభూమి-మాఊరు' సభలు మంగళవారం సాఫీగా సాగాయి. తాళ్లగురంటి, చీపిలో తహసీల్దారు శ్యామసుందరరావు ఆధ్వర్యంలో సభలు నిర్వహించారు. పింఛన్లు, కాలనీ ఇళ్లు కోరుతూ రెండు పంచాయతీల నుంచి 87 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దారు చెప్పారు. సభల్లో సర్పంచులు గౌరి అప్పారావు, పి.కూర్మయ్య, ఎంపీటీసీ సభ్యులు రుక్మిణి బిశ్వాల్, ఈఓపీఆర్డీ బి.రాజేశ్వరరావు పాల్గొన్నారు. బుడార్సింగి, భోగాపురంలో ఎంపీడీఓ పి.చంద్రకుమారి ఆధ్వర్యంలో సభలు నిర్వహించారు. రెండు గ్రామాల నుంచి 24 దరఖాస్తులు వచ్చాయని, ఎక్కువశాతం పింఛన్లు, కాలనీ ఇళ్ల కోసం ఉన్నాయని ఎంపీడీఓ తెలిపారు. బుడార్సింగి సభలో పంచాయతీ సమస్యలపై సర్పంచి సురేష్ పాణిగ్రహి చెప్పారు. బుడార్సింగి సభకు ఎంపీపీ దాసరి జయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు కుమారి హాజరయ్యారు. ఈసభల్లో భోగాపురం సర్పంచి గణపతి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

పోర్టు ఏర్పాటుకు ముందుకొస్తే ప్రతిఘటిస్తాం

దేవునల్తాడ, కొత్తపేట, కొమరల్తాడ, ఉ.సైనూరు (వజ్రపుకొత్తూరు గ్రామీణం), న్యూస్‌టుడే: బావనపాడు వద్ద తలపెట్టనున్న పోర్టు వలన తీవ్రనష్టం జరుగుతుందని పోర్టు ఏర్పాటును ప్రభుత్వం విరమించుకోవాలని హార్బర్ నిర్మాణమైతే సహకరిస్తామని పోర్టంటే ప్రతిఘటిస్తామని స్థానిక మత్స్యకారులు జన్మభూమి సభలో హెచ్చరించారు. వజ్రపుకొత్తూరు మండలంలోని దేవునల్తాడలో మంగళవారం 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమం సర్పంచి చిరం అధ్యక్షతన జరిగింది. పోర్టు ఏర్పాటును విరమిస్తూ మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ ప్రత్యేకాధికారి ఎం.శ్రీనివాసరావు, తహసీల్దార్ ఎస్.రమణయ్యలకు సర్పంచి చిరంజీవితో పాటు పోర్టు వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు, గ్రామస్థులు కలిసి వినతిపత్రం అందించారు. గత జన్మభూమి సభలో ఇచ్చిన సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదని ఈ జన్మభూమిలోనైనా స్పందించాలని సర్పంచి చిరంజీవి అధికారులను కోరారు. కొత్తపేటలో తహసీల్దార్ రమణయ్య నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానికులు పలు సమస్యలపై అధికారులను నిలదీశారు. మరుగుదొడ్ల నిర్మిస్తున్నా సకాలంలో బిల్లులు మంజూరుచేయడం లేదని మరుగుదొడ్ల మంజూరులో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని గ్రామానికి చెందిన ప్రకాష్ ఆరోపించారు. మరుగుదొడ్ల బిల్లులు మంజూరులో ఎక్కడ వసూళ్లకు పాల్పడినా చర్యలు కఠినంగా ఉంటాయని తహసీల్దార్ రమణయ్య చెప్పారు.

కొమరల్తాడ, ఉ.సైనూరు గ్రామాల్లో..

కొమరల్తాడ, ఉద్దానం సైనూరు గ్రామాల్లో ఎంపీడీవో వి.తిరుమలరావు నేతృత్వంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. ఉపాధిహామీ పనులు కల్పించాలని, కాలనీబిల్లులు చెల్లింపులు, రేషన్‌కార్డుల మంజూరు కోరుతూ మొత్తం 33 వినతులు వచ్చినట్లు చెప్పారు. ఉపతహసీల్దార్ అప్పలస్వామి, ఏపీవో ప్రసాద్, ఆర్ఐలు కిరణ్‌కుమార్, శేషగిరి, సైనూరు సర్పంచి ఎ.రఘుపతిరావు, కొమరల్తాడ సర్పంచి రాజు, గృహనిర్మాణశాఖ ఏఈ రామ్మోహన్‌రావు, ఏపీవో ధనుంజయ్, పశువైద్యాధికారి పాపారావు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు నిర్మించాలి

పూండి(వజ్రపుకొత్తూరు గ్రామీణం), న్యూస్‌టుడే: వజ్రపుకొత్తూరు మండలంలోని పూండిలో మార్కెట్ యార్డు నిర్మించాలని స్థానిక వ్యాపారులు కోరుతున్నారు. ఇక్కడ ప్రతిరోజు పంచాయితీకి వీటీలు చెల్లిస్తున్నారు. ఇక్కడ కనీస సౌకర్యాలు లేకపోవడంతో కొబ్బరి కాయలు, కూరగాయలు, చేపల వ్యాపారులు రోడ్డు పైనే విక్రయాలు చేపడుతున్నారు. దీనివలన పూండిలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. పంచాయితీకి ఏడాదికి రూ.లక్షల్లో ఆదాయం సమకూరుతున్నా స్థానికంగా ఎలాంటి సౌకర్యం లేదు. ఇప్పటికైనా ఇక్కడ చిరు వ్యాపారులకు అనువుగా మార్కెట్‌యార్డును నిర్మించాలంటూ స్థానిక వ్యాపారులు కోరుతున్నారు.

శ్రమదానంతో పరిసరాల పరిశుభ్రత



శ్రమదానంతో పరిసరాలు శుభ్రం చేస్తున్న దృశ్యం

అక్కుపల్లి, (వజ్రపుకొత్తూరు), న్యూస్‌టుడే: మండలంలోని అక్కుపల్లిలో మంగళవారం గ్రామస్థులు శ్రమదానంతో పరిసరాలు శుభ్రం చేశారు. పంచాయతీ కార్యాలయం, వెలుగు, పాఠశాల పరిసరాలలో పిచ్చిమొక్కలు చెత్తను తొలగించి శుభ్రం చేశారు. రోడ్డుకు ఇరువైపులా చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు. పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కమిటీ అధ్యక్షుడు మోహనరావు, సర్పంచి కాస హైమవతి, ఉప సర్పంచి అర్జాల ధనలక్ష్మి, గ్రామాభివృద్ధి సంఘం ప్రతినిధులు కాస మాధవరావు, ఎ.ఈశ్వరరావు, ఎం.శేఖర్, తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎస్.లోకనాథం, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మా బిడ్డల ఆచూకీ తెలుపరూ..!



కె.నారాయణ

రాంపురం (మందస), న్యూస్‌టుడే: మందస మండలంలోని రాంపురం పంచాయతీ తీర గ్రామం తెలగంగువాడకు చెందిన ఇద్దరు అన్నదమ్ములు కొమర పరమేశు(30), కొమర నారాయణ(28)లు గత ఆరు నెలలుగా కనిపించడం లేదు. వారి ఆచూకీ తెలపాలని తల్లి కె.జగ్గమ్మ వేడుకుంటోంది. మందబుద్ధితో ఉన్న వారిద్దరు అప్పుడప్పుడు పక్క గ్రామాల్లో వేడుకలు జరిగితే వెళ్లి ఒకట్రెండు రోజుల్లో తిరిగి ఇంటికి వచ్చేవారని, అలా మీలగంగువాడకు వెళ్లి తిరిగి రాలేదని, ఎక్కడికెళ్లారో, ఏమయ్యారో తెలియని పరిస్థితి నెలకొందని జగ్గమ్మ విలపిస్తోంది. ఇప్పటివరకు బంధువులు, స్నేహితులకు సమాచారం ఇచ్చి గాలించామని వారి ఆచూకీ దొరక్కపోవడంతో మందస పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. ఆరు నెలలైనా ఏమయ్యారో తెలియని పరిస్థితి నెలకొందని తీవ్ర ఆవేదన వ్యక్తంచేసింది. ఆచూకీ తెలిసినవారు మందస పోలీసులకు తెలియజేయాలని జగ్గమ్మ కోరింది.

వంట గ్యాస్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలి



గ్యాస్ లీకుతో ప్రమాదాలు-విముక్తి మార్గాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కాశీబుగ్గ అగ్నిమాపక సిబ్బంది

మందస, న్యూస్‌టుడే: వంట గ్యాస్ వినియోగంలో వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని, యాదృచ్ఛికంగా ప్రమాదాలు నెలకొన్నపుడు అవగాహనతో వ్యవహరించి తప్పించుకోవాలని కాశీబుగ్గ అగ్నిమాపక ఎల్.ఎఫ్.ఎం ఎస్.నీలాచలం అన్నారు. మందసలో శ్రీరాజరాజేశ్వరి గ్యాస్ ఏజెన్సీ సౌజన్యంతో 'గ్యాస్ లీకులతో ప్రమాదాలు-విముక్తి మార్గాలు' అంశంపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన కూడలిలో పలురకాల విన్యాసాలు ప్రదర్శించారు. గ్యాస్ లీకై మంటలు రేగినపుడు మంటలార్పే విధానాన్ని ప్రయోగాత్మకంగా ప్రదర్శించి చెప్పారు. ఈలోగా 101 నెంబరుకు ఫోన్‌లో ప్రమాదాన్ని చెప్పాలన్నారు. ఇంధనాలతో మంటలు వచ్చినపుడు అదుపు చేసే చర్యలపై అవగాహన కల్పించారు. గ్యాస్ ఏజెన్సీ యజమాని ఎస్.సుధీర్‌కుమార్, మేనేజరు కుమారస్వామి, అగ్నిమాపక డి.ఒ.పి. ఎం.శ్రీనివాసరావు, కానిస్టేబుళ్లు రమేష్‌నాయుడు, మధుసూదనరావు పాల్గొన్నారు.

పలాస

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలు

బాలిగాం (మందస), న్యూస్‌టుడే: మందస మండలంలోని బాలిగాం సమీపంలో జాతీయరహదారిపై మంగళవారం రాత్రి 9గంటల ప్రాంతంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని మందసకు చెందిన సుదర్శన్‌పాడికి తీవ్రంగా గాయాలయ్యాయి. ఫ్లైఓవర్ వంతెన వద్ద బైపాస్ రోడ్డు నుంచి పక్క రోడ్డుకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న పాడీని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. కొంతసేపటితర్వాత ఆ దారిలో వెళ్తున్న కొందరు చీకట్లో పడి, ద్విచక్ర వాహనం రోడ్డు పక్కన పడి ఉండడాన్ని గమనించారు. దీనిపై వెంటనే స్పందించి 108లో పలాస ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉండడంతో శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు.

వ్యాధిగ్రస్థులకు సహకారం అవసరం

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: కిడ్నీ వ్యాధిగ్రస్థులకు మరింత సహకారం అందించాల్సిన అవసరం ఉందని జనసేన ఉద్దానం కిడ్నీ పరిరక్షణ కమిటీ సభ్యులు డా.దుర్గారావు పేర్కొన్నారు. కాశీబుగ్గలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. గతేడాది జనవరి 3న ఇచ్ఛాపురంలో జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ కిడ్నీ వ్యాధిగ్రస్థులతో సమావేశమైన తర్వాత జిల్లాలో పలు మార్పులు జరిగాయన్నారు. ప్రధానంగా పలుచోట్ల డయాలసిస్ కేంద్రాలు, శుద్ధజలప్లాంట్లు ఏర్పాటుచేశారన్నారు. డయాలసిస్ చేసుకున్న వారికి పింఛన్ మంజూరవుతుందన్నారు. వ్యాధిగ్రస్థులకు ఉచిత మందులు పంపిణీ, అందరికీ పింఛన్ అందజేయాల్సిన అవసరం ఉందన్నారు. వ్యాధిగ్రస్థులకు ఉచిత రవాణా సౌకర్యం ఏర్పాటుచేయాలని, పూర్తిస్థాయిలో శుద్ధజలం అందించాలన్నారు. ప్రపంచ స్థాయి నిపుణులతో వ్యాధికి గల కారణాలను పరిశోధించాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రజల సుఖసంతోషాలే లక్ష్యం


ఎం.గడూరులో సంక్రాంతి కానుకలు అందజేస్తున్న దృశ్యం

చీపురుపల్లి, (వజ్రపుకొత్తూరు), న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజల సుఖసంతోషాలే లక్ష్యంగా పనిచేస్తున్నారని సర్పంచి లైశెట్టి భారతి, ఎంపీటీసీ సభ్యురాలు దేవకమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని చీపురుపల్లి పంచాయతీ పరిధిలో ఎం.గడూరులో చంద్రన్న సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ తెదేపా పాలనలో ప్రజాసంక్షేమమే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి జగదీశ్వరరావు, గ్రామాభివృద్ధి సంఘం ప్రతినిధులు ఎల్.బీమారావు, ఎస్.కామేశ్వరరావు, ఉపసర్పంచి పాపారావు, మోహనరావు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: పలాస మండలంలోని సున్నాడలో మంగళవారం చంద్రన్న సంక్రాంతి కానుకలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు వి.కూర్మారావు, కామరాజు, నర్సింగరావు, సింహాద్రి, సిహెచ్.మాధవరావు, కె.జగన్నాథం, ధర్మారావు, గణపతి తదితరులు పాల్గొన్నారు. కిష్టుపురంలో సర్పంచి వరలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు బి.మాధవిలతో సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు.

పలాస, న్యూస్‌టుడే: పలాస పట్టణంలో చంద్రన్న కానుకలు మంగళవారం పంపిణీ చేశారు. మధ్యాహ్నం 22వ వార్డు కౌన్సిలర్ కె.సురేష్ సంక్రాంతి చంద్రన్న కానుకలు లబ్ధిదారులకు అందజేశారు. డీలర్ ఎస్.కిషోర్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

లక్ష్య సాధన ముఖ్యం


నారాయణదొర కళాశాలలో విద్యార్థుల నృత్యం

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: విద్యార్థులకు లక్ష్య సాధన ముఖ్యమని ఎంఈవో పి.కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. కాశీబుగ్గ నారాయణదొర జూనియర్, డిగ్రీ కళాశాలల వార్షికోత్సవ వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ వేడుకలకు ఎంఈవో ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. భవిష్యత్తుకు బంగారుబాటలు వేసుకునేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ఆ దిశగా ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాలల డైరక్టర్ హెచ్.వెంకటరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు ఆర్.అనంతరావు, రామారావు, శ్రీనివాసరావు, వీర్రాజు, కల్యాణి, ఈశ్వరరావు, దుర్గాప్రసాద్ పాత్రో, రాజశేఖర్, భారతి, వెంకటరావు తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి


మహిళా ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్న పట్టణ ఉపాధ్యాయులు

గాంధీపార్కు (ఇచ్ఛాపురం), న్యూస్‌టుడే: ఉత్తమ మహిళా ఉపాధ్యాయులుగా, వైతాళికురాలిగా అందరి మన్ననలు పొందిన మహనీయురాలు సావిత్రిబాయిపూలే జయంతి అందరూ మహిళా ఉపాధ్యాయులకు ఆదర్శమని ఇచ్ఛాపురం పురపాలకసంఘం మహిళా ఉపాధ్యాయులు పేర్కొన్నారు. బుధవారం జరిగే ఈ వేడుకలకు మంగళవారం మహిళా ఉపాధ్యాయుల ఆటల పోటీలు జరిగాయి. పురపాలకసంఘం బాలికోన్నత పాఠశాల ఆవరణలో జరిగిన ఈ పోటీలను పీఈటీ జ్ఞానేశ్వరి నిర్వహించారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలు పోటీల్లో పాల్గొని, తమ ప్రతిభను చూపారు. బుధవారం జరిగే జయంతి వేడుకలలో విజేతలకు బహుమతులను అందిస్తామని నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు.

8న త్యాగరాజ ఉత్సవాలు

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం మండలంలోని టి.బరంపురం గ్రామంలో త్యాగరాజ ఆరాధనోత్సవాలు శ్రీ సీతారామస్వామి ఆలయంలో ఈనెల 8న నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈసందర్భంగా మంగళవారం ఆలయప్రాంగణలో కరపత్రాలను గ్రామపెద్దలు కమిటీ సభ్యులు విడుదల చేశారు. ఈ కార్యక్రమాలు సోమవారం ఉదయం 6 గంటల నుంచి స్వామివారి చిత్రపటంతో ఊరేగింపుగా బయలుదేరుతారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కళాకారులచే గాన కచేరీలు, స్థానిక కాళాకారులచే కూచిపూడి, భరతనాట్యం, నవవాద్య తరంగిణితో పాటు సీనియర్ కళాకారులకు సన్మానసభతో ముగుస్తుందన్నారు. ఈ కార్యక్రమాలు ప్రముఖ మయోలిన్ విద్వాంసులు మావుడూరు సత్యనారాయణ ఆధ్వర్యంలో జరుగుతాయి. ఈ కార్యక్రమంలో ధనంజయ, గ్రామపెద్దలు, త్యాగరాజు ఉత్సవాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మత్స్యకారుల ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యం

ఇసకలపాలెం, రుషికుద్ద (సోంపేట), న్యూస్‌టుడే: మత్స్యకారులు, రైతుల ప్రయోజనాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తుందని, సంక్షేమ పథకాలు సద్వినియోగపర్చుకోవాలని జడ్పీటీసీ సూరాడ చంద్రమోహన్ పేర్కొన్నారు. మంగళవారం ఇసకలపాలెం, రుషికుద్ద గ్రామాల్లో తహసీల్దార్ ఆర్.గోపాలరత్నం ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు మాట్లాడుతూ మరుగుదొడ్లు నిర్మించుకొని ఆరోగ్యకర సమాజానికి సహకరించాలన్నారు. మండల వ్యవసాయాధికారిణి శ్రీదేవి, మండల విద్యాశాఖాధికారి ఎస్.జొరాడు, మండల ఇంజినీరు సూర్యారావు, సర్పంచి బి.కుమారి, ఎంపీటీసీలు రత్నాల వెంకటరమణ, నిట్ట గోపాల్, వి.రామారావు, మత్స్యకార ప్రతినిధులు బాబూరావు, రాజారావు, రామారావు పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: కొత్త పింఛను విధానాన్ని రద్దు చేసి, పాత విధానాన్ని కొనసాగించాలని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్.వి.అనంతాచార్యులు డిమాండు చేశారు. మంగళవారం సాయంత్రం ఇక్కడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయ సమావేశంలో ఈ ప్రకటన చేశారు. సీపీఎస్ విధానం రద్దు, డీఏ, పీఆర్సీ బకాయిల చెల్లింపు వంటి సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈమేరకు ఈ సమస్యలతో పాటు, నియోజకవర్గంలో విద్యాసమస్యలను ఇచ్ఛాపురం శాసనసభ్యుల ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లేందుకు తీర్మానించారు. సంఘం ప్రతినిధులు ఉమాశంకర్, సత్యమయ్య, దుర్గారావు, కృష్ణారావు, కేశవరావు, రాజు, సురేష్, పరసయ్య పాల్గొన్నారు.

ఘనంగా చింతామణి పూజలు

కవిటి, న్యూస్‌టుడే : ఉద్దానం ప్రజల ఆరాధ్యదైవం చింతామణి అమ్మవారికి మంగళవారం కవిటిలో విశేషపూజలు నిర్వహించారు. మొక్కులలో భాగంగా కవిటితో పాటు పరిసర గ్రామాల భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం నారాయణసేవ చేశారు.

రైల్వే గేటు వద్ద మెరుగుపడిన రహదారి

పూండి(వజ్రపుకొత్తూరు గ్రామీణం), న్యూస్‌టుడే: పూండి రైల్వేగేటు వద్ద రహదారి అధ్వానంగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈమేరకు ఎట్టకేలకు అప్, డౌన్ లైన్ల వద్ద యుద్ధప్రాతిపదికన రోడ్డు పనులు చేపట్టారు. రోడ్డుపై ఏర్పడిన గుంతల వద్ద సిప్స్ పేర్చి బీటీ నిర్మాణానికి పనులుచేపట్టారు. ఇక్కడ పనుల వలన మంగళవారం ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి.


పూండి రైల్వేగేటు వద్ద రోడ్డు పనులు చేపడుతున్న దృశ్యం

ఉగాదికి కూడా కానుక సరకులు

ఎమ్మెల్యే గౌతు శివాజీ

మందస, న్యూస్‌టుడే : సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ వేడుకల సందర్భాల్లో ఆయా మతాల ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఉచితంగా చంద్రన్న కానుకలు సమకూరుస్తున్నట్లే ఉగాదికి రాష్ట్ర ప్రజలందరికి కానుకలు ఇవ్వనున్నారని, అందుకోసం ఆలోచిస్తున్నారని ఎమ్మెల్యే శివాజీ అన్నారు. మందసలోని సెగిడి, కొండివీధుల్లో రూ.8లక్షలతో కొత్తగా ఏర్పాటుచేసిన రెండు మినీ రక్షిత మంచినీటి పథకాలను, తహసీల్దారు కార్యాలయంలో రూ.15 లక్షలతో నిర్మించిన అదనపు భవనం, సెగిడివీధిలో 8వనెంబరు రేషన్ డిపోలను మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా కార్యకర్తలు ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రం అబివృద్ధి చెందుతున్నకొద్దీ ముఖ్యమంత్రి ప్రజల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు అమలుచేయనున్నారన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ దాసరి జయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు కుమారి, ఎంపీటీసీ సభ్యులు ఈశ్వరరావు, లబ్బ రుద్రయ్య, రాజాన ఝాన్సీ, రేగి కృపారావు, తెదేపా మండల అధ్యక్ష, కార్యదర్శులు దాసరి తాతారావు, రట్టి లింగరాజు, సార దూర్వాసులు, మోణంగి మధు, తాజా, మాజీ సర్పంచులు, మండల డీలర్ల సంఘ అధ్యక్షులు వైఎస్‌ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

టెక్కలిపట్నం (కాశీబుగ్గ), న్యూస్‌టుడే: అర్హులైన ప్రతీ కుటుంబానికి సంక్షేమఫలాలు అందజేయడం జరుగుతుందని


మందస సెగిడివీధిలో రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గౌతు శివాజీ

ఎమ్మెల్యే గౌతు శివాజీ పేర్కొన్నారు. పలాస మండలంలోని టెక్కలిపట్నం పంచాయతీలో మంగళవారం విస్తృతంగా పర్యటించారు. తొలుత పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రజల సంక్షేమం కోరి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం సంక్రాంతి చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. బంజీరుపేటలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి రామారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు పి.విఠల్‌రావు, సీపీఐ నాయకుడు సుందర్‌లాల్, గంగారాం పాల్గొన్నారు.

రబీ సాగులో రైతన్న బిజీబిజీ

మందస, న్యూస్‌టుడే : మందస మండలంలోని జలాశయాల దిగువ ప్రాంతాల్లో రబీ సాగులో రైతులంతా బిజీ అయ్యారు. మొన్నటివరకు వర్షాలు కురవడంతో ఈ ఏడాది సాగునీటి వనరుల్లో పుష్కలంగా నీరు ఉంది. దీంతో గతంలో కన్నా ఎక్కువగా రబీ పంటలు సాగుచేస్తున్నారు. కళింగదళ్, డబార్సింగి, దామోధర్‌సాగర్, గోపాలసాగరంలో నీటి నిల్వలు ఎక్కువగా ఉండడంతో ఆయా జలాశయాల దిగువ పొలాల్లో రబీ వరి పనులు గత పది రోజులుగా ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రస్తుతం కొన్నిచోట్ల నాట్లు వేస్తున్నారు.


గోపాలసాగరం దిగువ ప్రాంతంలో రబీ నాట్లు వేస్తున్న దృశ్యం

నూతన భవన సముదాయ నిర్మాణానికి శంకుస్థాపన

మెళియాపుట్టి, న్యూస్‌టుడే : మండలంలోని గోకర్ణపురంలో మంగళవారం ఎమ్మెల్యే కలమట వెంకటరమణ గ్రామపంచాయతీ కార్యాయల నూతన భవన సముదాయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో విద్యార్థులకు స్కాలర్ షిప్పులు, చంద్రన్న కానుకలు, చంద్రన్న బీమా పథకాలు అందించారు.

పాతపట్నం

చంద్రన్న సంచార వైద్య సమాచారం

కొత్తూరు, న్యూస్‌టుడే: కొత్తూరు, పాతపట్నం క్లస్టర్ల పరిధిలోని కొత్తూరు మండలంలోని కుంటిబద్ర, వసప గ్రామాల్లో, పాతపట్నం మండలంలోని కొర సవాడ, బోరుబద్ర గ్రామాల్లో బుధవారం చంద్రన్న సంచార వైద్య వాహనం అందుబాటులో ఉంటుంది.

సంక్షేమం.. సంతృప్తి

తెదేపా లక్ష్యం

● ఘనంగా ప్రారంభమైన జన్మభూమి-మా ఊరు ● వినతుల వెల్లువ ● పలు చోట్ల నిరసనలు..నిలదీతలు



పాతపట్నంలో తాగునీటి పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కలమట

కరజాడ(మెళియాపుట్టి), న్యూస్‌టుడే : ప్రజల సంక్షేమమే తెదేపా ప్రభుత్వానికి సంతృప్తినిస్తుందని పాతపట్నం శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తి పేర్కొన్నారు. మండలంలో కరజాడ గోకర్ణపురం పంచాయతీలో సర్పంచి హనుమంతు హేమలత అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన జన్మభూమి -మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మూడేళ్లుగా ప్రభుత్వం ఎదురుకొన్న ఆర్థిక ఇబ్బందులు, ఇచ్చిన హామీలు అమలు చేసిన తీరును ప్రజలకు వివరించారు. శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బమ్మిడి ఉషా, బమ్మిడి జగన్నాథం, ఇప్పిలి కృష్ణారావు, మాడుగుల రామారావు, అనపాన రాజశేఖర్‌రెడ్డి, సలాన మోహనరావు పాల్గొన్నారు. అనంతరం సంతలక్ష్మీపురం పంచాయతీలలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గొప్పిలి, గోకర్ణపురం పంచాయతీలలో సర్పంచులు, మాల్తీ జయరాం, గుర్రాల కాంతమ్మల ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మభూమి సభలో ఎంపీడీవో సలాన చిరంజీవి, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

పాతపట్నం, న్యూస్‌టుడే : తిడ్డిమి పంచాయతీలో ప్రత్యేక డిప్యూటీ కలెక్టరు అప్పారావు ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని పాతపట్నం శాసన సభ్యుడు కలమట వెంకటరమణమూర్తి ప్రారంభించారు. రూ.9.6 లక్షలతో నిర్మించిన తాగునీటి పథకాన్ని ఆయన ప్రారంభించారు. అధికారుల ఆధ్వర్యంలో తిడ్డిమి, రంకిణి, రొమదళ,రొంపివలస నిర్వహించిన సభల్లో 80 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో కొంచాడ వీరభద్రరావు, పైల లక్ష్మయ్య, కొల్ల శారద, సీమ మీనాక్షిదేవి పాల్గొన్నారు.

కొత్తూరు, న్యూస్‌టుడే: జన్మభూమిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైస్‌ఎంపీపీ ఎ. బైరాగినాయుడు, మండల తెదేపా అధ్యక్షులు మాతల గాంధీ, మండల ప్రత్యేకాధికారి డైసీలు అన్నారు. మండలంలోని మెట్టూరు, బలద, కడుము గ్రామాల్లో తహసీల్దార్ సావిత్రి, ఎంపీడీవో రాజేశ్వరరావుల నేతృత్వంలో అధికారులు బృందం గ్రామసభలు నిర్వహించారు. ముఖ్యమంత్రి ప్రసంగం అనంతరం, ప్రతిజ్ఞ చేశారు. మూడు గ్రామాల్లో సర్పంచులు బర్రి గోవిందరావు, బోడసింగి భారతీదేవి, వలురౌతు ధర్మారావులు అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు.

ఇళ్లు, పింఛన్లు, రేషనుకార్డులు, మెట్టూరు పాఠశాలకు వసతి తదితర అంశాలపై వినతిపత్రాలు అందినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు లక్ష్మి, వి.గోవిందరావు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

హిరమండలం, న్యూస్‌టుడే : జన్మనిచ్చిన గ్రామం జన్మభూమి రుణం తీర్చుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని మండల ప్రత్యేకాధికారి లక్షమణరావు పేర్కొన్నారు. మంగళవారం కొండరాగోలు పంచాయతీలో సర్పంచి పి.జోగారావు అధ్యక్షతన జన్మభూమి-మాఊరు ఐదో విడత కార్యక్రమం జరిగింది. ముందుగా ఎంపీడీవో వి.రామస్వామి, అధికారులు, ఉద్యోగులు గ్రామస్థులతో కలిసి జన్మభూమి ప్రతిజ్ఞ, ముఖ్యమంత్రి ప్రసంగం చదివి వినిపించారు. అనంతరం శాఖల వారీగా అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు చదివి వినిపించారు. భూసమస్యలు పరిష్కరించాలని, పింఛన్లు, ఇల్లు మంజూరు చేయాలని పలువురు దరఖాస్తులు అందజేశారు.

* ఎంఎల్‌పురం పంచాయతీలో సర్పంచి ఎస్.గుణవతి అధ్యక్షతన తహసీల్దార్ ఎం.కాళీప్రసాద్ జన్మభూమి గ్రామ సభను నిర్వహించారు. సమస్యలు పరిష్కారానికి భగీరధపురం కాలనీ, ఎంఎల్‌పురం, ఎంఎల్‌పురం కాలనీ ప్రజలు అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

పెద్దకొల్లివలస (ఎల్‌ఎన్‌పేట), న్యూస్‌టుడే : పెద్దకొల్లివలస నిర్వాసితుల తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. మంగళవారం సర్పంచి గుండపు హైమావతి అధ్యక్షతన పెద్దకొల్లివలసలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాసితులు మాట్లాడుతూ పాత గ్రామాల్లో ఉన్న రేషన్ కార్డులు, ఆధార్ కార్డులును పునరావాసకాలనీకి మార్చాలని నిర్వాసితులు కోరారు. పింఛన్లు పంపిణితోపాటు ఉపాధి హామీ పథకం పనులు కూడా కల్పించాలని కోరారు. దీనిపై తహసీల్దారు బి.వెంకటరావు మాట్లాడుతూ రెండు నెలల్లో అన్ని సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అంబటి విజయలక్ష్మి, మండల ప్రత్యేక అధికారి జి.రాజారావు, ఈవోపీఆర్డీ డి.విశ్వేశ్వరరావుతో పాటు పలువురు పాల్గొన్నారు.



కరకవలసలో అధికారులను నిలదీస్తున్న మహిళలు

కరకవలసలో నిలదీత

కరకవలస(ఎల్‌ఎన్‌పేట), న్యూస్‌టుడే: ఎల్‌ఎన్‌పేట మండలం కరకవలస గ్రామంలో సర్పంచి జన్ని భారతి అధ్యక్షతన జన్మభూమి-మా ఊరు కార్యక్రమం మంగళవారం జరిగింది. నాయకులు ప్రభుత్వ చేసిన అభివృద్ధి పనులను తెలియజేస్తుండగా కరకవలస, కవిటి గ్రామాల ప్రజలు అడ్డుకున్నారు. ప్రభుత్వ పథకాలు అన్నీ తెదేపా కార్యకర్తలకే అందజేశారని, అర్హులకు అన్యాయం జరిగిందని నిలదీసారు. నాయుకులకు పనికి వచ్చే పనులు చేసారు తప్పా ప్రజలకు లబ్ధి చేకూరే పథకాలు చేపట్టలేదని ఆరోపణ ఆరోపించారు. కవిటి గ్రామానికి ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని ఎల్.లక్ష్మణరావుతోపాటు పలువురు నిలదీశారు. దీంతో కొద్దిసేపు గందరగోళం ఏర్పడింది. పథకాలపై సమీక్ష జరగకుండానే జన్మభూమి గ్రామసభను ముగించేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఒమ్మి కృష్ణవేణి, ఒమ్మి ఆనందరావు జడ్పీటీసీ వెలమల సుగుణ, మండల ప్రత్యేక అధికారి జి.రాజారావు, ఎంపీడీవో సీహెచ్.మోహన్‌ప్రసాద్, మండల తెదేపా అధ్యక్షులు శివ్వాల కిషోర్‌బాబుతోపాటు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వెల్లువెత్తిన సమస్యలు ఇవీ...

● ఎల్‌ఎన్‌పేట కరకవలసలో.. : ఎస్సీ,ఎస్టీ కులాలకు అన్యాయం జరిగిందని పింఛన్లు, రేషన్‌కార్డులు, సీసీ రహదారులు, కాలువలు ఏర్పాటు చేయలేదని, ఇంకుడు గుంతల బిల్లులు మంజూరు చేయలేదని కరకవలస, కవిటి గ్రామస్థులు పేర్కొన్నారు.

● హిరమండలంలోని కొండరాగోలులో..: ప్రభుత్వ కార్యాలయాల్లో మరుగుదొడ్ల నిర్మాణం నిర్మించాలని, పంచాయతీలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ క్షేత్రసహాయకుడిని నియమించాలని ప్రజాప్రతినిధులు కోరారు.



కొత్తూరు: మెట్టూరులో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



కొత్తూరు: బలదలో అధికారులకు సమస్యలను విన్నవిస్తున్న దృశ్యం



హిరమండలం కొండరాగోలులో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ఉద్యోగులు, గ్రామస్థులు

మహిళా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు

హిరమండలం, న్యూస్‌టుడే : మహిళా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎంఈవో కె.రాంబాబు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయురాలు జ్యోతిరావు పూలే వృత్తి పట్ల నిబద్ధత నేటి తరానికి ఆదర్శనీయమన్నారు. ఆమె ఆశయాలు స్ఫూర్తిగా పనిచేయాలని కోరారు.

చికిత్స పొందుతూ..వ్యక్తి మృతి

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: కేరాసింగి పంచాయతీ అనంతగిరి గ్రామానికి సవర చిన్నరావు(45) మంగళవారం ఉదయం శ్రీకాకుళం రిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. డిసెంబరు 31న చెట్టుపై నుంచి జారీ పడ్డడంతో చికిత్స నిమితం శ్రీకాకుళంకు తరలించారు. పరిస్థితి విషమించడంతో చిన్నరావు మంగళవారం మృతి చెందిన వైద్యులు ధ్రువీకరించారు. మేకల కోసం కొమ్మలు కోసేందుకు చెట్టు ఎక్కినట్లు బంధువులు తెలుపుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

తెరపై ఈనాడు

హిరమండలం : వరలక్ష్మి : **హలో**

పాతపట్నం : ఉమామహల్: **ఒక్క క్షణం**

పేదలకు చంద్రన్న బీమా భరోసా

చీపురుపల్లి(మెళియాపుట్టి), న్యూస్‌టుడే: చంద్రన్న బీమా పథకం పేదల పాలిట భరోసాని తెదేపా నాయకులు సలాన మోహనరావు అన్నారు. మంగళవారం చీపురుపల్లి గ్రామానికి చెందిన ఇచ్ఛాపురం తాతారావు మృతిచెందారు. బాధిత కుటుంబానికి రూ. 5వేలు తక్షణ సాయంగా పంచాయతీ సర్పంచి చాపర ప్రభాకరరావు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఇప్పిలి కృష్ణారావు, జె.కన్నబాబు పాల్గొన్నారు.

నాసిరకం కందిపప్పు సరఫరాపై ఫిర్యాదు



అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిణీ చేసిన పప్పును పరిశీలిస్తున్న ఈవో కె.సత్యం

హిరమండలం, న్యూస్‌టుడే : అంగన్‌వాడీ కేంద్రాలకు అందజేస్తున్న సరకుల్లో నాణ్యతా లోపాలు చోటుచేసుకుంటున్నాయని హిరమండలం గ్రామస్థులు పేర్కొంటున్నారు. మంగళవారం హిరమండలం మేజరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచి ఎ.సూర్యకుమారి అధ్యక్షతన జరిగిన చట్టబద్ధ గ్రామ సభలో అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసిన కందిపప్పును గ్రామస్థులు, అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు చూపించారు. వారు మాట్లాడుతూ నాణ్యత లేని పప్పును సరఫరా చేస్తున్నారని అన్నారు. ఇలాంటి పప్పు సరఫరా చేయవద్దని తెలియజేస్తున్నా పరిస్థితిలో మార్పు రావడం లేదని పంచాయతీ ఈవో కె.సత్యం, సర్పంచి, ప్రజాప్రతినిధులకు తెలిపారు. పప్పు నాణ్యతను చూసి అక్కడి వారు ఆశ్చర్యపోయారు. ఉన్నతాధికారులకు సమస్య తెలియజేస్తామని చెప్పారు.

పలు గ్రామాల్లో అన్నప్రాసన

మెట్టూరు (కొత్తూరు), న్యూస్‌టుడే: మండలంలోని మెట్టూరు, బలద, కడుము గ్రామాల్లో అంగన్‌వాడీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సీమంతాలు, అన్నప్రాసన నిర్వహించారు. ఇందులో పాల్గొన్న ప్రాజెక్టు అధికారిణి బాలామణి, ఎంపీడీవో రాజేశ్వరావులు మాట్లాడుతూ తల్లిబిడ్డల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు సద్వినియోగం కావాలని కోరారు. ఇందులో పర్యవేక్షకులు సూర్యకుమారి, మేరీ, కార్యకర్తలు పోర్న మధురవేణి, భవానీలు పాల్గొన్నారు.



మెట్టూరులో అన్నప్రాసన చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్త

పాతపట్నం

నిబంధనలు మీరితే చర్యలు

కొత్తూరు, న్యూస్‌టుడే: వాహనాల చోదకులు అన్ని పత్రాలతోనే రోడ్డెక్కాలని ఎస్సై డి. విజయకుమార్ పేర్కొన్నారు. కొత్తూరు నాలుగురోడ్ల కూడలిలో మంగళవారం రాత్రి వాహనాల్ని తనిఖీ చేశారు. .మద్యం తాగి వాహనాలను నడిపితే తగు చర్యలుంటాయని హెచ్చరించారు..

ప్రతి నిర్వాసితుడికి వేతనకార్డు అందిస్తాం



గూనబద్రలో నిర్వాసితుల సమస్యలు తెలుసుకుంటున్న ఉపాధి అధికారులు

గూనబద్ర (కొత్తూరు), న్యూస్‌టుడే: ప్రతీ నిర్వాసితుడుకి ఉపాధి వేతనకార్డులు అందించేందుకు తగు చర్యలు తీసుకుంటామని జిల్లా ఉపాధి కార్యాలయ డీటీ పద్మావతి, ఏపీవో విజయజేంద్రరావులు అన్నారు. మండలంలోని గూబనద్ర నిర్వాసిత కాలనీని మంగళవారం సందర్శించారు. హిరమండలం మండలం భీమవరం, గదబపేట, పాడలి, తులగాం, బర్రిపేట, చిన్నసంకిలి తదితర గ్రామాల నుంచి కొత్తూరు మండలానికి వచ్చిన నిర్వాసితులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ధనంజయరెడ్డి ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ముందుగా ఉపాధి వేతనకార్డు అందిస్తామన్నారు. హిరమండలం మండలంలో ఉపాధి కార్డు ఉన్నవారు దాని ప్రతితోపాటు, ఆధార్‌కార్డు ప్రతిని, లేని వారు ఒక్క ఆధార్ ప్రతితో ఉపాధి సిబ్బందికి దరఖాస్తు చేయాలని కోరారు. వారికి వేతనకార్డులు అందించడంతోటు, ఉపాధి పనిని మంజూరు చేస్తామన్నారు. వీరి వెంట ఉపాధి దివ్యాంగుల సమన్వయకర్త గోవిందరావు, క్షేత్ర సహాయకుడు రామకృష్ణ తదితరులు ఉన్నారు.

కొత్తూరు, న్యూస్‌టుడే: మండలంలోని గూనబద్ర కాలనీలో నివాసముంటున్న గదబపేట నిర్వాసితుల సమస్యల్ని తక్షణమే పరిష్కరించాలని నిర్వాసితుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గంగరాపు సింహాచలం డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం గదబపేట నిర్వాసితులతో కలిసి ధర్నా చేశారు. కొద్దిసేపు తమ కాలనీలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించకుండా తమకు సొంత ఊరు నుంచి గెంటేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వ పెద్దలు, అధికారులు స్పందించి నిర్వాసితులకు న్యాయం చేయాలని, లేకుంటే వారి పక్షాన ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామన్నారు. అనంతరం కార్యాలయ ఉద్యోగి బాలుకు వినతిపత్రం అందించారు.

హిరమండలం, న్యూస్‌టుడే : వంశధార నిర్వాసిత కాలనీల్లో జన్మభూమి -మాఊరు గ్రామ సభలు నిర్వహించాలని వంశధార నిర్వాసిత గ్రామాల ప్రజలు కోరుతున్నారు. మంగళవారం పాడలి, దుగ్గుపురం, గార్లపాడు, చిన్నకొల్లివలస, పెద్దసంకిలితో పాటు పలు నిర్వాసిత గ్రామాల ప్రజలు మాట్లాడుతూ తాము ఆర్‌ఆర్ కాలనీల్లో అన్ని శాఖల అధికారులు వచ్చి గ్రామసభలు నిర్వహించినట్లయితే పింఛన్లు, రేషన్‌కార్డులు ఇతర సమస్యలు తెలియజేసేందుకు తమకు అవకాశం కలుగుతుందన్నారు. కలెక్టర్, జేసీలు స్పందించి నిర్వాసిత కాలనీల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించాలని కోరారు.

అందుబాటులోకి రానున్న ఆధునిక వైద్యం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పర్లాఖెముండి పట్టణ ప్రజలకు వైద్య సౌకర్యాలు మెరుగుపడనున్నాయి. ఆధునిక వైద్య పరికరాలతో ఆసుపత్రులు సమకూరనున్నాయి. రాంనగర్, బెత్తగూడలలో వైద్యసంస్థలు 2018లో వెలియనున్నాయి. రాంనగర్ 1వ వార్డులో ఉండగా, ఆ సమీపంలో బెత్తగూడ ప్రాంతం ఉంది. బెత్తగూడలో పీపీపీ విధానంలో వైద్య కళాశాల ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. ఆ పక్కనే నర్సింగ్ పాఠశాల ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం పచ్చజెండా ఊపింది. రాంనగర్‌లో..ఇప్పటికే ప్రభుత్వ ఆసుపత్రి పక్కన 50 పడకల తల్లీపిల్లల ఆసుపత్రి భవనం నిర్మితమైంది. ఇటీవల ముఖ్యమంత్రి ప్రారంభించిన ఈ భవనం నెల రోజులలోగా వినియోగంలోకి రానుంది. ఇది వినియోగంలోకి వస్తే ధర్మాసుపత్రిలో కూడా వైద్య సౌకర్యాలు మెరుగై పడకల సమస్య పరిష్కారం అవుతుంది. కాగా రాంనగర్ మెయిన్‌రోడ్డుపై భువనేశ్వర్ హైటెక్ వైద్య కళాశాల యాజమాన్యం ఆధునిక సౌకర్యాలతో ఆసుపత్రి నిర్మించటానికి సమాయత్తమైంది. మూడంతుస్తుల భవనం నిర్మాణం 50 శాతం పూర్తయింది. 2018లో ఆసుపత్రి ప్రారంభించటానికి సన్నాహాలు చేస్తున్నట్లు యాజమాన్యం తెలిపింది.

బూత్ కమిటీలే కీలకం

పాతపట్నం, న్యూస్‌టుడే: పార్టీకు బూత్ కమిటీలే కీలకమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాజు పేర్కొన్నారు. మంగళవారం పాతపట్నం వచ్చిన ఆయన స్థానిక పంచాయతీరాజ్ భవనంలో పార్టీ శ్రేణులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో వచ్చే ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పరిశీలకులు నీలకంఠం, జిల్లా అధ్యక్షులు కోటగిరి నారాయణరావులు కార్యకర్తలకు పలు అంశాలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పురోతు వెంకటరావు, సలాన రాఘవరావు, పిట్టా తారకేశ్వరరావు, అమర చిరంజీవితో పాటు ఐదు మండలాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి...

హిరమండలం, న్యూస్‌టుడే : హిరమండలం పంచాయతీలో కార్యాలయంలో సర్పంచి అందవరం సూర్యకుమారి అధ్యక్షతన మంగళవారం చట్టబద్ధమైన గ్రామసభ జరిగింది. ఈవో కె.సత్యం పంచాయతీ జమ, ఖర్చులు చదివి వినిపించారు. గ్రామస్థులు పలువురు మాట్లాడుతూ పంచాయతీలో తాగునీరు సమస్య ఉందని పరిష్కరించాలని, అంతవరకు తాత్కాలికంగా ట్యాంకర్‌తో నీరు సరఫరా చేయాలని కోరారు. ఈవో మాట్లాడుతూ రూ.84లక్షలతో కొత్తగా రక్షిత నీటిపథకం నిర్మించేందుకు గ్రామీణ నీటిసరఫరా అధికారులు కార్యాచరణ చేస్తున్నారని, స్థల సమస్య ఉండడంతో జాప్యం జరుగుతుందన్నారు. ట్యాంకర్‌తో నీరు సరఫరా చేసేందుకు పాలకవర్గం ఆమోదంతో తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు మంజూరవుతున్న పప్పు నాసిరకంగా ఉందని, గత ఆరునెలలుగా బిల్లులు మంజూరుకావడం లేదని అంగన్‌వాడీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.సింహాచలం, బి.వాసుదేవ్, ఏవీ సురేష్, ఎం.రామకృష్ణ, ఎ.ధర్మేంద్ర, జేఏ లోకేష్ తదితరులు ఉన్నారు.



హిరమండల గ్రామ సభలో సమస్యలపై చర్చిస్తున్న ఈవో, సర్పంచి, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు

వంతెన నిర్మించాలి

హిరమండలం, న్యూస్‌టుడే : జిల్లేడుపేట గ్రామం వద్ద వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి శాంతి కోరారు. మంగళవారం కల్లట పంచాయతీలోని జిల్లేడుపేట గ్రామంలో వైకాపా రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఈ గ్రామానికి రావడానికి మహేంద్రతన నదిని దాటాల్సి వచ్చిందని, దీని కోసం నాటు పడవలో రావాల్సి వచ్చిందని తెలిపారు. మహేంద్రతనయపై వంతెన నిర్మించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ అర్హులకు పింఛన్లు, ఇల్లు మంజూరు కాలేదని ఆవేదన వ్యకతం చేశారు. ఈకార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ ఎ.శంకరరావు, ఎంపీటీసీ బి.లావణ్య, వైకాపా నాయకులు వి.బాలరాజు, రమేష్, మన్మధరావు, లోకనాధం, ఆర్.బాలకృష్ణ, పి.షణ్ముఖరావు, ఎం.రామినాయుడు, యు.ఆనందరావు పేర్కొన్నారు.



నాటు పడవపై జిల్లేడుపేట గ్రామం వెళ్తున్న వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి శాంతి, నాయకులు



విద్యార్థులకు విద్యా ప్రగతి నివేదిక పత్రాలు (ప్రోగ్రస్ కార్డులు) అందజేస్తున్న ఎంఈవో కె.రాంబాబు, ప్రధానోపాధ్యాయులు వై.సోమేశ్వరరావు

ఇంటింటికి వెళ్లి సమాచారం అందించండి

హిరమండలం, న్యూస్‌టుడే : విద్యార్థులు పాఠశాలల్లో నేర్చుకున్న అంశాలతోపాటు వారి ప్రగతిని తెలిపేలా విద్యా ప్రగతి నివేదిక పత్రాలు (ప్రోగ్రస్ కార్డులు) తల్లిదండ్రులకు అందజేయాలని ఎంఈవో కె. రాంబాబు అన్నారు. మంగళవారం కొండరాగోలు గ్రామంలో ఎంపీయూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. సోమేశ్వరరావుతో కలిసి ఇంటింటికి వెళ్లి విద్యార్థుల ప్రోగ్రస్ కార్డులను తల్లిదండ్రులకు అందజేశారు. అంతకముందు దుర్భలాపురం గ్రామం ఎంపీపీఎస్ పాఠశాలను ఎంఈవో కె. రాంబాబు మంగళవారం తనిఖీ నిర్వహించారు. విద్యార్థుల సామర్థ్యాలు తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా వెనుకబడి ఉండడంతోపాటు పాఠశాల నిర్వహణపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.

నేటి జన్మభూమి గ్రామాలు

పాతపట్నం, న్యూస్‌టుడే: మండలం బడ్డుమర్రి, పెద్దలోగిడి, చంగుడి, సరాళి పంచాయతీల్లో జన్మభూమి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ప్రత్యేకాధికారి అప్పారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని ఆయన కోరారు.

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే : మండలంలోని ముంగెన్నపాడు, గొట్టిపల్లి గ్రామాల్లో బుధవారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సీహెచ్.మోహన్‌ప్రసాద్ తెలిపారు. అన్నిశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఆయన కోరారు.

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: మండలంలో బుధవారం జాడుపల్లి, నడసంద్ర, దీనబంధుపురం, పెద్దపద్మాపురం గ్రామపంచాయతీలలో జన్మభూమి-మాఊరు కార్యక్రమము నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సలాన చిరంజీవి పేర్కొన్నారు.

కొత్తూరు, న్యూస్‌టుడే: మండలంలోని అల్తి, హంస, దిమిలి, కుద్దిగాం గ్రామాల్లో మంగళవారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించనున్నారు. ఆయా గ్రామాల్లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

ప్రజలు కష్టాలు పట్టవా!



లబ్బలో చంద్రన్న కానుకల కోసం నీరీక్షణ



డిపోకు దూరంగా ఈపాస్ యంత్రంతో తూకం వేస్తున్న దృశ్యం

కొత్తూరు మండలంలోని లబ్బ జీసీసీ డిపో పరిధిలో నిత్యావసర సరకులు పంపిణీకి సెల్ సంకేతాలు అడ్డంకిగా మారాయి. గ్రామానికి ఎటువంటి సెల్‌సంకేతాలు అందకపోవడంతో ప్రతి నెలా నిత్యవసరసరకులు, పింఛన్లు, ఉపాధి వేతనాలు పంపిణీ సక్రమంగా సాగకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ప్రభుత్వం చంద్రన్న సంక్రాంతి కానుకలతోపాటు, నిత్యవసర సరకులు పంపిణీ చేస్తామని సమాచారం అందించడంతో లబ్బ డిపో పరిధిలోని పలు గ్రామాలకు చెందిన గిరిజనులు మంగళవారం ఉదయం కాలినడకన లబ్బకు చేరుకున్నారు. సక్రమంగా సంకేతాలు అందకపోవడంతో పంపిణీ సాగక తీవ్ర ఇక్కట్లు పడ్డారు. ఆకలితో నకనకలాడిపోయారు. రోజంతా సంకేతాలు కోసం ఎదురు చూశారు. దూరంగా ఉన్న ప్రదేశానికి పాస్‌యంత్రం, తూనిక యంత్రాన్ని తీసుకువెళ్లాల్సి వచ్చింది. అక్కడ సైతం యంత్రం పలుమార్లు మొరాయిస్తుండడంతో ఇక్కట్లు తప్పలేదు. తమ సమస్యలు పరిష్కరించాలని లబ్బతోపాటు, ఎనిమిది గ్రామాల గిరిజనులు అధికారులను కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కొత్తూరు

సద్వినియోగం చేసుకోవాలి

పాతపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు పండగలను ఉత్సాహంగా జరుపుకోవాలన్న సదుద్దేశంతో ముఖ్యమంత్రి ఇస్తున్న చంద్రన్న సంక్రాంతి కానుకలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ సీమ మీనాక్షి దేవి అన్నారు. మంగళవారం మండలంలోని చిన్నలోగిడి గ్రామంలో చంద్రన్న కానుకలను ఆమె పంపిణీ చేశారు.

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: మండలంలోని శ్యామలాపురం పునరావసకాలనీలో పాడలి నిర్వాసితులకు చంద్రన్నసంక్రాంతి సరుకులను మాజీ సర్పంచి పెద్దకోట రాంప్రసాద్ మంగళవారం పంపిణీ చేశారు. రేషన్ సరకుల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.



పాతపట్నం : చంద్రన్న కానుకలు అందిస్తున్న జడ్పీటీసీ మీనాక్షిదేవి

పాఠశాల విద్యార్థుల ప్రతిభ

రాజాం, న్యూస్‌టుడే: స్థానిక పాఠశాల విద్యార్థులు తెలుగు ప్రతిభా పరీక్షలో ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల కరస్పాండెంట్ పొట్టా సత్యనారాయణగుప్తా తెలిపారు. జిల్లా స్థాయి ప్రతిభా పరీక్షలో పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని వి.వైష్ణవి, ఆరో తరగతి విద్యార్థిని ఎస్. సాహితి ఆయా విభాగాల్లో మొదటి స్థానంలో నిలవగా, అయిదో తరగతి విద్యార్థి వి.వాసుదేవ రావు ద్వితీయ స్థానంలో నిలిచాడు. విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

రాజాం

తెలుగు ప్రతిభా పరీక్షలో సత్తా

రేగిడి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కందిశ గ్రామానికి చెందిన విద్యార్థులు తెలుగు ప్రతిభా పరీక్షలో జిల్లాస్థాయి ర్యాంకులు సాధించారు. జాతీయ విద్యాసంస్థ నిర్వహించిన పరీక్షలో పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న వై.యశ్వంత్ ప్రథమస్థానంలో నిలవగా ఇదే పాఠశాలకు చెందిన పి.మధుసూదనరావు తృతీయ స్థానం సాధించాడు. వీరిని అభినందిస్తూ ప్రశంసా పత్రాలు బహుమతులు అందజేశారని పాఠశాల కరస్పాండెంట్ కె.మన్మధరావు తెలిపారు.

పారదర్శక పాలనకే జన్మభూమి- మాఊరు


సంక్షేమపథకాల పత్రాలు అందిస్తున్న మాజీ స్పీకర్ కావలి ప్రతిభాభారతి

మాజీ స్పీకర్ కావలి ప్రతిభాభారతి

రాజాం, న్యూస్‌టుడే: ప్రజలకు పారదర్శక పాలన అందించడంతోపాటు ప్రభుత్వ పథకాలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 'జన్మభూమి- మా ఊరు' కార్యక్రమం నిర్వహిస్తున్నారని మాజీ స్పీకర్, తెదేపా రాజాం నియోజకవర్గ ఇన్‌ఛార్జి కావలి ప్రతిభాభారతి పేర్కొన్నారు. రాజాం నగర పంచాయతీ పరిధిలోని డోలపేటలో జరిగిన జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే నాలుగు సార్లు ఈకార్యక్రమం నిర్వహించామని, ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీ పరిష్కరించి మళ్లీ అయిదో విడత కార్యక్రమానికి వచ్చినట్లు చెప్పారు. పార్టీలకు అతీతంగా అర్హతే కొలమానంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత తెదేపా ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పారు. ఈసందర్భంగా పింఛన్లు మంజూరు పత్రాలు, పక్కా ఇళ్లు, రేషన్‌కార్డుల పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఇందులో రాజాం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కావలి గ్రీష్మప్రసాద్, నగరపంచాయతీ కమిషనర్ జి.సురేష్, పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

అర్హతుంటేనే దరఖాస్తు చేయాలి

రేగిడి, న్యూస్‌టుడే : ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారే దరఖాస్తు చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి రహీం అన్నారు. మంగళవారం దేవుదళలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజాసమస్యలు పరిష్కారంతోపాటు ఆయా గ్రామాల్లో అవసరాలు తెలుసుకునే ఈ కార్యక్రమాన్ని ప్రజలు తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు.

గర్భిణిలకు సీమంతాలు

వంగర, న్యూస్‌టుడే : గర్భిణిలకు శీమంతాలు నిర్వహించామని ఐసీడీఎస్ పర్యవేక్షకులు వెంకటలక్ష్మి తెలిపారు. మంగళవారం మండలం పరిధి కొప్పరవలసలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఎంపీపీ యలకల అమ్మడమ్మ, జడ్పీటీసీ సభ్యులు బొత్స వాసుదేవరావునాయుడు పాల్గొన్నారు.

కొప్పరవలస (వంగర), న్యూస్‌టుడే : సమస్యల పరిష్కారానికే 'జన్మభూమి మాఊరు' కార్యక్రమ లక్ష్యమని జడ్పీటీసీ సభ్యులు బొత్స వాసుదేవరావునాయుడు అన్నారు. మంగళవారం మండల పరిధి కొప్పరవలస ఎంపీపీ యలకల అమ్మడమ్మ అధ్యక్షతన జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో జడ్పీటీసీ మట్లాడుతూ ఈ ఏడాడి మార్చి 31 లోగా ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించుకొని బహిరంగ మల విసర్జనకు స్వస్తి చెప్పాలని కోరారు. రెవెన్యూ సేవల వినియోగంపై తహసీల్దార్ జి.మంగు వివరించారు. అనంతరం విద్యార్థులకు ఉపకారవేతనాలను వారి తల్లిదండ్రులకు అందించారు. కొండచాకరాపల్లి, రాజులగుమడలోని జన్మభూమి మాఊరు కార్యక్రమం ప్రశాంతంగా సాగింది. ఇందులో వ్యవసాయ అధికారి బాబ్జీ, ఈవోపీఆర్‌డీ జె.పి.డి.ప్రసాద్, తాగునీటి సరఫరా విభాగం ఏఈఈ ఎం.కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.


పింఛన్లు అందజేస్తున్న వినయ్‌కుమార్

అధిక సంఖ్యలో వినతులు

రేగిడి, న్యూస్‌టుడే: ఐదో విడత జన్మభూమి తొలి రోజు గ్రామ సభలకు వినతులు వెల్లువెత్తాయి. మండల పరిధిలోని పుర్లి, దేవుదళ, కొమెర, ఖండ్యాం గ్రామాల్లో జన్మభూమి నిర్వహించారు. ఖండ్యాంలో 92, కొమెరలో 15, దేవుదళలలో 25, అతి తక్కువగా పుర్లిలో 4 దరఖాస్తులు అధికారులకు అందాయి. కొమెరలో ఆసుపత్రి అభివృద్ధికమిటీ అధ్యక్షులు కిమిడి వినయ్‌కుమార్, తహసీల్దార్ సరళ, గ్రామ సర్పంచి సుశీలా రమేష్ ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. పుర్లి, దేవుదళ గ్రామాల్లో మండల ప్రత్యేకాధికారి రహీం, ఎంపీడీవో శంకరరావు తదితరులు పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు.


కొప్పరవలసలో ఉపకారవేతనాలు పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ వాసుదేవరావునాయుడు, ఎంపీపీ అమ్మడమ్మ


వి.వి.పేట సభలో అధికారులను ప్రశ్నిస్తున్న గ్రామస్థులు

వి.వి.ఆర్.పేటలో వివాదం

వి.వి.ఆర్.పేట (వంగర), న్యూస్‌టుడే : మండలం పరిధి వి.వి.ఆర్.పేట లో నిర్వహించిన 'జన్మభూమి మాఊరు' కార్యక్రమంలో అధికారులను గ్రామస్థులు ప్రభుత్వ పథకాలు అందని తీరుపై ప్రశ్నించారు. మంగళవారం ఎంపీడీవో గోవిందరాజులు బృందం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజలకు సక్రమంగా సంక్షేమ పథకాలు అందివ్వడంలో ప్రభుత్వం విఫలమవ్వడంపై సర్పంచి విజయలక్ష్మి అధికారులను అడిగిన సమయంలో ఒక్కసారిగా ప్రజలంతా లేచి అధికారులను ప్రశ్నించారు. దీన్ని ఎంపీడీవో సమస్యను పక్కతోవ పట్టించడానికి ప్రయత్నించడంలో అధికారులకు వ్యతిరేకంగా ప్రజలు నినాదాలు చేశారు.

పోషకాహారం అందడం లేదు


పౌష్టికాహారం సక్రమంగా ఇవ్వడం లేదని అధికారులకు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

సంతకవిటి గ్రామీణం, న్యూస్‌టుడే : గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం ఉండీ ఏం లాభమని, కేంద్రం ద్వారా సరకులు సక్రమంగా అందించకపోవడంతోపాటు పౌష్టికాహారం సరిగా ఇవ్వడం లేదని జి.ఎస్.పురం గ్రామానికి చెందిన కొందరు జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో అధికారులకు విన్నవించుకున్నారు. మంగళవారం తహసీల్దార్ సురేష్, మండల తెదేపా సీనియర్ నాయకులు కొల్ల అప్పలనాయుడు సమక్షంలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణపై ఫిర్యాదు చేశారు. అంగన్‌వాడీ కేంద్రం ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం అందించకపోవడంతోపాటు గుడ్లు, పప్పులు తదితర వస్తువులు ఇవ్వడం లేదని అధికారులకు విన్నవించారు. ఇలా చేస్తే అంగన్‌వాడీ కార్యకర్తపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసీల్దార్ సురేష్ హెచ్చరించారు.

జన్మభూమిలో రగడ

సంతకవిటి మండలంలో వివాదం

సంతకవిటి గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని జన్మభూమి కార్యక్రమంలో తొలి రోజు కార్యక్రమాల్లో రసాభసా చోటుచేసుకుంది. ప్రజాసమస్యల పరిష్కారానికి చక్కటి వేదికగా నిర్వహించాల్సిన జన్మభూమి-మాఊరు కార్యక్రమం తోపులాటకు, వాగ్వాదానికి నిలయంగా మారింది. మంగళవారం మండల పరిధి జి.ఎస్.పురం గ్రామంలో తహసీల్దార్ సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి తెదేపా సీనియర్ నాయకులు కొల్ల అప్పలనాయుడు, మండల ఉపాధ్యక్షులు గండ్రేటి కేసరి హాజరయ్యారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందడం లేదని, నాలుగు జన్మభూమిలో ఇచ్చిన ఫిర్యాదులకు ఇంతవరకు పరిష్కారం కాలేదని గ్రామానికి చెందిన మాజీ సర్పంచి విశ్వనాథంతోపాటు పలువురు బాధితులు అధికారులను, ప్రజాప్రతినిధులను నిలదీశారు. గత జన్మభూమిలో ఇచ్చిన ఫిర్యాదులకు ఇంతవరకు మోక్షం కలగలేదని, అర్హులైన వారికి పింఛన్లు, ఇళ్లు మంజూరు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

తలతంపరంలో... మండల పరిధి తలతంపర, బిల్లాణి గ్రామాల్లో మండల ప్రత్యేకాధికారి కృష్ణారావు, ఎంపీడీవో వేణుగోపాలనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో తలతంపర గ్రామానికి చెందిన పలువురు పింఛన్లు మంజూరు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో తాగు నీటి సమస్య ఉందని దాన్ని పరిష్కరించేందుకు ప్రతి వీధిలో కుళాయిలు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా మా ఇంటి ముందు వేయాలంటూ, మా ఇంటి ముందు వేయాలంటూ ఘర్షణకు దిగారు. దీంతో పోలీసులు జోక్యం చేసుకొని వివాదం చోటుచేసుకోకుండా చర్యలు తీసుకున్నారు. తాలాడ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన 40 మంది లబ్ధిదారులు తమకు నాలుగేళ్లుగా రేషన్ అందడం లేదని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు వసంత, ముగ్గు సరస్వతమ్మ, రావు రవీంద్ర, ఏపీఎం దదికుమార్, ఏపీవో హరనాథ్ వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


జి.ఎస్.పురంలో సమస్యలపై అధికారులను ప్రశ్నిస్తున్న దృశ్యం


పింఛన్లు ఇప్పించాలని అధికారులకు విన్నవించుకుంటున్న వృద్ధురాలు

కులవివక్షత చూపిస్తే కఠిన చర్యలు

హొంజరాం, (సంతకవిటి), న్యూస్‌టుడే : సమాజంలో సాంకేతక పరిజ్ఞానం పెరుగుతున్నా కులవివక్షత వీడడం లేదు , కులవివక్షత చూపించినా, రెండు గ్లాసుల విధానం అమలు చేసినా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు డీఎస్పీ జి.స్వరూప అన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రసిటీ కేసుపై మంగళవారం డీఎస్పీ దర్యాప్తు నిర్వహించారు. హొంజరాం గ్రామానికి ఆనుకొని నాగావళి నదిలో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాపై గ్రామంలో జరిగిన వివాదంలో గ్రామానికి చెందిన వంజమ్మ తనను కులం పేరుతో కొందరు ధూషించారని, కొట్టారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై సంతకవిటి పోలీస్ ఠాణాలో కేసు నమోదు చేయడంతో కేసుపై డీఎస్పీ విచారణ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పాలకొండ డివిజన్‌లో కులవివక్ష ఎక్కువగా ఉందన్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురైతే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. ధూషించినవారు ఎంతటివారైనా క్షమించేది లేదన్నారు. ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా నేరమని, వీరిని ప్రోత్సహించిన వారిపై , అక్రమ రవాణా చేసిన వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపించనున్నట్టు చెప్పారు.


దర్యాప్తు చేస్తున్న డీఎస్పీ స్వరూప

రాజాంలో సినిమాలు

- సీతారామా: హలో
- సీతారామా(మినీ): ఒక్క క్షణం
- అప్సర: ఎం.సి.ఎ

-న్యూస్‌టుడే, రాజాం

రాజాం

ఘనంగా ధనుర్మాస భజనలు

వంగర, న్యూస్‌టుడే : ధనుర్మాస భజనలు మండలంలోని అన్ని గ్రామల్లో నిర్వహిస్తున్నారు. మండల కేంద్రం వంగర శ్రీరామ యువజన సంఘ భక్తులు మంగళవారం ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. బంగారువలస, కొప్పరవలస, మద్దివలస తదితర గ్రామాల్లో ధనుర్మాస మేల్కొలుపు భజనలుతో గ్రామస్థులను భక్తిభావంలోకి తీసుకువెళ్తున్నారు.



రూ.లక్షల పనుల్లో అక్రమార్గాలు

● ఒక్కో చోట ఒక్కోలా నిర్మాణాలకు బరితెగింపు ● అడ్డొచ్చిన నిర్మాణాలను తొలగించని అధికారులు ● రాజకీయ ఒత్తిళ్లతో అధికారుల బెంబేలు

నిబంధన.. అందరికీ ఒకేలా ఉండాలి! ప్రభుత్వ అధికారులు విధులు నిబంధనలకు అనుగుణంగానే సాగాలి. పదవిలో ఉన్నవారు చెప్పారనో, మరో రకంగా ఒత్తిడి చేస్తున్నారనో వెనుకడుగేస్తే.. ప్రజాగ్రహానికి గుకికాక తప్పదు. రాజాంలో రూ.లక్షలతో చేపడుతున్న భారీ కాలువ నిర్మాణం పనుల్లో ఇదే పరిస్థితి చోటు చేసుకుంటోంది. అకథా కమామీషు ఏమిటో మీరే చదవండి!

న్యూస్‌టుడే- రాజాం

రాజాం నగరపంచాయతీ పరిధిలోని డోలపేట మారుతీనగర్ ఒకటో లైన్‌లో రూ.20 లక్షలతో భారీ స్లూయిస్ కాలువ నిర్మాణం చేపడుతున్నారు. ఇది అత్యంత ప్రధానమైన కాలువ కావడంతో ఇప్పటికే మల్లమ్మ చెరువు దిగువ ప్రాంతం నుంచి ప్రస్తుత కాలువ నిర్మాణం చేపడుతున్న ప్రాంతం వరకు రూ.60లక్షలతో పనులు పూర్తి చేశారు. 135 మీటర్ల పొడుగునా కాలవ నిర్మించేందుకు రూ.20 లక్షలు కేటాయించడంతో ఈపనులు వేగతం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. పనులు యుద్ధ ప్రాతిపదికన చేసేందుకు గుత్తేదారు సిద్ధంగా ఉన్నా..అధికారులు వెనక్కి లాగుతున్నారు. దీనికి కారణం కొన్ని నిర్మాణాలు తొలగించాల్సి ఉండడమే! సాగునీటి కాలువ కావడంతో భారీ వెడల్పున ఇది ఉంది. భూముల ధరలు పెరగడంతో కొంత మంది కాలువను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టేశారు. భారీ భవంతులు నిర్మించేశారు. ఇప్పుడు కాలువ నిర్మాణంలో ప్రహరీలు, మెట్లు, ఎలివేషన్ వంటివి తొలగించాల్సి వస్తోంది. వీటిని తొలగించకుండా భవన యజమానులు అడ్డుకుంటున్నారన్న వాదన ఉంది.

● **పెరిగిన రాజకీయ ఒత్తిళ్లు!...** ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తున్నా..రాజకీయ నాయకులు, వారి అనుచరులకు ఇవేవీ పట్టడం లేదు. తమ మనుషులు ఉన్నారంటే చాలు..నిబంధనలకు విరుద్ధమైనా సరే..కాలువ వంకర తిప్పేయండంటూ హుూంకరింపులు చేస్తున్నారు. ఇప్పుడు కాలువ పనుల్లో ఇదే పరిస్థితి చోటు చేసకుంటోందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. అందుకే గత వారం రోజులుగా పనులు ముందుకు సాగడం లేదు. గుత్తేదారు పొక్లైన్‌తో కాలువ మట్టి తవ్వకాలు చేసేందుకు సిద్ధమవగా, అధికారులు మార్కింగ్ ఇచ్చి భవనాలు తొలగించడం లేదు.


ముందుకు సాగని కాలువ నిర్మాణం పనులు

అడుగడుగునా రాజకీయ ఒత్తిళ్లు వస్తుండడంతో ఉక్కిరి బిక్కిరవుతున్నారు. చివరికి నగరపంచాయతీలో కాలువ పనులు పర్యవేక్షించాల్సిన దిగువ స్థాయి సిబ్బందితోనే లంచాలు ఇస్తాం కాలువ తిప్పేయండంటూ రాయబారాలు నడుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. అధికారులేమో జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో ఉన్నాం అందుకే పనులపై ముందుకు వెళ్లలేక పోతున్నామని సెలవిస్తున్నారు. కాలనీ వాసులు మాత్రం కాలువ పనులు నత్తనడకన సాగడంపై అంసతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఆక్రమణలు తొలగించడానికీ అలసత్వమేనా?.. ప్రజలకు ఎంతో ప్రయోజనంగా ఉన్న కాలువ నిర్మాణంలో అడ్డొచ్చిన ఆక్రమణలు తొలగించడానికి అధికారులు అలసత్వం ప్రదర్శించడంపై స్థానికుల నుంచి ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. యుద్ధ ప్రాతిపదికన వీటిని తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. రాజాం రహదారుల విస్తరణలో భారీ భవంతులను కూల్చుతున్న అధికారులకు కాలువ నిర్మాణంలో అడ్డొచ్చిన భవనాలు కనిపించడం లేదా అంటూ వీరంతా ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా వీటిని తొలగించి కాలువ నిర్మాణాలు పూర్తి చేయాలని కోరుతున్నారు.

● **రాజీ పడితే అంతే!..** కాలువ నిర్మాణంలో అధికారులు రాజీ పడితే మొదటికే మోసం వస్తుంది. ఈరన్న గారి చెరువు నిండి మల్లమ చెరువుకు వరద పోటెత్తుతుంది. మల్లమ్మ చెరువు నిండితే రెండు చప్టాల ద్వారా ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న కాలువ ద్వారానే వరద నీరు దిగువున ఉన్న పొనుగుటివలస చెరువుకు చేరాల్సి ఉంటుంది. ఇటీవల కాలువ నిర్మాణం వెడల్పు తగ్గడంతో డోలపేటలోని కాలనీ ముంపునకు గురైన సంగతి తెలిసిందే. ఇప్పుడున్న కాలువను వంకర తిప్పితే రహదారి వెడల్పు తగ్గిపోతుంది. వరద నీరు పోటెత్తే ప్రమాదం ఉందన్న ఆందోళన స్థానికుల్లో వ్యక్తమవుతోంది. మరి అధికారులు ఇప్పటికైనా దీనిపై స్పందిస్తారో లేక ఒత్తిళ్లు తలొగ్గి కాలువ నిర్మాణం గాలికొదిలేస్తారో చూడాలి!

● **ఆక్రమణలు తొలగిస్తాం...** భారీ కాలువ నిర్మాణంలో కొన్ని ఆక్రమణలు తొలగించాల్సి ఉంది. దీన్ని ఇప్పటికే గుర్తించాం. వీటిని తొలగించాలని భవన యజమానులకు చెప్పాం. ఆమేరకు మార్కింగ్ ఇచ్చాం. ఒక నిర్మాణం తొలగించినప్పుడు వివాదం ఏర్పడింది. అప్పుడే మిగిలిన వారికి చెప్పాం. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆక్రమణలు తొలగిస్తే తప్ప కాలువ నిర్మాణం సాధ్యం కాదని! ఒత్తిళ్లకు తలొగ్గే పరిస్థితే లేదు. కాలువ వంకర తిప్పితే ప్రజల్లో చులకన అవుతాం. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే ప్రసక్తే లేదు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్మాణాలు తొలగించిన తరువాతే కాలువ తవ్వకాలు, నిర్మాణం చేపడతాం. స్థానికులు ఎలాంటి అనుమానాలు పెట్టుకోవాల్సిన పని లేదు. జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో ఉండడం వల్లే పనుల్లో కొంత జాప్యం జరిగింది. వెనకడుగేసే ప్రసక్తేలేదు. ఆక్రమణల తొలగింపుల్లో ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నాం. అందులో ఇదీ ఒకటి అనుకుంటున్నాం.

-జి.సురేష్, కమిషనర్, రాజాం నగరపంచాయతీ


నిర్మాణాలను తప్పించి కాలువను తవ్వుతున్న దృశ్యం

'జన్మభూమితో ప్రజలకు ఒరిగేది ఏమీ లేదు'

సంతకవిటి గ్రామీణం, న్యూస్‌టుడే : ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎటువంటి ప్రయోజనం లేదని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. మంగళవారం మండల పరిధి అక్కరాపల్లి గ్రామంలో ఆయన మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమం అంతా బూటకమని విమర్శించారు. అర్హులైన వారికి పింఛన్లు, రేషన్ కార్డులు, గృహాలు తదితర పథకాలు మంజూరు చేయకుండా తెదేపా మద్దతుదారులకే అందిస్తున్నారన్నారు. పేద ప్రజలకు మాత్రం తెదేపా ప్రభుత్వం వచ్చి నాలుగేళ్లు కావస్తున్న సంక్షేమ పథకాలు అందని పరిస్థితి నెలకొందని చెప్పారు. అంతకముందు గ్రామానికి చెందిన వైకాపా నాయకులు కోడి వెంకటరమణ అనారోగ్యంతో ఉండడంతో ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు వృద్ధులతో మాట్లాడి పింఛన్లు వస్తున్నాయా లేవానని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు సిరిపురపు జగన్మోహనరావు, వావిలిపల్లి రమణ, వావిలిపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంబాల జోగులు

ఆధ్యాత్మిక సాధనతో ప్రశాంతత

రేగిడి, న్యూస్‌టుడే : ఆధ్యాత్మిక, యోగా సాధనల ద్వారా మంచి మనశ్శాంతి లభిస్తుందని నిర్మళమైన మనస్సుతో చక్కని ఆరోగ్యం సాధ్యమవుతుందని టెక్కలి మండలం కాపుతెంబూరు దత్తపీఠానికి చెందిన నిర్విష్యానందస్వామి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రేగిడి దత్తపీఠంలో నిర్వహించిన జ్ఞానబోధ సభలో ఆయన మాట్లాడారు. అంతకు ముందు గురుపాద పూజ, ప్రత్యేక హోమం నిర్వహించారు. ఆధ్యాత్మిక వక్తలు రమణ, ఆర్.శ్రీనివాసరావు, జి.జగ్గారావుతోపాటు పలువురు పాల్గొని భాగవత , రామాయణ ఆధ్యాత్మిక అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కిమిడి సత్యనారాయణనాయుడు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నిర్విష్యానంద స్వామి

యోగాతో ఏకాగ్రత సాధ్యం

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే : విద్యార్థులు చిన్నప్పటి నుంచే యోగా ప్రక్రియలను జీవితంలో భాగం చేసుకోవాలని, యోగసనాలతో ఏకాగ్రత, మానసిక ప్రశాంతత కలుగుతుందని ట్రిపుల్ ఐటీ శ్రీకాకుళం యోగాచార్యులు ఈశ్వరరావు అన్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలోని విద్యార్థులకు మంగళవారం యోగాసనాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ట్రిపుల్ ఐటీ విద్యార్థినిలకు వివిధ రకాల యోగాసనాలపై గురుకుల విద్యార్థులకు అవగాహన కల్పించి, ఆసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానాచార్యులు రాధిక పాల్గొన్నారు.

శోభాయమానంగా..శోభాయాత్ర

భారీగా తరలి వచ్చిన భక్తులు

రాజాం, న్యూస్‌టుడే: రాజాం పట్టణంలో శోభాయాత్ర మంగళవారం శోభాయమానంగా సాగింది. శ్రీభగవద్రామానుజుల జయంతి సందర్భంగా దీన్ని నిర్వహించారు. శ్రీవైష్ణవాచార్య పీఠాధిపతి తిరుమల రంగనాథం ఆధ్వర్యంలో ఇది కొనసాగింది. రాజాం పట్టణంలోని తెలగావీధి- సత్యనారాయణపురంలోని వెంకటేశ్వరాలయం నుంచి ప్రారంభమైన యాత్ర పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగింది. విష్ణు ఆలయం వరకు యాత్ర సాగింది. ఇటీవల 'రామానుజ వైభవం'పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు విష్ణాలయంలో బహుమతి ప్రదానం చేశారు. ఇందులో వెంకటేశ్వరాలయం ప్రధాన అర్చకుడు శ్రీనివాసాచార్యులు, ఆంజనేయస్వామి దేవాలయం ప్రధాన అర్చకుడు రవి ఆచార్యులు, కొత్తా సాయిప్రశాంత్‌కుమార్, పొట్టా కృష్ణమూర్తిగుప్తా, చెలికాని సీతాదేవి, వారాడ వంశీకృష్ణ, మజ్జి పెంటన్నాయుడు, అబ్బులు, తదితరులు పాల్గొన్నారు.


పురవీధుల్లో శోభాయాత్ర దృశ్యం

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

సంతకవిటి, న్యూస్‌టుడే : నాయీబ్రాహ్మణులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నాయీబ్రాహ్మణ సంఘ జిల్లా అధ్యక్షులు వెంకటరావు అన్నారు. మంగళవారం సంతకవిటి మండలంలో సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరు పాల్గొని మాట్లాడారు. ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం 46 సంఘాలకు నిధులు మంజూరు చేసిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంతకవిటి, రేగిడి మండలాల సంఘ నాయకులు పాల్గొన్నారు.

పౌర్ణమి పూజలు

వి.వి.ఆర్.పేట (వంగర), న్యూస్‌టుడే : మండలం పరిధి వి.వి.ఆర్.పేటలో ప్రతి నెలా నిర్వహిస్తున్న పౌర్ణమి పూజల్లో భాగంగా గీతా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు గీతా భక్తులు మిరియాల సింహాచలం, పైడిపినాయుడు తెలిపారు. మంగళవారం పూజల్లో అధిక సంఖ్యల్లో మహిళా భక్తులు పాల్గొని భజనలు చేశారు.

ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరం

సంతకవిటి గ్రామీణం, న్యూస్‌టుడే : విద్యార్థులు ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు అన్నారు. మంగళవారం మందరాడ ఉన్నత పాఠశాలలో రాష్ట్రీయ మాధ్యమిక శిక్షాభియాన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శిక్షకులు రమణ పాఠశాలలోని 8,9 తరగతి చదువుతున్న బాలికలకు కరాటే శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు.

చంద్రన్న కానుకల పంపిణీ

సంతకవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధి కాకరాపల్లి గ్రామంలో సర్పంచి బండారి రామకృష్ణ, మండల తెలుగు యువత అధ్యక్షులు వావిలిపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంక్రాంతి చంద్రన్న కానుకలను మంగళవారం లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా గ్రామంలోని లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్.ఒ. ప్రకాశ్, డీలరు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం

ఆంజనేయస్వామికి సింధూరార్చన

గుజరాతీపేట(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: నగరంలోని ఉమారుద్ర కోటేశ్వర స్వామి ఆలయంలోని అభయాంజనేయ స్వామికి మంగళవారం సింధూర అర్చన, నిమ్మకాయలతో పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కోసూరు వీరమాధ వరావు, రామ్‌కుమార్‌లు నిర్వహించిన పూజల్లో పరిసర ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు. అనంతరం ప్రసాద వితరణ జరిగింది.

తెరపై సినిమాలు

● కిన్నెర సినీమాక్స్ : 2 కంట్రీస్ ● కీర్తన: జుమాంజీ(వెల్‌కమ్ టు జంగిల్) ● కీర్తిక: - ● ఎస్‌విసి(రామలక్ష్మణ): ఎంసిఎ (మిడిల్ క్లాస్ అబ్బాయ్) ● సన్‌మ్యాక్స్(చంద్రమహల్): ఒక్క క్షణం ● మారుతి : ప్రాజెక్టు (జెడ్) ●సూర్యమహల్: ఆక్సిజన్ ● రామకృష్ణ: జవాన్ ● సరస్వతి: హలో

అరసవల్లి, న్యూస్‌టుడే

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మీదేవి

కె.సైరిగాం(గార), న్యూస్‌టుడే: ప్రజాసంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి అన్నారు. మండలంలోని కె.సైరిగాం సర్పంచి ముడిదాన రాంబాబు ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామంలో పంచాయతీ, ఉపాధిహామీ నిధులు రూ.13 లక్షలతో నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన జన్మభూమి సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా ప్రజలకు చేరవేయడమే 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్తు ప్రత్యేకాహ్వానితుడు గుండ భాస్కరరావు, ఎంపీపీ గుండ అమ్మలు, ఉత్తమ సర్పంచి గొండు వెంకటరమణమూర్తి, ప్రత్యేకాధికార్లు విక్రాంత్ పటేల్, పీజేఎస్ఎన్ పట్నాయక్, ఎంపీడీవో కాంతారావు, పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

* బందరువానిపేట: మండలంలోని బందురువానిపేటలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో తమను ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ గ్రామంలోని మత్స్యకారులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ విషయమై మాజీ సర్పంచి గుంటు లక్ష్మయ్య, సర్పంచి గనగళ్ల ఆదిలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు గుంటు నాగమణి, మత్స్యకార పెద్దలు అప్పారావు, చోడిపిల్లి శ్రీరాములు, మైలపిల్లి సందెయ్య తదితరులు అధికారులకు వినతిపత్రం అందించారు.

వైభవంగా 'జన్మభూమి సంక్రాంతి సంబరాలు'

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'జన్మభూమి సంక్రాంతి సంబరాలు' మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నగరంలోని బాపూజీ కళా మందిరంలో ఈ ఉత్సవం పది రోజులపాటు జరగనుంది. ఇందులో భాగంగా విజయనగరానికి చెందిన శ్యాం ఇంద్రజాల ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. తణుకుకు చెందిన అంబికా బృందం రింగ్ నృత్యం, జన్మభూమి సంక్షేమ పథకాలపై రూపొందించిన నృత్యరూపకం అలరించింది.

అంబికా, భారతి, యోగాంబిక, భార్గవి, సాత్విక, సంజన, శ్రావణిలు నృత్య ప్రదర్శనతో అలరించారు. సంగీత కళాకారుడు భాస్కర్ సమన్వయకర్తగా విజయనగరం ప్రభుత్వ సంగీత కళాశాల అధ్యాపకులు ఏ.నారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సంస్థ అధ్యక్షుడు పి.జగన్మోహనరావు, ప్రముఖ మిమిక్రీ కళాకారుడు ఎల్.నందికేశ్వరరావులు ముఖ్య అతిథులుగా పాల్గొని కళాకారులను సత్కరించారు. పౌరసంబంధాల శాఖ ప్రతినిధి లక్ష్మి, సాయికృష్ణ, కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ నిక్కు అప్పన్న, శ్రీకాకుళం రంగస్థల కళాకారుల సమాఖ్య ప్రతినిధులు ఎల్.రామలింగస్వామి, పన్నాల నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు. బాపూజీ కళామందిరంలో ఈ నెల 11వ తేదీ వరకు ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుంచి ఈ సంబరాలు జరుగుతాయని సమన్వయకర్త భాస్కర్ వివరించారు.



జన్మభూమి సంక్షేమ పథకాలపై అంబికా బృందం నృత్య ప్రదర్శన

అర్జీలకు సత్వర పరిష్కారం

నిజామాబాద్(గార), న్యూస్‌టుడే: సంక్షేమ పథకాలు, తదితర సమస్యలను జన్మభూమి కార్యక్రమంలో అధికారుల దృష్టికి తీసుకొస్తే వాటికి సత్వరమే పరిష్కారమార్గం దొరుకుతుందని తహసీల్దార్ ఎ.సింహాచలం అన్నారు. నిజమాబాద్, కళింగపట్నం పంచాయతీల్లో మంగళవారం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ పీస వెంకటరమణమూర్తి, సర్పంచులు హెచ్చర్ల భారతి, పొట్నూరు కృష్ణమూర్తి, ఏవో పైల నవీన్, ఈవోపీఆర్డీ రామ్మోహన్‌రావు, ఏపీఎం శ్రీధర్, ఏఈలు శంకర్‌రావు, గోవిందరావు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ సింహాచలం

సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి

పాత శ్రీకాకుళం, న్యూస్‌టుడే: ప్రజల వద్దకే పాలకులు, అధికారులు వచ్చి సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించే వేదికే జన్మభూమి కార్యక్రమమని తెలుగుదేశం పార్టీ నగరశాఖ అధ్యక్షులు మాదరపు వెంకటేశ్ పేర్కొన్నారు. నగరంలోని బలగ, ఆదివారంపేట, బావాజీపేట, హడ్కోకాలనీ, ఇల్లీసుపురం తదితర ప్రాంతాల్లో జరిగిన జన్మభూమి సభల్లో ఆయన మాట్లాడారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని, బడుగు, బలహీనవర్గాల ప్రజలను ఆదుకునేందుకు ఎన్నో కార్యక్రమాలను చేపడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకుసాగుతున్నారని అన్నారు. శాసనసభ్యురాలు గుండ లక్ష్మీదేవి చంద్రబాబు అడుగుజాడల్లో నడుస్తూ అహర్నిశలూ శ్రమిస్తున్నారని అన్నారు. అన్ని సంక్షేమ పథకాల్లోనూ నిజమైన అర్హులకే లబ్ధి జరిగేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలకు సామూహిక శ్రీమంతం, పింఛన్లు, చంద్రన్న బీమా పంపిణీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి కమిషనర్ వెంకటేశ్వరరావు, సహాయ కమిషనర్ జీవరత్నం, సహాయ సిటీ ప్లానర్ దేవకుమార్, తెదేపా నాయకులు ఇప్పిలి తిరుమలరావు, జామి భీమశంకర్, చిట్టి నాగభూషణరావు, చిట్టి రాము తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఆదివారం పేటలో జరిగిన సభలో పలువురు డివిజన్‌లో 120 మందికిపైగా ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకుంటే ఇరవై మందికే మంజూరయ్యాయని, బీసీ..ఎస్సీ కార్పొరేషన్ల రుణాలు మంజూరు కావడం లేదని, డివిజన్‌లో స్థానికులు కానివారికి అన్ని పథకాలు మంజూరవుతున్నాయని, ఇక్కడివారికి మొండిచేయి చూపుతున్నారని తెదేపా నాయకులన గట్టిగా ప్రశ్నించారు. దీనికి మాదారపు వెంకటేశ్ సమాధానమిస్తూ సమస్యను శాసనసభ్యురాలు దృష్టికి తీసుకెళ్లి వచ్చే కొద్దిరోజుల్లో సమస్య పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



ఇంద్రజాలికుడు శ్యాంకు సన్మానం

లబ్ధిదారులకు 'చంద్రన్న సంక్రాంతి కానుక'



లబ్ధిదారులకు కానుకలు పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

శ్రీకూర్మం(గార), న్యూస్‌టుడే: మండలంలోని శ్రీకూర్మం పంచాయతీ పరిధిలోని నీలాపువానిపేటలో మంగళవారం చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని రేషన్ దుకాణ పరిధిలో ఎంపీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, తెదేపా గ్రామ కార్యవర్గ కమిటీ అధ్యక్షుడు వీఎస్ గిరి 450 మంది లబ్ధిదారులకు కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మైగాపు ప్రభాకర్‌రావు, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గోర సురేష్, డీలర్ బోర పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి చెస్ పోటీల్లో ప్రతిభ

పాతశ్రీకాకుళం, న్యూస్‌టుడే: రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలో గత నెల 28 నుంచి 31 వరకు ప్రకాశం జిల్లా ఒంగోలులో జరిగిన రాష్ట్రస్థాయి అంతర పాలిటెక్నిక్ కళాశాలల క్రీడా పోటీల్లో నగరానికి చెందిన భేరి యశ్వంత్ ప్రతిభ కనబరిచారు. ప్రభుత్వ కళాశాలలో డిప్లొమా చేస్తున్న యశ్వంత్ చెస్ విభాగం తుదిపోరులో రన్నరప్‌గా నిలిచి రజత పతకాన్ని సొంతం చేసుకున్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచడంతో కళాశాల అధ్యాపకులు యశ్వంత్‌ను ప్రత్యేకంగా అభినందించారు.



ట్రోఫీతో యశ్వంత్

వైభవంగా శ్రీచక్రార్చన

గుజరాతీపేట(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: స్థానిక గాజుల వీధిలో రాజరాజేశ్వరిదేవి పీఠంలో మంగళవారం అమ్మవారికి శ్రీచక్రార్చన కార్యక్రమం నిర్వహించారు. విమలానందనాథ దీక్షా నామధేయులు పమ్మిన వెంకటరావు ఆధ్వర్యంలో జరిగిన పూజల్లో రుద్రాభిషేకం, కుంకుమార్చన, లలితా సహస్రపారాయణం తదితర పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఆచంటి పట్టాభి రామారావు, ఐతం రాము, నటుకుల వాణి తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో కొలువైన అమ్మవారి ప్రతిమ

విద్యార్థులకు పాటల పోటీలు

అరసవల్లి, న్యూస్‌టుడే: శ్రీకాకుళం గ్రామీణ మండలం ఖాజీపేట మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో 'జన్మభూమి - మాఊరు' సందర్భంగా మంగళవారం విద్యార్థులకు పాటల పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రథమ బహుమతిని యు.మణికంఠ, బి.రమ్యలు సొంతం చేసుకున్నారు. ద్వితీయ బహుమతి వి.శ్యామల, జి.తేజేశ్వరిలు పొందారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జి.మహేశ్వరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పాటల పోటీలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

సంతోషిమాతకు ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో సంతోషిమాత

పాతశ్రీకాకుళం, న్యూస్‌టుడే: పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని సంతోషిమాత అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జామున సుప్రభాత సేవ మొదలుకుని క్షీరాభిషేకం, నిత్యపూజలు, అర్చనలు, కుంకమ పూజలు, సహస్రనామార్చన, శ్రీచక్రార్చన, 108 వెండి పుష్పాలతో అష్టోత్తర శతనామార్చన పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళలతో లలితా సహస్ర నామ పారయాణం, అమ్మవారి భజన కార్యక్రమాలను సైతం చేపట్టారు. ఆలయ ప్రధాన అర్చకులు మోదుకూరి కిరణ్‌శర్మ ఆధ్వర్యంలో ఈ పూజలు జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పార్వతీదేవికి క్షీరాభిషేకం

గుజరాతీపేట(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: స్థానిక ఉమారుద్ర కోటేశ్వరస్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా పార్వతిదేవికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆరవెల్లి శ్రీరామమూర్తిశర్మ ఆధ్వర్యంలో అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, హరిగోపాలశర్మ తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. లలితామండలి సభ్యులు లలితా సహస్ర నామ పారాయణం చేశారు.

శ్రీకాకుళం

గ్యాస్ సమాచారం

● శ్రీదేవి ప్రసాద్ ఎంటర్ ప్రైజస్(హెచ్‌పి): జనవరి 2వ తేదీన బుక్ చేసిన వారికి జనవరి 3వ తేదీన సరఫరా చేస్తారు. ● వేదమాత ఎంటర్ ప్రైజస్(హెచ్‌పి): జనవరి 2వ తేదీన బుక్ చేసిన వారికి జనవరి 3వ తేదీన సరఫరా చేస్తారు. ● ప్రియ లక్ష్మీ ఎంటర్ ప్రైజస్(భారత్): జనవరి 2వ తేదీన బుక్ చేసిన వారికి జనవరి 3వ తేదీన సరఫరా చేస్తారు. ● సిరి భారత్ గ్యాస్ ఏజెన్సీ: జనవరి 2వ తేదీన బుక్ చేసిన వారికి జనవరి 3వ తేదీన సరఫరా చేస్తారు.

-కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే

పొంచి ఉన్న ప్రమాదం

ఆందోళనలో రైతులు



ఎస్‌డీఎన్‌పేటలో కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

గార, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల వద్ద విద్యుత్తు తీగలు, విద్యుత్తు నియంత్రికలు ప్రమాదకరంగా ఉన్నాయి. వీటి వల్ల ప్రమాదం పొంచి ఉందని పలువురు పేర్కొన్నారు. ఇటీవల కాలంలో విద్యుత్తు ప్రమాదాలకు గురై మనుషులతో పాటు పశువులు మృతి చెందినప్పటికి సంబంధిత శాఖ అధికారులు మాత్రం స్పందించడం లేదు. దీంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. మండలంలోని సుగ్గుదాలినాయుడుపేటలో పొలాల మధ్యలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వర్షాకాలంలో ఖరీఫ్ సమయంలో చాలా ఇబ్బందులకు గురిచేస్తుందని, మరమ్మతులకు గురైతే వారం, పది రోజుల వరకు మరమ్మతులు చేయలేకపోతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకొని సంబంధిత ట్రాన్స్‌ఫార్మర్‌ను రోడ్డు వైపునకు తరలించమని రైతులు సంబంధిత అధికారుల వద్ద మొరపెట్టుకున్నప్పటికి మూడేళ్లుగా ఇదిగో అదిగో అంటూ కాలం వెలిబుచ్చారు తప్పా తరలించేందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. అంతే కాకుండా పలు గ్రామాల వద్ద పొలాల్లో విద్యుత్తు తీగలు మనుషుల చేతికి అందే ఎత్తులో ఉన్నాయని, పలు విద్యుత్తు స్తంభాలు నేలకొరిగి కూలిపోయే స్థితిలో ఉన్నాయని, ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని వారు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్తు సమస్యలను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.



బోరవానిపేట పంట పొలాల్లో విద్యుత్తు తీగలు ఇలా..

గాయత్రి కళాశాలలో 'ఇంట్రా ఫ్యాకల్టీ'

మునసబుపేట(కలెక్టరేట్), న్యూస్‌టుడే: మండలంలోని గాయత్రి కళాశాలలో మంగళవారం 166వ ఇంట్రా ఫ్యాకల్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భౌతికశాస్త్ర ఉపన్యాసకులు కె.చిన్నబాబు వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయన్ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పులఖండం శ్రీనివాసరావు అభినందించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త శ్రీనివాసబాబు, హనుమంతు భాస్కర్, హరికృష్ణ, సురేష్, రాంబాబు, లత, వంశీకృష్ణ, సంధ్య, మార్తాండ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



భౌతికశాస్త్ర ఉపన్యాసకుడు చిన్నబాబుకు జ్ఞాపికను అందజేస్తున్న కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు

6న వెంకటేశ్వరలో ప్రాంగణ ఎంపికలు

శ్రీ వెంకటేశ్వర క్యాంపస్ (ఎచ్చెర్ల), న్యూస్‌టుడే : ఎచ్చెర్ల మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 6వ తేదీన చెన్నైకు చెందిన థింక్ సూన్-బీపీవో సంస్థలో ఉద్యోగాలకు ప్రాంగణ ఎంపికలు నిర్వహిస్తున్నామని కళాశాల ప్రధానాచార్యులు గోవిందరాజు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ 2014 నుంచి 2017 వరకూ ఎదైనా డిగ్రీ ఉత్తీర్ణులైన (ఇంజినీరింగ్, ఫార్మసీ, బీకాం, ఎంబీఏ, బీఎస్సీ) జిల్లాలో ఏ కళాశాలకు చెందిన విద్యార్థులైన హాజరుకావచ్చున్నారు. ఎంపికైన అభ్యర్థులు జనవరి నెలాఖరు నాటికి సంస్థలో ఉద్యోగం చేరాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 6న ఉదయం 9 గంటలకు ధ్రువపత్రాలతో హాజరుకావాలని తెలియజేశారు.

శ్రీచక్రపురంలో పూజలు

నవభారత్ కూడళి(ఎచ్చెర్ల): ఎచ్చెర్ల మండలం నవభారత్ కూడలి సమీపంలోని శ్రీ చక్రపురంలో మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి అభిషేకాలు చేపట్టారు. అమ్మవారి కుంకుమ పూజలు చేశారు.

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే : ఎచ్చెర్ల మండలం కుంచాలకూర్మయ్యపేట వద్ద శ్రీ చక్రపురంలో నిర్వహించే మహాయజ్ఞం ద్వారా జిల్లా ప్రజలందరికి శుభం కలగాలని మంత్రి కిమిడి కళా వెంకటరావు అన్నారు. మండలంలోని శ్రీ చక్రపురం ఆలయాన్ని మంగళవారం ఆయన సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ అర్చకులు మంత్రికి స్వాగతం పలికి అమ్మవారికి పూజలు నిర్వహించారు. శ్రీ చక్రపురం పీఠం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించి భక్తులకు పంపిణీచేశారు. అనంతరం కొద్దిరోజుల్లో నిర్వహించబోయే మహాయజ్ఞం ఏర్పాటు పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తనయుడు రామ్‌మల్లిక్‌నాయుడు, సర్పంచి కోటిరెడ్డి, నిర్వాహక కమిటీ సభ్యులు రాధాకృష్ణ, గోవిందరావు, జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ధనుర్మాస ఉత్సవాలు



నక్కవీధిలో కొలవైన ఉమాజఠలేశ్వరస్వామి



బ్యాంకర్స్ కాలనీలోని ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలు చదువుతున్న దృశ్యం

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరంలోని దేవాలయాల్లో ధనుర్మాస ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఆయా ఆలయాల్లో ధనుర్మాస పూజలు, తిరుప్పావై ప్రవచనాలు, భజనలు, ధనుర్మాస మేలుకొలుపులను నిర్వహిస్తున్నారు. నానుబాలవీధిలో ఉన్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో అర్చకులు చెరువునారాయణరావు ఆధ్వర్యంలో జరుగుతున్న ఉత్సవాల్లో ఎస్‌టీపీ రామానుజం మంగళవారం తిరుప్పావై ప్రవచనం చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు జయ, గుణ భక్తులు పాల్గొన్నారు. బ్యాంకర్స్‌కాలనీలోని శివబాలాజీ ఆలయంలో అర్చకులు గోపీనంబాళ సీతారామాచార్యులు, చామర్తి సీతారామాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, తిరుప్పావై ప్రవచనం జరిగింది. ఇందులో ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

సత్యం, ధర్మం విశిష్టతను తెలుసుకోవాలి

కిన్నెరవాడ(సారవకోట), న్యూస్‌టుడే: సత్యం, ధర్మం విశిష్టతను ప్రతి ఒక్కరూ తెలుసుకుని మెలిగినప్పుడే సమాజం సుఖశాంతులతో ఉంటుందని జలుమూరు మండలం నగిరికటకంకు చెందిన రామకృష్ణశర్మ అన్నారు. కిన్నెరవాడ గ్రామ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో మంగళవారం ఆధ్యాత్మిక వేత్త కొరపాక సిద్ధయ్యస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. తొలుత వీరబ్రహ్మేంద్రస్వామికి ప్రత్యేక పూజలు, క్షీరాభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి లచ్చుము, చల్లవానిపేట పీఏసీఎస్ అధ్యక్షుడు వాన కనకయ్య, పలువురు ఆధ్యాత్మిక వేత్తలు, భక్తులు పాల్గొన్నారు.

గుణాత్మకమైన విద్యనందించాలి: డీఈవో

లింగాలవలస(జలుమూరు), న్యూస్‌టుడే: విద్యార్థులకు ఉపాధ్యాయులు గుణాత్మకమైన విద్యనందించాలని డీఈవో ఎం.సాయిరాం పేర్కొన్నారు. లింగాలవలస ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో దస్త్రాలను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి వారి నుంచి సమాధానాలు రాబట్టారు. పదోతరగతిలో నూరుశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషిచేయాలని ఆయన సూచించారు. పదోతరగతిలో 22 మంది విద్యార్థులుండగా, ఎన్ని కుటుంబాలకు మరుగుదొడ్లు ఉన్నాయని, ఇంకా ఎంతమందికి లేవని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లు లేనివారు తల్లిదండ్రులకు అవగాహన కల్పించి నిర్మించుకోవాలని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం వంటకాలను పరిశీలించారు. ఆయనవెంట ప్రధానోపాధ్యాయుడు గోవిందరావు, సీఆర్పీలు రవికుమార్, వైకుంఠరావు, పలువురు ఉపాధ్యాయులున్నారు.

నేడు మత్స్యకార గ్రామాల్లో పాఠశాలల తరగతుల బహిష్కరణ

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే : మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాలని కోరుతూ చేపడుతున్న ఉద్యమంలో భాగంగా ఎచ్చెర్ల మండలంలో బుధవారం మత్స్యకార పంచాయతీలు బుడగట్లపాలెం, బడివానిపేట, డీమత్స్యలేశం గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల తరగతులు బహిష్కరించి నిరసన తెలియజేస్తున్నామని మత్స్యకార సంక్షేమ సంఘం నాయకులు అల్లుపల్లి రాంబాబు, వారది ఎర్రయ్య, మూగి కొర్లయ్య తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ మత్స్యకార సంఘం రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు ఈ విధంగా నిరసన తెలియజేస్తున్నామని చెప్పారు.

విద్యార్థి అదృశ్యంపై కేసు నమోదు

సారవకోట, న్యూస్‌టుడే: పాఠశాలకు వెళ్తానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరి వెళ్లిన 7వ తరగతి విద్యార్థి మన్నేల హరి (13) తిరిగి ఇంటికి రాకపోవడంతో బాలుడి నాన్నమ్మ మన్నేల చెల్లమ్మ మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ. సత్యనారాయణ చెప్పారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... సారవకోట మండలం కేజేపురం పంచాయతీ జగన్నాథపురంలో నాన్నమ్మ వద్ద ఉంటూ పాతపట్నం మండలం తెంబూరు ఉన్నత పాఠశాలలో హరి 7వ తరగతి చదువుతున్నాడు. గత నెల 28న ఉదయం పాఠశాలకు వెళ్తానని చెప్పి బయలుదేరి వెళ్లిన తిరిగి ఇంటికి చేరలేదు. హరి తండ్రి లక్ష్మణ రావు దుబాయిలో ఉంటుండగా, తల్లి భారతి గృహ నిర్మాణం నిమిత్తం విశాఖ పట్నంలో ఉంటున్నారు.

పాలిథిన్ వాడకాన్ని తగ్గించాలి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: పర్యావరణానికి హాని కలిగించే పాలిథిన్ సంచుల(కవర్లు) వాడకానికి స్వస్తి పలకాలంటూ నగరంలోని సన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. విశాఖ-ఏ కాలనీలోని కళాశాల నుంచి సూర్యమహల్ కూడలి వరకు ర్యాలీగా వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. పాలిథిన్ సంచుల వల్ల కలిగే నష్టాలను వివరించారు. అనంతరం కాగితం, వస్త్రంతో తయారుచేసిన సంచులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య ప్రతినిధులు ఎల్.కామేశ్, పి.జయరాం, పి.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



వస్త్రంతో తయారు చేసిన సంచులను పంపిణీ చేస్తున్న విద్యార్థులు

అధికారులు పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలి

గార, న్యూస్‌టుడే: మండలకేంద్రంలో జన్మభూమి కార్యక్రమం చివరి రోజైన 11వ తేదీన జరిగే 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖలు, విభాగాలకు చెందిన అధికారులు పూర్తిస్థాయి సమాచారంతో సిద్ధంగా ఉండాలని గార సర్పంచి బడగల వెంకటప్పారావు అన్నారు. సంబంధిత అధికారులతో పంచాయతీ కార్యాలయం ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంతవరకు మండల కేంద్రంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, పంచాయతీ పరిధిలో నిర్వహించిన పారిశుద్ధ్యం, ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనులకు సంబంధించిన పూర్తి వివరాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటరావు, జన్మభూమి కమిటీ సభ్యులు, ఉపాధిహామీ క్షేత్ర సహాయకుడు నవీన్, ఇతర విభాగాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచి వెంకటప్పారావు

టెక్కలి

పాఠశాలల్లో ఎంఈవో ఆకస్మిక తనిఖీ

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: మండలంలో లక్కివలస, జగన్నాథపురం ప్రాథమిక పాఠశాలలను మంగళవారం ఎంఈవో చిన్నవాడు ఆకస్మికంగా ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభాపాటవాలు, దస్త్రాలు, పరిశుభ్రత అంశాలను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్నం భోజనం నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు.

నేడు మంత్రి పర్యటన

టెక్కలి, న్యూస్‌టుడే: టెక్కలి మండలం రావివలసలో బుధవారం రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పర్యటించనున్నట్లు తెదేపా మండల అధ్యక్షుడు బగాది శేషగిరిరావు తెలిపారు. రావివలసలో జరిగే జన్మభూమి-మాఊరు గ్రామ సభలో పాల్గొంటారని, అధికారులు, నాయకులు పాల్గొనాలని ఆయన కోరారు.

'జన్మభూమి-మాఊరు'తో ప్రజల ముందుకు ప్రభుత్వం

టెక్కలి ఆర్డీవో వెంకటేశ్వరరావు



తలగాంలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామ సభలో మాట్లాడుతున్న ఆర్డీవో వెంకటేశ్వరరావు

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వాన్ని ప్రజల ముందుకు తీసుకొచ్చి ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలుచేయడమే జన్మభూమి- మాఊరు కార్యక్రమం ఉద్దేశమని టెక్కలి ఆర్డీవో వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. టెక్కలి మండలం తలగాంలో మంగళవారం నిర్వహించిన జన్మ భూమి-మాఊరు గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. పారదర్శకమైన పాలన అందించడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. గతంలో పింఛన్లు ఇవ్వాల్సివస్తే ఎవరైనా చనిపోతే వారి స్థానంలో మాత్రమే వేరొకరికి అవకాశం దక్కేందని, ప్రస్తుతం అర్హులైన ప్రతిఒక్కరికీ పింఛన్లు ఇప్పించే ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. సాంకేతిక కారణాలతో కొంతమందికి అందడంలేదని, వాటన్నింటినీ పరిశీలించి అందజేస్తామన్నారు. అంతకు ముందు ముఖ్యమంత్రి సందేశం వినిపించడంతో పాటు ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. గ్రామసభలో ఎంపీపీ మట్ట సుందరమ్మ, జడ్పీటీసీసభ్యురాలు కర్నిక సుప్రియ, మండలపరిషత్తు ఉపాధ్యక్షుడు హను మంతు రామకృష్ణ, తెదేపా మండల అధ్యక్షుడు బగాది శేషగిరిరావు, సర్పంచి కిల్లి సావిత్రి, ఎంపీడీవో హరిహరరావు, ఎంపీటీసీ సభ్యుడు మామిడి రాము తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పెద్దరోకళ్లపల్లి, తెలినీలాపురం, పాతనౌపడ పంచాయతీల్లో జన్మభూమి-మాఊరు గ్రామసభలు జరిగాయి. తలగాం, పాతనౌపడ గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి- మాఊరు గ్రామ సభల్లో పలుమార్లు అధకార, ప్రతిపక్ష పార్టీ నేతల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. తలగాంలో రాజకీయ ప్రమేయంతో అర్హులకు పింఛన్లు దక్కకుండా అన్యాయం చేస్తున్నారని, అంగన్‌వాడీ కేంద్రంలోని ఖాళీని సైతం భర్తీ చేయడం లేదని సర్పంచి కిల్లి సావిత్రి వర్గీయులు ఆరోపించారు. మండలపరిషత్తు ఉపాధ్యక్షునితో పాటు ఎంపీడీవో హరిహరరావుతో పలుమార్లు వాగ్వాదానికి దిగారు. పంచాయతీలో 38 మంది అర్హులుంటే 19 మందికి మాత్రమే ఫిబ్రవరి నుంచి పింఛన్లు ఇస్తామనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఒక్కో ఇంట్లో మూడేసి పింఛన్లు ఇస్తున్నారని, రాజకీయ ప్రమేయంతో అర్హులకు అన్యాయం జరుగుతోందని గ్రామానికి చెందిన హనుమంతు వెంకటేశ్వరరావు ఆరోపించారు. అనంతరం మండలపరిషత్తు ఉపాధ్యక్షుడు హనుమంతు రామకృష్ణ మాట్లాడుతూ ఒకే కార్డుపై రెండు పింఛన్లు ఇవ్వడం కుదరదని, రాజకీయాలకతీతంగా అర్హులకు పింఛన్లు, పంట నష్టపరిహారం, ఇంటిబిల్లులు మంజూరుచేశామని చెబుతూ లబ్ధిదారుల పేర్లతో ఉన్న జాబితాను చదివి వినిపించారు. పలుమార్లు గందరగోళ పరిస్థితులు ఎదురవ్వడంతో ఎస్.ఐ. రాజేష్ ఇరువర్గాలను వారించపజేశారు. రేషన్ దుకాణాల్లో ఎలక్ట్రానిక్ తూకాలు ఉన్నప్పటికీ నేటికీ డబ్బాలతోనే కొలతలు వేస్తున్నారని ఆరోపించారు. గృహ నిర్మాణ పథకంతోపాటు ఇతర పలు పథకాలపై అధికారులను నిలదీశారు. ఎంపీడీవో హరిహరరావు మాట్లాడుతూ పింఛన్ల వ్యవహారంలో లబ్దిదారులకు ఏ కారణాలతో తిరస్కరించాల్సి వచ్చిందో రాతపూర్వకంగా అందజేస్తామని,



సరియాపలిల్లో మాట్లాడుతున్న ఎంపీపీ తర్ర రామకృష్ణ

అంశాల వారీగా సభను సజావుగా జరిగేలా గ్రామస్థులు సహకరించాలని పలుమార్లు కోరారు. పాతనౌపడలో సైతం సర్పంచి, ఎంపీటీసీసభ్యుల వర్గాల మధ్య పలు మార్లు వాగ్వాదం, ఆరోపణల పరంపర కొనసాగింది. తహసీల్దార్ అప్పలరాజు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో పంచాయతీ స్థలాలను పరిరక్షించాలని సర్పంచి వర్గీయులు వినతిపత్రం అందించారు. సర్పంచి స్థానికంగా ఉండడం లేదని, పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని, కుక్కల బెడద పరిష్కరించాలని, చెరువుల కబ్జాను అడ్డుకోవాలని తెదేపా వర్గీయులు వినతులందించారు. సమావేశంలో సర్పంచి జీరు వైకుంఠరావు, ఎంపీటీసీ సభ్యుడు చిన్నయరెడ్డి, ఉపసర్పంచి బలగ భీమారావు తదితరులు పాల్గొన్నారు.

నందిగాం, న్యూస్‌టుడే: మండలంలో మంగళవారం జన్మభూమి- మా ఊరు గ్రామసభలు సజావుగా సాగాయి. సైలాడలో సర్పంచి పద్మావతి అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ప్రభుత్వం చేపడతున్న పలు సంక్షేమ పథకాలను ఎంపీడీవో రాంబాబు వివరించారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు పినకాన అజయ కుమార్, వంశధార ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ మళ్ల బాలకృష్ణ, నీటి సంఘం అధ్యక్షుడు అట్టాడ సుదర్శనరావు, లఖిదాసుపురం సర్పంచి మాదిన లోకనాథం, నాయకులు మన్మధరావు, చంద్రశేఖరరావు, సైలాడ ఎంపీటీసీసభ్యుడు సబ్బి జానకిరాం, అధికారులు పాల్గొన్నారు. శివరాంపురంలో సర్పంచి చిన్ని జోగారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సైలాడ ఎంపీటీసీ సభ్యుడు జానకిరాం ప్రజలకు సంక్షేమ పథకాలు వివరించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు. ఉయ్యాలపేటలో సర్పంచి దీర్ఘాశి రమాదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తహసీల్దారు నాగేశ్వరరావు ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. హర్షబాడలో సర్పంచి పోలాకి సాంబమూర్తి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దారు నాగేశ్వర రావు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వంశధార ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ మళ్ల బాలకృష్ణ, నాయకులు చంద్రశేఖరరావు, ప్రసాదరావు, చిన్నికృష్ణ, మాధవరావు, కల్లాడ, కాపుతెంబూరు సర్పంచులు తిరుపతిరావు, మోహనరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో కాకరాపల్లి, పాలతలగాం, కొల్లిపాడు, లక్కివలస గ్రామాల్లో మంగళవారం ఎంపీడీవో ప్రభావతి, తహసీల్దారు రామా రావు ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు గ్రామసభలు జరిగాయి. ప్రజల నుంచి గృహాలు, పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరుకు దరఖాస్తులు స్వీకరించారు. కాకరాపల్లిలో సాముహిక మరుగుదొడ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. పలు గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు, గృహాలు, భూపట్టాలు, రేషన్ కార్డులు, పట్టదారు పాసుపుస్తకాలు, చంద్రన్నబీమా పత్రాలు మంజూరు చేశారు. అనంతరం గర్భిణులకు సీమంతం నిర్వహించారు.



సంతబొమ్మాళి: ప్రజలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



సైలాడలో జన్మభూమి- మాఊరు ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, తెదేపా నాయకులు

అంతకుముందు జన్మభూమి - మాఊరు పై ప్రతిజ్ఞ చేపట్టారు. కార్యక్రమంలో మండల ప్రత్యకాధికారి వి.వి. కృష్ణమూర్తి, ఎంపీపీ కృష్ణవేణి, జడ్పీటీసీసభ్యురాలు లక్ష్మి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్.ఎల్.నాయుడు, సర్పంచులు జ్యోతి, రంగారావు, కృష్ణ, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సరియాపల్లి, కొత్తపల్లి (కోటబొమ్మాళి), న్యూస్‌టుడే: తెదేపా ప్రభుత్వంతోనే ప్రజాసంక్షేమం సాధ్యమని ఎంపీపీ తర్ర రామకృష్ణ అన్నారు. కొత్తపల్లి, సరియా పల్లి గ్రామపంచాయతీల్లో మంగళవారం జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామ సభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజకీయాలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్న నేపథ్యంలోనే ప్రతి నిత్యం తెదేపా నాయకులు ప్రజలతో మమేకం కావడం జరుగుతుందన్నారు. ఇప్పటికీ గ్రామాల్లో అర్హులను గుర్తిస్తూ ప్రభుత్వ ఫలితాలు అందిస్తుండడం తెదేపా ప్రభుత్వానికే సాధ్యమైందన్నారు. కొత్తపల్లిలో జన్మభూమి-మాఊరు నోడల్ అధికారి, జలవనరులశాఖ ముఖ్య ఇంజినీరు ఎం.టి.రాజు కొత్తపల్లిలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జన్మభూమి ప్రతిజ్ఞను స్వయంగా అధికారులు, ప్రజలతో చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఇంకా వివిధ కార్యక్రమాలకు అర్హులను గుర్తించడం, ప్రభుత్వసాయం అందించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారిణి కె. శ్రీదేవి, తెదేపా మండల అధ్యక్షుడు బోయిన రమేష్, తెదేపా జిల్లా ప్రతినిధి నంబాళ్ల శ్రీనివాసరావు, కోటబొమ్మాళి ఏఎంసీ అధ్యక్షురాలు వెలమల విజయలక్ష్మి, సర్పంచులు శిమ్మ వరలక్ష్మి, ఎంపీ డీవో రేణుక, ఎంఈవో నారాయణరావు, ఏఈ చంద్రశేఖర్, తెదేపా ప్రతినిధులు సింహాచలం, రత్నాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: ఇజ్జువరం, కొల్లిపాడు, పాలతలగాం, లక్కివలస తదితర గ్రామాల్లో మంగళవారం చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్.ఎల్. నాయుడు విద్యార్థులకు ఉపకార వేతనాలు, లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు, ఎన్‌టీఆర్ గృహమంజూరు పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీడీఈవో కృష్ణమూర్తి, తహసీల్దారు రామారావు, సర్పంచులు నాగావళి, కృష్ణా రావు, శ్రీరంగం రాజులు తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: పేదల సంక్షేమమే తెదేపా ప్రభుత్వ ధ్యేయమని కోటబొమ్మాళి మేజరు పంచాయతీ సర్పంచి దేవాది సింహాద్రి, మండల ఉపాధ్యక్షుడు కల్లి నాగయ్యరెడ్డి పేర్కొన్నారు. కోటబొమ్మాళిలో రేషన్ డిపోల ద్వారా మంగళవారం చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తమ్మతల్లి ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బోయిన గోవిందరాజులు, రైసుమిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు బోయిన రమేష్, కోట బొమ్మాళి ఏఎంసీ మాజీ అధ్యక్షుడు కల్లి లక్ష్మణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా హరిశ్చంద్రపురం పంచాయతీ చిన్నహరిశ్చంద్రపురంలో పలువురు లబ్ధిదారులకు సర్పంచి పూజారి శైలజ చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు జయరాం తదితరులు పాల్గొన్నారు.



లక్కివలసలో చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్.ఎల్.నాయుడు

టెక్కలి, న్యూస్‌టుడే: ప్రతి ఇంటా సంక్రాంతి ఆనందాన్ని పంచేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పలు పథకాలను అమలుచేస్తున్నారని సీతాపురం సర్పంచి బెండి రజనీకుమారి అన్నారు. సీతాపురంలో మంగళవారం ఆమె పలువురు లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ప్రతి ఇంటికి సంక్రాంతి కానుకలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

దళితులను గ్రామ బహిష్కరణ చేసినవారిని అరెస్టు చేయాలి

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని రుద్రవరం మండలం నక్కలదిన్నె గ్రామంలో వెట్టిపనులు చేయలేదన్న నెపంతో దళితులను గ్రామం నుంచి బహిష్కరించిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్రసభ్యుడు కృష్ణంరాజు, జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణారావు మంగళవారం ఓ ప్రకటనలో డిమాండు చేశారు. వారికి నిలిపివేసిన తాగునీటిసరఫరా, నిత్యవసర సరకులు, విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించాలని కోరారు. దళితులపై రోజురోజుకూ వివక్ష పెరుగుతుండడం, వారిపై దళితేతరులు దాడులు చేస్తుండటం అత్యంత హేయమైన చర్యఅని అన్నారు.

మరింత చేరువగా పాలన: మంత్రి

టెక్కలి, న్యూస్‌టుడే: ప్రజలకు మరింత చేరువగా పాలన అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. టెక్కలిలో జరుగుతున్న మంత్రి క్యాంపు కార్యాలయ నిర్మాణ పనులను మంగళవారం సాయంత్రం ఆయన పరిశీలించారు. సంక్రాంతి నుంచి ఇక్కడ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటామన్నారు. జన్మభూమి-మాఊరు గ్రామసభల ద్వారా వచ్చిన వినతులపై త్వరితగతిన స్పందిస్తామని, విస్తృత స్థాయిలో చర్యలు చేపడతామన్నారు. కార్యాలయ పనుల పురో గతిపై తెదేపా మండల అధ్యక్షుడు బగాది శేషగిరిరావుతో మంత్రి చర్చించారు. ఆయనవెంట మండలపరిషత్తు ఉపాధ్యక్షుడు హనుమంతు రామకృష్ణ, వంశధార ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ మళ్ల బాలకృష్ణ, నాయకులు మట్ట పురుషోత్తం, బెహరా కాళి, పోలాకి చంద్రశేఖర్, దల్లి రాజేంద్రప్రసాద్‌రెడ్డి, మలిపెద్ది మధుసూదనరావు, ఇండుగ సోమేశ్వరరావు, పైల సోమేశ్వరరావు పాల్గొన్నారు.



కార్యాలయ పనులను పరిశీలిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

టెక్కలి

ఐతమ్‌కు ఐఎస్‌టీఈ పురస్కారం

ఐతమ్ క్యాంపస్(టెక్కలి), న్యూస్‌టుడే: కె.కొత్తూరు సమీపంలోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలకు ఐఎస్‌టీఈ పురస్కారం దక్కింది. ఈ మేరకు కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు మంగళవారం వివరాలు వెల్లడించారు. ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ 2017 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ చాప్టర్ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ నెల 28వ తేదీన కేరళ రాష్ట్రం కొట్టాయంలో నిర్వహించే 47వ జాతీయ ఐఎస్‌టీఈ వార్షిక సమావేశంలో పురస్కారాన్ని అందజేస్తారన్నారు. ఈ మేరకు ఐఎస్‌టీఈ కార్య నిర్వాహక కార్యదర్శి విజయ్ డి.వైద్య నుంచి ఉత్తర్వులందాయన్నారు. ప్రతిష్టాత్మక పురస్కారానికి కళాశాల ఎంపిక కావడంపై యాజమాన్య సభ్యులు, కళాశాల అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు.

తెరపై సినిమాలు

● **టెక్కలిలో..** సుదర్శన్ : 2 కంట్రీస్, భవానీ: ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి) ● **కోటబొమ్మాళిలో...** శివకృష్ణ: ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి)

అనుకున్నదొకటి...అవుతున్నదొకటి..!

గృహనిర్మాణాల బిల్లుల్లో జాప్యం



సరియాపల్లిలో బిల్లులకోసం ఎదురుచూస్తున్న ఇల్లు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: 'సార్..మనోళ్లు చాలామంది ఇళ్లు నిర్మించారు. బిల్లులు ఇవ్వలేక పోతున్నాం సార్..ఆలోచించండి.' ఇది గ్రామాల్లో రాష్ట్రమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడికి తెదేపా నాయకులు, జన్మభూమి కమిటీ సభ్యులు నిత్యం ప్రస్తావించే సమస్య. రోజురోజుకు ఈ వినతులు ఎక్కువవ్వడంతో ఇక్కడ సమస్యను మంత్రి నేరుగా ముఖ్యమంత్రికి విన్నవించడంతో ఆయన సరేననడంతో జాబితా కోరారు. గతంలో పదుల్లో ఉన్న దరఖాస్తులు వందల్లోకి మారుతుండడమే కాకుండా నేతల వ్యవహారంతో దరఖాస్తులు సైతం గృహనిర్మాణసంస్థ అధికారులకు చేరుతున్నాయి. దీనిపై మంత్రి అచ్చెన్నాయుడు సైతం వాస్తవాలను మాత్రమే అందించాలని పదేపదే కోరుతున్నారు. 2014 అనంతరం నిర్మించుకున్న గృహాలకు బిల్లులకు చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో నిన్నటివరకు అంతంతమాత్రంగానే ఉన్న దరఖాస్తులు నేడు వందల సంఖ్యలోకి చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో కోట బొమ్మాళి మండలంలో 550 దరఖాస్తులు వచ్చినట్లు ఏఈ మాధవరావు తెలిపారు. దరఖాస్తులు అంతర్జాలంలో నమోదు చేస్తున్న నేపథ్యంలో వాస్తవాలు తెలుస్తున్నాయి. ముందుగా కుటుంబీకులు వ్యక్తిగతంగా మాకు ఎటువంటి బిల్లులు ప్రభుత్వం నుంచి రాలేదని, లేకుంటే ప్రభుత్వం తీసుకున్న చర్యలకు బాధ్యులమని ప్రమాణ పత్రంతో పాటు ఇంటి ఫొటోను సమర్పించాలి. అనంతరం వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి సందర్శించాలి. అనంతరం మండల అధికారుల బృందం తహసీల్దారు, ఎంపీడీవో, గృహనిర్మాణసంస్థ ఏఈ, మండల ఇంజినీరింగ్ అధికారి తనిఖీలు చేపట్టి నివేదికలు ఇవ్వాలి. వీటిపై వీరందరూ గృహనిర్మాణ సంస్థ పీడీకి నివేదిక తదుపరి ఆర్డీవో, ఈఈ స్థాయిలో సమగ్ర విచారణలు చేపట్టి బిల్లులు చెల్లించారు. ఇంత పెద్దఎత్తున జరుగుతున్నప్పటికీ గృహాల బిల్లులపై దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి.

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: టెక్కలి మండలంలో గృహనిర్మాణ శాఖ సేకరిస్తున్న గృహనిర్మాణ లబ్ధిదారుల జాబితా అనుమానాలకు తావిస్తోంది. 2014, జూన్ నుంచి నిర్మించిన గృహాలను గుర్తించి వాటికి రూ.లక్ష వరకు బిల్లును చెల్లించే దిశగా ప్రభుత్వం ప్రకటన జారీ చేయడంతో పలు గ్రామాల్లో ఇదే అదనుగా అక్రమాలకు పాల్పడేందుకు రంగం సిద్ధమవుతున్నట్లు ఆరోపణలున్నాయి. టెక్కలి మండలంలో మొత్తంగా 300 వరకు దరఖాస్తులు ఇప్పటి వరకు తమకు అందినట్లు గృహనిర్మాణశాఖ ఏఈ ధర్మేంద్ర తెలిపారు. అయితే జన్మభూమి గ్రామసభలు ముగిసేవరకు అవకాశముందని, ఆ తర్వాత గానీ ఎంతమంది లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు వచ్చేదీ స్పష్టత రాదని చెబుతున్నారు. తొలుత వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి సంబంధిత ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి ఆమోదించిన అనంతరం మండలస్థాయిలో ఎంపీడీవో, తహసీల్దార్, గృహనిర్మాణశాఖ ఏఈ, మండల ఇంజినీరింగ్ అధికారి పరిశీలించాల్సి ఉంటుంది. అనంతరం ఆర్డీవో, గృహనిర్మాణ శాఖ ఈఈ ఆమోదించి గృహనిర్మాణశాఖ పీడీకి లబ్ధిదానేల జాబితాను పంపిస్తారు. అక్కడ నుంచి కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి చేరిన అనంతరం బిల్లులు మంజూరయ్యే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. అక్రమాలకు తావులేకుండా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని, లేకుంటే అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టమైన ఆదేశాలున్నట్లు చెబుతున్నారు. అయితే గ్రామాల్లో మాత్రం అనర్హులతోనే అధికంగా స్థానిక నేతలు దరఖాస్తు చేయిస్తున్నట్లు బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి.

నందిగాం, న్యూస్‌టుడే: 2014 అనంతరం నిర్మించుకున్న ఇళ్లకు బిల్లులు చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించి నెలలు గడుస్తున్నా ఇంత వరకు ఇళ్ల గుర్తింపే గానీ బిల్లులు చెల్లించడం లేదు. మండలంలో ఇప్పటి వరకు 305 ఇళ్లను గుర్తించారు. 2014 అనంతరం నిర్మించుకున్న ఇళ్ల గుర్తింపు గడువు పూర్తయినా ఇంకా దరఖాస్తులొస్తున్నాయని గృహనిర్మాణశాఖ ఏఈ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. త్వరితగతిన పరిశీలించి ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు.

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: సంతబొమ్మాళి మండలం నౌపడ, బోరుభద్ర, దండుగోపాలపురం, మేఘవరం, సంతబొమ్మాళి తదితర గ్రామాల్లో ప్రభుత్వం బిల్లులు చేస్తోందని ధీమాతో ఇళ్లు కట్టుకున్న లబ్ధిదారులకు ఇప్పటికి ఆశలు నెరవేరడంలేదు. 2014 తరువాత గృహనిర్మాణం పూర్తిచేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపులు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో లబ్ధిదారుల్లో ఆశలు చిగురించాయి. మండలంలో 2014 అనంతరం 539 మంది గృహనిర్మాణాలు పూర్తిచేసుకున్న లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారని మండల గృహనిర్మాణ అధికారి తిరుపతిరావు తెలిపారు. ఇందులో 260 లబ్ధిదారులు అర్హులుగా గుర్తించామని, 20 మందికి బిల్లులు చెల్లింపులు చేశామన్నారు. 2014 తరువాత ప్రజాప్రతినిధులు హామీ మేరకు గృహనిర్మాణం నిర్మించుకున్నవారు చాలా మంది ఉన్నట్లు తెలుస్తోంది. అయితే మండల గృహనిర్మాణం ఇచ్చిన లెక్కలకు, గృహాలు నిర్మించుకున్న సంఖ్యకు వ్యత్యాసం ఉందని ప్రజల నుంచి ఆవేదన వ్యక్తమవుతోంది.

రాజీనామా చేస్తే సత్తా ఏమిటో చూపిస్తా

● మంత్రి అవినీతిపై గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తాను ● నిప్పులు చెరిగిన వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త తిలక్



మాట్లాడుతున్న పేరాడ తిలక్

టెక్కలి, న్యూస్‌టుడే: వార్డుసభ్యునిగా కూడా పనికిరానంటూ రాష్ట్రమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చేసిన విమర్శలపై వైకాపా నియోజకవర్గ సమన్వయ కర్త పేరాడ తిలక్ నిప్పులు చెరిగారు. స్థానిక వైకాపా కార్యాలయంలో మంగళ వారం ఆయన మాట్లాడారు. మంత్రికి దమ్ముంటే, చేతనైతే, నమ్మకముంటే తన పదవికి రాజీనామా చేసి ఎన్నికలకు రావాలని, తన సత్తా ఏమిటో అక్కడే చూపిస్తానని సవాల్ విసిరారు. వారసత్వ రాజకీయాలతో పదవులను ఏలిన ఆయనకు, అంచెలంచెలుగా అవకాశాలను కల్పించుకుని ప్రజలు అభిమానంతో ఎదిగిన నాకు పోలిక లేదన్నారు. అదృష్టం కొలదీ ఆయన ఎదిగితే, స్వశక్తితో మెట్టుకు మెట్టు ఎదిగానన్నారు. తనపై ఒక్క కేసూ లేదని, రాజకీయ జీవితంలో ఎక్కడా అధికారులను భయపెట్టడంగానీ, ప్రలోభపెట్టడంగానీ చేయలేదన్నారు. మంత్రిగా తానే అభివృద్ధిచేశానని చెప్పుకుంటున్న పథకాలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో మంజూరైనవని గుర్తెరగాలన్నారు. కింజరాపు ఎర్రన్నాయుడు పేరు పెట్టుకున్న రక్షిత తాగునీటి పథకం సహా క్రీడాప్రాంగణం, అంబేడ్కర్ కూడలి నుంచి ఇందిరాకూడలి వరకు రహదారి మొదలుకొని తన గొప్పగా చెబుతున్న అన్ని అభివృద్ధి పనులు కాంగ్రెస్ హయాంలోనే మంజూరయ్యాయో లేదో ప్రజలకు తెలుసన్నారు. హుద్‌హుద్ ఇళ్ల నిర్మాణంలో పురోగతి లేదని, మూడేళ్ల కిందట రూ.3.50 కోట్లతో అభివృద్ధి చేసిన పాతజాతీయ రహదారిపై కమీషన్లకు కక్కుర్తిపడి, అంచనాలు పెంచి మళ్లీ రూ.14 కోట్లు ప్రజాధనం వృథాచేస్తున్నారని ఆరోపించారు. ప్రతిసారి డీపట్టాల వ్యవహారంపై ఆధారరహిత ఆరోపణలు చేస్తున్నారన్నారు. దీనిపై విచారణ నివేదిక బయటపెట్టి దోషులను శిక్షించాలని డిమాండు చేశారు. ఆయనవెంట నాయకులు సత్తారు సత్యం, తిర్లంగి జానకి రామయ్య, తమ్మన్నగారి కిరణ్, పుష్యా సత్యం, బగాది హరి తదితరులున్నారు.

ప్రైవేటు అంబులెన్స్‌కు ప్రమాదం

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై లచ్చన్నపేట గ్రామ సమీపంలో కటక్‌వైపు వెళ్తున్న ప్రైవేటు అంబులెన్స్ మంగళవారం ప్రమాదానికి గురైంది. మధ్యాహ్నం 12 గంటల సమయంలో పలాస మార్గంలో వెళ్తుండగా అదుపు తప్పి రహదారి కిందకు దూసుకుపోయింది. అంబులెన్స్‌లో రోగులెవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. వాహనం స్టీరింగ్ డ్రైవరు పొట్ట భాగానికి బలంగా ఢీకొనడంతో అస్వస్థతకు గురయ్యారు. ప్రమాద విషయం తెలుసుకున్న టెక్కలి '108' వాహన సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని డ్రైవరును టెక్కలి ప్రాంతీయాసుపత్రికి తరలించారు.

పేదల భూములకు జియోట్యాగింగ్



పేదలకు కేటాయించిన స్థలంలో జియోట్యాగింగ్ నిర్వహిస్తున్న అధికారులు

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: పేదలకు కేటాయించిన భూములకు లబ్ధిదారుల వివరాలతో జియోట్యాగింగ్ చేస్తున్నట్లు ఆర్.ఐ. హరి తెలిపారు. రావివలస ముఖద్వారం వద్ద సర్వే నంబరు 105/1లో భూమితోపాటు కె.కొత్తూరు వద్ద సర్వే నంబరు 216లో పేదలకు కేటాయించిన భూముల్లో మంగళవారం జియోట్యాంగ్ జరిపారు. విశాఖపట్నం ఈక్విలార్క్స్ టెక్నాలజీ సంస్థకు చెందిన సర్వేయర్లు కుమారస్వామి, రాజశేఖర్, నాని తదితరులు జియోట్యాగింగ్‌ను నిర్వహించారు. పేదలకోసం కేటాయించిన భూమిలో లేఅవుట్‌లు వేయడంతోపాటు ప్రతి లబ్ధిదారు వివరాలతో కేటాయించిన స్థలానికి ఆన్‌లైన్‌లో అనుసంధానిస్తున్నట్లు చెప్పారు. వీరివెంట సర్వేయర్లు సుభాష్, జనార్దన తదితరులున్నారు.